
జ్యోతి

'69 నవంబర్ 1 రూపాయి



సచిత్ర మాసపత్రిక

మాచవరం

విజయవాడ-4

విడిప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 7

నవంబరు 1969

సంచిక 11

మేనేజింగ్ ఎడిటర్

వి. వి. రాఘవయ్య

Editedand Publishedby
V. V. Raghavaiah and
Printed by himat Jyoti
Printers, Machavaram
Vijayawada-4

ముఖచిత్రం:

"ఆనంద నిలయం"లోని

దృశ్యాలు.


ఎక్కువ
సువాసన
ఎక్కువ
మెత్తదనము
CINTHOL
జి-11 గల
సింథాల్ మీకు
వేరే ఏ
పౌడరూ
ఇవ్వలేదు
మీ చర్మమునకు అంటుకొని ఉండి

1969 జ్యోతి దీపావళి

ప్రత్యేక సంచిక

తెలుగు కథా విపంచిక వెలువడింది

తెలుగు రచనా వ్యాసంగంలో వివిధ రంగాల్లో అనేకానేక పద్ధతుల్లో రచనలు చేస్తూ వాళ్ళ వాళ్ళ రచనలో పేరెన్నికగన్న రచయిత(త్రు)లకు జ్యోతి ఈ సంవత్సరం ఈ ప్రత్యేక సంచికను వేదికగా మీ కోసం మీ ముందుంచుతోంది।

తీరిక ఓపిక చేసుకొని చదివిచూడండి

ఇందులో మీరు చదవాల్సినవి

అవసరాల రామకృష్ణారావు ఆచంట శారదాదేవి గజ్జల మల్లారెడ్డి కె వివేకానందమూర్తి ఆదివిష్ణు పెద్దిభొట్ల సుబ్బరామయ్య బీనాదేవి (పాపాసా) సింగరాజు రామచంద్రమూర్తి, మధురాంతకం రాజారాం, రామకోటి అరిగే రామారావు అబ్బూరి ఛాయాదేవి, కొలిపాక రమామణి చెరుకూరి రమాదేవి పురాణం సుబ్రహ్మణ్యశర్మ మాదిరెడ్డి సులోచన గొల్లపూడి మారుతీరావు, వెంచాశా వై రాంబాబు అండ్ సాయి వి రాజారామమోహనరావు సి ఎస్ రావు భార్గవీచంద్ర పోల్కంపల్లి శాంతాదేవి అరుణ, బలివాడ కాంతారావు పి బి శ్రీనివాస్ హితశ్రీ గార్ల కథలతోపాటు మరెన్నో కథలూ కవితలూ జోకులూ, కార్టూన్లూ

మీకు మరో షాక్!

“దిగంబర కవుల” కవిత విన్నారు

—ఇంకా వినండి విని మూర్ఛపోతే మాది బాధ్యత కాదు।

త్రివర్ణ ముఖచిత్రంతో, చంద్ర బొమ్మలతో

వెంటనే మీ హస్తాల్నలంకరింప జేసుకోండి

దీపావళి ప్రత్యేక
సంచిక' 69

విడికాపీవెల : 4 రూపాయలు మాత్రమే
మీ ఊళ్ళో మా ఏజంటును
కలవండి
లేదా
మాకు రాయండి
మీ మనియార్డరుతోసహా
బహుశా రిజిష్టరు పోష్టులో
పంపించమంటారు
అయితే
ఇంకొక రూపాయి జతచేసి
ఐదు రూపాయలు
వెంటనే పంపండి.

ఇట్లు
జ్యోతి
మాచవరం పోష్టు.
విజయవాడ - 4



పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తో మీ తరుణ సౌందర్యాన్ని పువ్వు రేక మార్దవంగా వుంచుకోండి




పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌లోగల ప్రత్యేక పర్స్యామెట్టైంటుతో మీ చర్మమందలి స్వాభావిక తేమను వుంచుకోండి పాండ్స్ వానిషింగ్ క్రీమ్ మీ చర్మాన్ని సుకుమారంగా మార్దవంగా నిత్య యౌవనంగా వుంచి కాపాడుతుంది. దుమ్ము, వాతావరణాలనుండికూడా చర్మాన్ని రక్షిస్తుంది. అతి తేలికగా మంచులా వుండే వానిషింగ్ క్రీమ్ ఒక్కటే సమానంగా రాసుకోవచ్చు. లేకపోతే పౌడరుకు పునాదిగా రాసుకొని పౌడర్ అద్దుకుంటే గంటలకొద్దీ మీ సింగారము చెక్కుచెదరదు.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో
యు.ఎస్.ఎలో స్థాపితము)

పాండ్స్ వానిషింగ్ క్రీమ్ పౌడర్‌కు విశిష్టమైన పునాది

P 4932A Rev

నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైనెడ్ చేయబడినది





వీటికోసం క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసర మైతే మళ్ళీ వేసుకోండి.

పిల్లలకు: ఒక బిళ్ళ, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించేవాటిలో అతి ఆధునికమైన సాధనము

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) తయారు

AG. 38 TL

అరవై సంవత్సరాల 'చిన్నవాడు' శ్రీ కొడవటిగంటి

"ఆయనకు అరవై ఏళ్ళుటండీ ?" అని ఆశ్చర్యం వెలిబుచ్చినవాళ్లున్నారు. నిజమే శ్రీ కొడవటిగంటి కుటుంబరావు కిది షష్టిపూర్తి సంవత్సరం అనీ, ఆయన జుట్టుకూడా నెరిసిందనీ అంటే కేవలం ఆయన రచనలతోనే తప్ప వ్యక్తితో పరిచయంలేనివారు అనుకోవడంలో ఆశ్చర్యం లేదు.

లోకంలో మనచుట్టూ ఎందరో అరవై సంవత్సరా లేమిటి, తొంభయి సంవత్సరాలు బతుకుతున్నారు. కాకుల్లాగా వందేసి సంవత్సరాలు బతికినవాళ్ళు కూడా వున్నారు. వాళ్ళు జరాభారంవల్ల తమకు తామే బరువుగా, పక్కవాళ్లకు బెడదగా బతుకుతూ వుంటారు. మాట్లాడిస్తే అంతా అయిపోయింది. పిలుపుకోసం ఎదురుచూస్తున్నాను." అంటారు. కాని లోకం పట్టించుకునేది కొందరిని గురించి మాత్రమే. అందులో కూడా కొడవటిగంటివంటి బుద్ధిజీవులను గురించి లోకం (కనీసం పత్రికలోకం) పట్టించుకుంటూంది.

శ్రీ కొడవటిగంటి అరవై ఏళ్ళ ముసలివాడంటే చాలామంది చదువరులు ఒప్పుకోరు. "అవసరమైతే' 'అరవై ఏళ్ళ చిన్నవాడ'ని పరిచయం చెయ్యండి" అంటారు.

శ్రీ కొడవటిగంటివారికి వ్యక్తిగా అరవై ఏళ్ళ వయస్సు వచ్చినా వారి మేధకు ఇంకా యౌవనం పోలేదు. రోజు తర్వాత రోజు, రచన తర్వాత రచనలో ఆయన ఆలోచన మరింత పదునెక్కుతున్నది మరింత జవం, జీవం పుంజుకొంటున్నది. సాధారణంగా వృద్ధాప్యంవల్ల ఆలోచనా పరిధులు బాగా కుంచించుకుపోతాయి. కాని కొడవటిగంటివారు వయస్సు పైబడుతున్నకొద్దీ తనచుట్టూవున్న లోకాన్ని గురించీ, తన చుట్టూవున్న సమాజంలోని మనుషులసమస్యలూ కోర్కెలూ దుఃఖాలూ, కన్నీళ్ళను గురించీ, మరింత ఎక్కువగా ఆలోచిస్తున్నారు.

ఈ ధోరణి ఏ రచయితకి 'క్వాలిటీ' నిర్ణయించేందుకయినా గీటురాయి.

శ్రీ కొడవటిగంటి రచనలలోవున్న నిజాయితీ చాలా మెచ్చుకోదగినదేగాక, ఇతర రచయితలలో చాలామందిలో సకృత్తుగా కనిపించే లక్షణం....

(ఆయన పూర్వపు 'భావకులలో వెలువరించిన రచనలలో, నేటి రచనలలోనూ, చాలా సామాన్యంగా కనిపించే మరొక అంశం వుంది.) ఆయన సాహిత్యానికి వస్తువు సాధారణంగా మధ్యతరగతి జీవితం. మన దేశంలో స్వాతంత్ర్యానికి ముందూ, తర్వాతా కూడా దేశంలో వచ్చిన మార్పులకూ,

చిత్ర విచిత్రాలు

స్వామి చిత్రానంద

ఒక సాధారణ నిర్మాత తొలి చిత్రం నిర్మాణ దశలో వున్నంత కాలం ఆయన అసాధారణంగా నిద్ర పోతూవుండేవాడు. అది ఆయనకు వ్యాధి అనుకునేవారు అంతా-

స్టూడియోలో షూటింగు జరుగుతుంటే. 'మేకప్ రూంలోనూ, అవుట్ డోర్ షూటింగుల్లో చెట్లనీడల్లోనూ నిద్రపోతూ వుండేవాడు.

ఇది తెల్సిన నాయకుడు ఆయన్ని అడిగాడు—

"ఏమండీ! యింత నిద్ర ఎలాపట్టుతుందీ?" అని——

"అ. ఏముందీ - రేపు పిక్చర్ రిలీజ్ అయినతర్వాత ఎలాగూ నిద్ర పట్టదుగా-అందుకని ముందు జాగ్రత!" అన్నాడు నిర్మాత.

"అంతేకనా-'స్లీపింగ్ పార్టనర్' అనుకున్నాను" అంది కథానాయిక-గోళ్ళని సాపుచేసుకుంటూ-

• • •

"అదేమిటినాన్నా! అలాఅంటావ్! మేంఏంతప్పు చేశామని?" అని అనేసి మిద్దరూ అలా శూన్యంలోకి చూస్తూ వుండిపోండి-డైరెక్టరుగారు 'కట్' అంటారు-ఆ తర్వాత మీరు ఎవర్ని చూసినా ఫర్వాలేదు-" అని చెప్పేసి అసిస్టెంట్ డైరెక్టర్ వెళ్ళిపోయాడు.

"శూన్యం అంటాడేంటి! అదెక్కడుంటాది?" అని అక్కపాత్రధారిణి చెల్లెల్ని అడిగింది.

"శూన్యమేనా?" అంటే ... అదే. సూన్యమక్కా..." అంది చెల్లెలు.

"అంటే—?" అని మళ్ళీ రెట్టించింది అక్క.

"అదే నా తలలో వుంది గాని. నోట్లోకి రావడంలేదు." అంది చెల్లెలు.

• • •

అత్యల్ప వ్యవధిలో అత్యధిక చిత్రాలు తీయగలడని ఖ్యాతి గాం

చిన ఒకానొక నిర్మాత తాలూకు తాజా చిత్రం ప్రివ్యూ వేశాడు—ఆయన అభిమాని చెప్పిన అభిప్రాయం.

"మీ కొత్త చిత్రాలంత బాగాలేదు."

• • •

ఒకమాజీ తారామణి ఒక వర్ధమాన బాలతారను తీసుకుని పాత్రాన్వేషణ కోసం బస్సులో పోతూండగా – కండక్టర్ —

"పాపా! నీకు వయసెంతమ్మా?" అని అడిగాడు.

"వయసెందుకు?" కావలిస్తే అమ్మనడిగి టికెట్ తీసుకో." అంది బాలతార.

"నాతల్లే- నా బంగారు తల్లే- మా బాగా అడిగావు" అని ముద్దు పెట్టుకుంది, మాజీతారామణి.

• • •

మండుటెండలో 35 రాత్రులూ, 35 పగళ్ళూ అతి కష్టపడి నిర్మించిన "అసాధారణా" వారి అసమాన్య నిశ్శబ్ద తెలుగు చిత్రం పాత్రికేయులకు ప్రత్యేకంగా చూపబడింది.

ప్రదర్శనానంతరం ఒక పాత్రికేయుడు —

"దీన్ని తొలి తెలుగు నిశ్శబ్ద సామాజిక చిత్రం అన్నారేం?" అని దర్శక నిర్మాతను ప్రశ్నించాడు.

"అదేంటండీ! తెలుగు దేశం నడిబొడ్డున దండకారణ్యంలో తీస్తేను!" అన్నాడు దర్శక నిర్మాత.

"తీస్తేనేం?-ఒక్క తెలుగుముక్క కూడా లేదుగా?- అంచేత దీన్ని బెంగాలీ చిత్రం అనండి - ప్రభుత్వం బహుమతి యిస్తుంది. వరల్డ్ మార్కెట్ వుంటుంది. అప్పుడు తెలుగు వాళ్ళు వచ్చినట్టు చూస్తారు."

• • •

కథకోసం కథకుని కోసం వెతుకుతున్న ఒక నిర్మాత దారిన పోతూంటే ఒక బట్టల షాపులో 'తగ్గింపురేట్లు' బోర్డు కనిపించింది. కథవున్నా, వుండకపోయినా సినిమాలు తియ్యొచ్చు కాని బట్టలు లేకుండా సినిమాలు తీయలేంగా అని తగ్గింపురేట్లలో బట్టలు కొందామని షాపులోకి వెళ్ళాడు. అందమైన అమ్మాయి నవ్వుతూ స్వాగతం చెప్పింది. వారుయిచ్చే డిస్కౌంటు వివరాలు కూడా చెప్పింది.

అన్ని వివరాలూ విన్న నిర్మాత "మరి నూటికి నూరురూపాయలు డిస్కౌంటు కావాలంటే ఏం చెయ్యాలి ?" అన్నాడు "అసలు మీరేం కొనక్కర్లేదు" అంది ఆ అమ్మాయి. "అయితే -సరే" అని వెళ్ళిపోయాడు నిర్మాత. నూటికి నూరుపైసలు మిగిలాయన్న ఆనందంతో.

●●●

రాక్షసీ, నీ పేరు రాజకీయమా? వర్ధిల్లు!

(గత సంచిక తరువాయి)

ఎన్నికల రోజున—

ఓటువేసి ఆ సాయంత్రం నుంచి వరప్రసాదం సిరిపల్లె వెళ్ళేడు.

తిమ్మాపురానికి సిరిపల్లె ఇరవై మైళ్ళదూరంలో వున్న పల్లెటూరు. ఆ పల్లెటూళ్ళోనే వరప్రసాదం అక్క టీచరమ్మ చేస్తోంది.

అక్క పేరు సీతమ్మ. వయసు దాదాపు నాలుగుపదులు. అక్కయ్య కళ్ళు ఆస్తమానమూ మెరుస్తూవుండవు. ఒక్క వరప్రసాదాన్ని చూచినక్షణం మాత్రం ఆ కళ్ళల్లో వెయ్యి దీపాలు వెలిగేమాట నిజం.

"ఇవాళ మధ్యాహ్నమే వస్తావనుకున్నాన్రా వరం! ఇంతాలస్యం చేసేవే?

"కాలేజీలో ఎన్నికలక్కా!"

"నువ్వేమైనా పోటీచేసేవా?"

"నేనా? బలేదానివి. అందుకనేను పనికిరాను."

ఆమాట వినీవినడంతోటే అక్క మనస్సు చివుక్కుమన్నది. ఈ వరప్రసాదం "పనికిరాని" ఎన్నికలూ.... ఒక ఎన్నికలే.... అవుతుందామె! అందుచేతనే నొచ్చుకుంటూ అన్నది.

"అదేం మాటరా వరం?"

"అవునే అక్కా! ఆపోటీ చేయడానికి కొన్ని అర్హతలుండాలి."

"అర్హతలా? ఏమిట్రా ఆ అర్హతలు?"

"కాలేజీలో పలుకుబడి, చేతినిండా డబ్బు- చుట్టూతా స్నేహితులూ కావాలి."

జరిగిన కథ – కమామీషు

"తిమ్మాపురం పురపాలక సంఘానికి ప్రభువైన రామదాసు గారు, ఆస్తి, అంతస్తు గలవాడు. అంతకు తగ్గని పొలిటీషను. ఆయన కొడుకే చిరంజీవి. ఆ చిరంజీవి తండ్రి అడుగుజాడల్లోనే నడవాలేమో అనుకొని కాలేజీ ఎలెక్షన్‌లో నిలబడ్డాడు. రామదాసుగారు మురిసిపోతూ మనసారా ఆశీర్వదించి మద్దతిచ్చారు. కారుల్లో జోరుగా ప్రచారం. ఆ కాలేజీలోనే చదువుతున్నాడు వరప్రసాదం అనే అబ్బాయి. నోట్సు నెపంతో అతనితో పరిచయం ప్రారంభించింది సుమతి అనే అమ్మాయి. సుమతిని ఆడపిల్లల ఓట్లు కాన్వాసుచేసి పెట్టమని అడగాలనుకున్నాడు చిరంజీవి మిత్రుల ప్రోద్బలంమీద-ఇంతలో రామదాసుగారి సింహాసనంక్రింద భూమి కదలడం ప్రారంభించింది. ఈ సంగతి నమ్మినబంటు నరసయ్యద్వారా విన్న రామదాసు గారు అకస్మాత్తుగా గుండె జబ్బు నటించారు. ఊళ్ళో పెద్దలందరూ వచ్చి పలకరించి వెళ్ళారు. ఆగిన బావకోపదవి ఆఫర్ ఇచ్చాడు. —ఇక చదవండి.

అక్క వెంటనే మాటాడలేదు. క్షణమాగి అడిగింది.

"అంటే, నీకిదేమీ లేవంటావు. అంతేనా ?"

"కాలేజీలో నా పలుకుబడి సంగతెలావున్నా, నాకు ఎక్కువగా స్నేహితులులేరు. నాకున్న ఒకరిద్దరు మిత్రులూ నాలాగే ఒంటరి పక్షులు. పోటీలో ఎన్నికవ్వాలంటే పెద్దఎత్తున ప్రచారం కావలి. ప్రచారానికి మనుషులుండాలి. నాకున్న ఒకరిద్దరు మిత్రులు ఈ ప్రచారానికి చాలరు. అందుచేత మరికొంత మందిని దగ్గరకు తీసుకోవాలి. మిత్రులు కాని వాళ్ళ దగ్గర చేరాలంటే డబ్బు కావాలి. డబ్బుతో స్నేహితుల్ని కొనుక్కోడమంటే చిరాకు. అథవా, కొనుక్కుందామనుకున్నా నాదగ్గిరా డబ్బులేదు ఆడబ్బునెలాగోలా సంపాయించి మనుషుల్ని కొనుక్కున్నా మనసుకి శాంతి వుండదు. ఎన్నో సమస్యలొచ్చి పడతాయి. నిశ్చింతగా బతికే ప్రాణానికిన్ని కష్టాలెందుకుచెప్పు. అందుచేత ఆ రొంపిలో దిగలేదు."

"అవున్లేరా వరం! అందని ద్రాక్షపళ్లు చేదుగానే వుంటాయిలే కదూ !"

అదృష్టం

అన్నది సీతక్క ముసిముసిగా నవ్వేస్తూ.

వరప్రసాదం సిగ్గుపడ్డాడు.

"నీతో మాటాడలేనే అక్కా! ఏం మాటాడినా చిక్కుల్లో పెట్టేస్తావు. దురదృష్టంకొద్దీ నువ్వు టీచరనయ్యావు గాని - దేవుడు తిన్నగా చూచినట్లంటే లాయరు వయ్యేదానివి!"

దేవుడి మాటవిని సీత ఉలిక్కి పడింది. చాలా చిత్రంగా మారిపోయి అన్నది -

"వృత్తి దానానికూడా దేవుడ్ని పిలవకురా వరం! ప్రతిచిన్న విషయానికి దేవుడ్నిపిలుస్తే, అతడు మాత్ర మేం చేయగలడు?....సర్లే, ముచ్చట్ల కేమొచ్చెగాని, ముందుస్నానంముగించు



నీకిష్టమనిచెప్పి వంకాయ స్పెషల్ చేసేసు. పస్తుగా కుదిరిందనుకో. గడ్డ పెరుగు ముచ్చటగావుంది. స్నానం ముగించి వస్తివా, పదినిమిషాల్లో సిద్ధం చేస్తాను."

వరప్రసాదం కంచంలో కమ్మని వంటకాలను వడ్డించి అతని ముందామె కూర్చుని ఖబుర్లుచెబుతోంది. వరప్రసాదం ఆఖబుర్లను నంజుకుంటూ భోజనం చేస్తున్నాడు.

"ఈ బి. ఎ. సలక్షణంగా పూర్తి చేస్తివా, ఆతరువాత లా చదువుకో వచ్చు. ఒక్క రెండేళ్లు, రెండేళ్ళంటే ఎంతని....కళ్లుమూసుకుంటే యిట్టే గడుస్తాయి. అపైన - నీకు నచ్చిన పిల్లని పెళ్ళాడి...."

"ఇప్పుడప్పుడే అవేం పెట్టకే బాబూ !"

సీతక్క వరప్రసాదం అమాయకత్వానికి హాయిగా నవ్వుకుంది.

"ఓరి పిచ్చి! ఇప్పుడన్నానేవిట్రా? ఎప్పుడో రెండేళ్ళమాటగదా!"

"నువ్వే అంటివిగదా, రెండేళ్లంటె ఎంత కళ్ళుమూసుకుంటే యిట్టే గడుస్తాయని...."

"చాల్లే....బడాయి....మాటకి మాట చెప్పడం నేర్చుకున్నావు....వుండు ... కొంచెం నేయి వడ్డించనీ....మొన్నా మధ్య శరభయ్యగారొచ్చేరు .. తెలీనట్టు నామొహంవేపు చూస్తావేమిరా?- నీకుఅక్షరాభ్యాసం చేసేరు చూడూ- బట్టతలాయన....ఊ .. వారే!"

"ఎందుకొచ్చేరు?"

"ఎందుకేవిట్రా బడుద్దాయ్! పెళ్ళిదొచ్చిన ఆడపిల్ల ఇంట్లోవున్నదంటే మనసుకెంత చిరాకో తెలుసా? నీ కాలేజీ ఎన్నికలకంటె గొప్పచిరాకన్న మాట....అదేం తినడంరా....ఈపోపు కొంచెం వడ్డించుకో...."

"చాల్లేవే బాబూ! నేనింకతినలేను."

"ఫర్లేదు. వడ్డించుకో....ఆ శరభయ్యగారికి మనింటోవున్న బంగారుబాబు గురుకొచ్చేట్ట. రెక్కలు కట్టుకువాలేరు. నిన్నూ నన్నూ మంచిచేసుకోవాలని కాదుగాని, ఇప్పటికొచ్చి గూడా నిన్నింకా బంగారుబాబూ! అనే పిలుస్తారాయన!"

"అవునవును....అయనేమొ బంగారు బాబూ అని నన్నుపిలవగానే, ఇక్కడ అక్కగారేమొ ఉబ్బితబ్బిబై బంగారు బాబుకి నేనుచెబుతాన్లెండి అని హామీ యిచ్చివుంటుంది. అవునా?"


"ఏం? హామీ యివ్వకూడదేవిట్రా?"

"కానీ-ఇంత త్వరలో పెళ్ళిచేసుకోవాలని లేదక్కా!"

"రెండేళ్ళుకాపోతే, నాలుగేళ్ళు ఆగమన్నా ఆగుతారయ్యా!"

"మనకోసం వాళ్ళనాగమంటె ఏం బావుంటుంది చెప్పు!"

"ఎంతో బాగుంటుంది. ఆ బాగోగు



లు నాకు వదిలిపెట్టు సరిం.”

“ఏమిటోనా, నువ్వింత వత్తిడి చేస్తే నేనేం చెప్పలేనుగానీ .”

“తప్పు బాబూ! నేను నిన్నెప్పుడూ ఇబ్బంది పెట్టను.... అవున్రా నువ్వేమీ అనుకోనంటే నేనొకటి అడుగుతాను.”

“అడుగు.”

“పెళ్ళి విషయం మాటాడితేయింత కలవరపడుతున్నావు, నువ్వుగాని ఎవరైనా ప్రేమించావా?”

వరప్రసాదానికి ఆ క్షణం సుమతి గుర్తుకురాగా అతని మనసు బాధపడ్డది. ఆ బాధతాలూకు ఛాయల్ని సాధ్యమైనంతవరకు అక్కడగ్గిర దాచేటందుకు అతను ప్రయత్నించేడు.

సీతకి అతని పరిస్థితి బోధ పడలేదు. ప్రసాదం వేపు నిశితంగా చూస్తో అన్నది,

“నీ యిష్టానికి వ్యతిరేకంగా నేనెన్నడూ ఏ నిర్ణయమూ తీసుకోనురా వరం! ఫర్లేదు చెప్పు. నేను శత భయ్యగారికికూడా మాటివ్వలేదు. అయినా ఎవరో ఒక పిల్లని పెళ్ళిచేసుకోడం, చేసుకోపోడం—అదంతా నీ యిష్టం. నీ యిష్టాన్ని కాదనేందుకు ఎవరికీ [illegible]రం లేదుగదా. చెప్పు. ఎవరికైనా మాటిచ్చేవా!”

అతను లేదన్నట్టు అడ్డంగా తలూపేడు. నోటిపని తలకప్పగించడం సీతమ్మకి నచ్చిందికాదు. అందుచేత కొంచెం ఆవేశంగా మాటాడవలసి వచ్చింది.

“తప్పురా వరం! ఎవరో పిల్లకి

మాటిచ్చి, నామీద నీకున్న భయభక్తుల కొద్దీ అపిల్లని దూరం చేసుకోడం అన్యాయం. నీకేం భయం లేదు. నీ స్వేచ్ఛకి ఈ సీతమ్మ ఎన్నడూ అడ్డురాదు. ఏం జరిగిందో విపులంగా చెప్పు. తలూపి తప్పుకోవద్దు. ఆడపిల్లన్ని అన్యాయంచేసి బాగుపడిన మగవాడెవ్వడూ లేడు. వుండడు."

"అక్కా!" అన్నాడతను ఖంగారుగా.

"అందుచేత, న్యాయానికి నువ్వు దూరం కాకూడదు. ఈ సీతకోసం, నన్ను కష్టపెట్టకూడదనే నీతికోసం నువ్వు ఎవరో అమ్మాయికి అన్యాయం చేస్తే నేను సహించను. నిజంచెప్పు— నువ్వు ఎవరికైనా మాటిచ్చేవా?"

"లేదు."

"ఈ మాట చెప్పడానికెందుకింత తాత్సారం చేసేవ్? నేను అడుగుతున్నదా.కి నిర్భయంగా జవాబు చెప్పడం మాని తప్పుచేసినట్టు ఎందుకు తలూపేవ్?"

వరప్రసాదం నిజం చెప్పేడు.

"మా కాలేజీలో సుమతి అనే ఆడపిల్లుంది. ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తున్నట్టు ఉత్తరం రాసింది. నేను ప్రేమించడం లేదని చెప్పేను. ఆ అమ్మాయికి అభిమానం దెబ్బతినే వుంటుంది. మాటలమధ్య నీ పేరు వచ్చింది. అప్పుడు, సుమతి నీగురించి తిక్కగా మాటాడింది. నా కోపం వచ్చినమాట నిజమేగాని నేనేమీ నోరుజారలేను. ఈ విషయం నీతో ఎలా చెప్పాలో తోచక సంశయించేను."

"నా గురించి ఆ అమ్మాయి తిక్కగా మాటాడిందా? అపునూ అసలు నా ప్రసక్తి ఎందుకొచ్చింది?"

"ప్రేమించడం నా కిష్టంలేదన్నాను. ప్రేమించి మా అక్కకి సుఖంలేకుండా పోవడంవల్ల నేనీ రకమైన ప్రేమలకి దూరంగా వుంటున్నానన్నాను. అంతే నేనన్నది."

సీత చాలాసేపు మాటాడలేదు. వరప్రసాదం నిశ్శబ్దంగా భోజనం ముగించేడు.

నిద్రపోయేముందు సీత అడిగింది.

"సుమతి నీకు నచ్చిందా వరం?"

"ఆ అమ్మాయికి తొందరెక్కువ."

"ఆడపిల్ల ప్రేమలేఖ రాసిందంటే ఎదటి మగవాడు తొందరపడలేదని అర్థమా?"

"నేను వాళ్ళింటికి వెళ్ళవస్తుండేవాడిని, సుమతి నా నోట్సులు తీసుకుంటూవుండేది. అంతే."

"నువ్వు ఆ పిల్లతో స్నేహంగా వుండేవాడివేగాని ఆ పిల్లని ప్రేమించలేదంటావ్?"

"అవునంతే"

"స్నేహానికీ, ప్రేమకీ తేడా గమ

నించలేదు సుమతి."

"అవును"

"ఆడపిల్లతో స్నేహంగా మాటాడినంత మాత్రాన అది ప్రేమెందుకవుతుందనే ఉద్దేశం నీకుంది. చనువుగా మాటాడటమే ప్రేమంటుంది సుమతి. అంతేగదూ?"

పరప్రసాదం అసహనంగా అన్నాడు.

"అక్కా! ఎందుకిన్ని ప్రశ్నలు? నా ఆత్మసాక్షిగా చెబుతున్నాను. నేనా పిల్లని ప్రేమించలేదు. ప్రేమించడం లేదు."

"నీ ఆత్మసాక్షి ఎవడికి కావాలి వరం! ఆత్మసాక్షిట! బోడి ఆత్మసాక్షి, ఆ పిల్లతో స్నేహంగా వున్నాను. మరే యితర వాంఛలూ నాకులేవని చెబితే లోకం నమ్మేస్థితిలోవుందా? నువ్వు నా కంటికి బుద్ధిమంతుడివైనంత మాత్రాన లోకానికీ బుద్ధిమంతుడివై పోతావా?"

"నాకు లోకంతో పనిలేదక్కా! నువ్వు నన్ను నమ్మితే చాలు!"

"సంతోషం బాబూ! చాలా సంతోషం! నన్నొక ఎత్తునా, లోకాన్నంతనీ ఒక ఎత్తునా వుంచి మాటాడేవ్. నువ్వలా అనడానికి, నేనది వినడానికీ చాలా కమ్మగానే వుంటుంది. కాని బాబూ, వ్యక్తి పూజ మంచిది కాదు. గుడ్డిగా ఒకర్ని నమ్ముకుని వాళ్ళకోసం సర్వత్యాగాలు చేస్తూను కుంటే యింక నీ వ్యక్తిత్వమెక్కడ? నీ జీవితమంతా నా మెప్పుకోలుకై వెచ్చిస్తే అవతల నీ బతుకేముంది? నా మీద గౌరవముంచు. ఆ మాత్రం చాలు. కానీ, నా కోసం నువ్వు కొన్ని పనులు చేయడం, చేయకపోవటంతోనే నీ జీవితమంతా గడచిపోతే, ఎంత ఎబ్బెట్టుగా వుంటుందో వూహించేవా?"

పరప్రసాదం చాలా నెమ్మదిగా తన స్థితిని చెప్పనారంభించేడు.

"అమ్మా నాన్నా ఎల్లా వుంటారో గూడా తెలీదునాకు. నాకు నువ్వు అమ్మవీ, నాన్నవీ అన్నీను. అందువల్ల తల్లీ తండ్రీ లేని అభాగ్యుడివి కాలేదు నేను. నీ ఆదరణలో పెరిగి పెద్దవాడినయ్యేను. అక్కా. నువ్వే నాకు లేకుండాపోతే, యింక నేనెక్కడ బతికి బాగుండేవాడిని?"

అతని కంఠం గద్గదికమైనది. అతనికి అక్కపట్ల వున్న కృతజ్ఞతతో అతని గొంతు పూడుకుపోయింది.

మళ్ళా అతనే అన్నాడు.

"అందుకనే అక్కా. నాకు లోకం నువ్వే అన్నాను. అతి దయనీయమైన బతుకు నాది. కాని, ఆ బతుక్కి అర్థం చెబుతున్నది నువ్వు. అందుకనే అక్కా, నీ గురించి నా స్నేహితులకి చెప్పుకుంటాను.

కష్టంలో, సుఖంలో—ఎల్లప్పుడూ నువ్వే నాకు గుర్తుకొస్తుంటావు... నా స్నేహితులందరికీ తల్లిదండ్రులున్నారు. ఆ తల్లితండ్రుల కథ ఎక్కడా ఒక్కటే. ఆ కథల్లో నాకు కొత్తదనం గానీ, వింత గానీ, కనిపించదు. నాకథ మాత్రం వేరు. నేనాడు, సుమతితో నువ్వు దేవతవన్నాను. అక్కలను దేవతలను తమ్ముళ్లు బహుశా సుమతికి తెలీదు. తెలిసినా, ఆ దేవతలు అతి మామూలు స్త్రీలని ఎంచుకున్నది కాబోలు. అందుకే నన్ను ఎగతాళి చేయ ప్రయత్నించింది."

సీతక్క మరేమీ మాటాడ లేదు. దుప్పటి మొహమ్మీదికి లాక్కుంది.

ఆ ఉదయం వరప్రసాదానికి తలంటింది సీత.

కొత్త బట్టలు తొడుక్కుని సీతకి నమస్కారం చేసేడు ప్రసాదం. సీత ప్రసాదాన్ని ఏమని ఆశీర్వదించిందో తెలీదుగాని, ఆమె కళ్ళనిండా నీళ్లు నిండు కోడం చూసేడు ప్రసాదం....

"అక్కా....ఇవేళ నా పుట్టిన రోజు. నన్ను దీవించడం మరిచి కన్నీరు పెట్టుకుంటున్నావ్. నీ మనసుకు కష్టం కలిగించేను కాబోలు. దీవించకపోయినా క్షమించు!" అన్నాడతను.

"నీ ప్రవర్తనే నీకు రక్షణ రావరం! ఇంక నా దీవెనలు ప్రత్యేకించి ఎందుకు? కన్నీరంటావా? కారణాలు చాలా ఉన్నాయి. అవిప్పుడు అప్రస్తుతం." అన్నదామె.

[సశేషం]

డాక్టరుగారు మంచి హాస్య ప్రియుడు.

"ఆపరేషన్ చేసేప్పుడు మీకు బాధ కలక్కుండా ఇంజక్షనిస్తాను. ఎటొచ్చీ మీకు బాధ కలిగేది బిల్లు ఇచ్చేప్పుడే" అన్నాడు రోగితో.

రోగి: "బిల్లు ఏమాత్రం అవుతుందేమిటి?" అని అడిగాడు.

"వందరూపాయలు."

"ఓ పని చెయ్యండి. ఆపరేషన్ చేసేప్పుడు ఇంజక్షను వద్దు, బిల్లు ఇచ్చేప్పుడుమటుకు మాత్రం ఇవ్వండి" అన్నాడు రోగి.

స్వప్నంలో కౌగిళ్ళు



వెట్టిపల్లి సత్యానంద్

చల్లని సరదాల పందిర!క్రిందనుంచి
ంచి కదలి వేడిగాడ్పుల ఎడారిలో హఠాత్తుగా
గో్రబుకు నుంచున్నట్లుంది అతనికి. విశా●
గున్నా మయిన కాలేజీ ఆవరణతో, పొ●
వయిన వరండాలు, అక్కడ కదిలే

రంగు రంగుల పువ్వుల ప్రవాహం లాంటి ఆడపిల్లలు, అల్లరిగా - అలజడిగా తిరిగే మొగపిల్లలు. సమస్యలు సందేహాలు లేని బ్రతుకుల మొగలిపూల తాలూకు పరిమళం, అన్నీ - క్రొత్తసినిమాహాల్లోని పాత సినిమా యొక్క "ఫ్లాష్‌బాక్"లాగ అనిపిస్తున్నాయి. అగుపిస్తున్నాయి సుందరానికి.

మూడేళ్ళ జీవితాన్ని కాగితంగా మార్చుకుని, ముద్దుగా "డిగ్రీ" అని పిలుచుకుంటూ ప్రస్తుతానికి జేబులో పెట్టుకున్నాడు.

సుందరం మంచివాడు,[ఇది అతని అభిప్రాయమే!]

పాపం - వాడుత్త వెర్రివెధవ [ఇది వాళ్ళమ్మగారి అభిప్రాయం.]

"వాడా - వాడు పరమరౌడీ.... "ఎ"క్లాస్ రోగ్—ఆపైన లుచ్ఛా - దగుల్బాజీ -" ఇవన్నీకూడా ఎదిగిన ఆడపిల్లలువున్న ఇంటాయన అభిప్రాయం. ఆయన అభిప్రాయాన్ని పట్టించుకోవద్దంటాడు సుందరం.

సుందరం చాలా చిలిపిమనిషి - హీరోలా వుంటాడు - ఇది కాలేజీలో కొందరమ్మాయిల అభిప్రాయమని సుందరం అభిప్రాయం - అభిప్రాయమేకాకనిజమని అనుమానం కుడానూ. [పాపం!]

ఏమయితేనేం, ప్రస్తుతం సుందరం పెద్దనిరుద్యోగి. (ఇది నికార్సయిన నిజం).

అతనికి ఆ డిగ్రీయేకాక, కొంచెం తెలివితేటలు, మరికొంచెం ఆలోచనలు, చాలా ఆశలు, చాలాచాలా ఆశయాలు, ఒకతల్లీ. ఒక చెల్లెలు, కాస్త ధైర్యం, రెండేళ్ళక్రితం రిసీవ్ చేసుకున్న రెండు ప్రేమలేఖలు, సగంలో ఆగిన నాలుగుకథలు, తిరిగి వచ్చిన రెండుకథలు, చక్కటి కళ్ళు. సన్నటి ముక్కు, ఎక్కువ అందమైనతక్కువ ఆరోగ్యకరమైన ఒళ్ళు-ఇవన్నీ కూడా కలిగివున్నాడు. ప్రస్తుతం డిగ్రీ, తల్లీ, చెల్లీ మినహాయిస్తే మిగిలిన వాటి మీద కంటె అతనికి ఉద్యోగంమీద ఇష్టం ఎక్కువగా వుంది.

అందుకే అతను ప్రస్తుతం దాని కోసం అన్వేషిస్తున్నాడు.

అన్వేషించినా దొరకనివి ప్రేమ - పెళ్ళాంలో ప్రేమఅని. చదువు-వుద్యోగంలో ఉద్యోగమని చావు-బ్రతుకుల్లో బ్రతుకు అని సుందరం అభిప్రాయం. ఆ అభిప్రాయం, ఈ మధ్య మరి కొంచం ఎదిగి పోసాగింది.

ఛైర్మన్‌గారుఇచ్చిన రికమండేషన్ లెటర్‌కంటె- మాజీమంత్రిగారు [మళ్లీ ఆ"గిరి"లో సుఖపడే అవకాశాలు ఆయనకి చాలా వున్నాయట.) ఇచ్చిన రికమండేషన్ లెటర్‌కి విలువఎక్కువ అవటం వలన అంకకుముందు

బోయిన ప్రాకపకు

శాయి.

కాని

గాని

ల్లాంటి ఆ పెదాలు అందంగా కదులుతున్నాయి భయం....భయంగా.

ఇంజన్ బానెట్ మీద మోచేయి ఆన్చి పైపు అంటించుకుంటున్న గజపతి గారు క్షణంసేపు సుందరం కేసి చూచి, ఆపైన అతను చూస్తున్నవైపు చూసి, మళ్ళీ తలదించి పైపు కేసి చూస్తూ___

"మా అమ్మాయి పద్మిని ... ప్రస్తుతం నీకేసి క్షమార్పణగా చూస్తోంది. కారణం కారుతో డేష్ ఇచ్చినందుకు- అందుకు కారణం కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవటమే....కదూ పాపా...." అన్నారు. అప్పుడు తల ఎత్తారు.

అప్పుడే తల కొంచెం దించింది పద్మిని. అప్పుడే తల గజపతిగారి కేసి తిప్పాడు సుందరం.

గజపతి గారు పదిలంగా పైపువైపు చూస్తూ మృదువుగా పొగ వదిలారు.

సుందరం మళ్ళీ ఒకసారి కార్లోకి చూసాడు.

అందమైన ఆ కళ్ళు ఏదో అన్నట్టున్నాయి.

సుందరం కళ్ళుకేసి బింకంగా జవాబిస్తున్నాయి. కాబోసు....

గజపతి గారు పైపుని పెదాల నుంచి ప్రక్కకి తప్పించి అన్నారు___ "మాపాప 'సారీలు' 'ఎక్స్యూజ్ మి'లు

ఇక్కడ చెప్పదు ఇంటిదగ్గరే...."

సుందరానికి మళ్ళీ కోపం రాబోతోంది.

అది గ్రహించి గజపతిగారు చటుక్కున అన్నారు.... "సారీతో పాటు కాఫీకూడ అందువుగాని.... కమాన్-"

సుందరం మళ్ళీ ఆ కళ్ళకేసి చూసాడు.

"అవును....రండి...." అంటున్నట్టున్నాయి ఆ కళ్ళు-అందుకే కదిలాడు.

"పాపా . స్టీరింగ్ నాకియ్యి....ఈ రోజు అట్టే బాగుండలేదు...." నవ్వారు గజపతిగారు.

రాజహంసలా కారుదిగి వెనక సీట్లోకి కూర్చుంది పద్మిని. సుందరం గజపతిగారి ప్రక్కన కూర్చున్నాడు.

కారు కదిలింది....

"నీ పేరేమిటోయ్ ..." గజపతి గారు అన్నారు.

"సుందరం అనుకుంటా...." తిక్కగానే వచ్చింది జవాబు.

"ఏం చూస్తూంటావు...." పైపు పళ్ళమధ్య పెట్టి అన్నారు.

"ఖాళీగా వుంటాను, కలలు కంటూ వుంటాను. కార్లక్రింద మాత్రం పడుతూ వుండను...."

ఫక్కుమన్నాయి వెనక సీట్లో పెదాలు.

గంభీరంగా నవ్వి గజపతిగారు మెచ్చుకోలుగా చూసారు అతనివైపు-

"రోడ్డువైపు చూడండి - మీ చేతి యాక్సిడెంటుకి కారు చిన్నబుచ్చుకుంటుంది...."

నిజంగానే నవ్వేశారు గజపతి గారు. "ఏం చదివావు...." నవ్వు ఆపి అడిగారు.

"నవల్సు, కథలు, బి. యస్.సి.-" సుందరం విసురుగా అన్నాడు.

పైపు ఆపి పకపక నవ్వారు గజపతి గారు-"గట్టివాడివే ఫర్వాలేదు...."

మీ కారంత కాదు- ఫర్వాపుంది-"

వెనకసీట్లోను, ముందు సీట్లోను నవ్వులు పువ్వులై విరిశాయి.

కారు పెద్దగేటులోంచి ముందుకు కదిలి పెద్ద పోర్టికోలో ఆగింది.

గజపతిగారు- ఆయనగారి అమ్మా యిగారు-సుందరం క్రిందకి దిగారు.

"కమాన్ .." అతని భుజంమీద తట్టారు.

"ఎోద్దున అంటిన దుమ్ము దులుపు తున్నావా ." మామూలుగా అన్నాడు సుందరం.

పకపక నవ్వేశారు గజపతిగారు. మనోహరంగా నవ్వేశారు వారి అమ్మాయిగారు.

కాసేపటికి—

విశాలమయిన హాలులో నాలుగు సోఫాలలో మూడింటిమీద ఆ ముగ్గురు కూర్చుని వున్నారు. కాఫీలు తాగుతు న్నారు ...కాఫీపూర్తిచేసి తనకర్తవ్యం అయిపోయినట్లు పేపరు చూసుకుంటు న్నారు గజపతిగారు.

అప్పుడే తల ఎత్తింది పద్మిని- "వెరీసారీ.... క్రొత్తగా నేర్చుకుంటు న్నాను డ్రైవింగ్...."

"నెవర్ మైండ్...." సుందరం మెల్లిగా అన్నాడు.

అంతవరకు పేపరు చాటునవుంచిన మొహాన్ని ప్రక్కకితప్పించి, చిన్నగా నవ్వి"ఎలాగయినా ఏవ్'యసుని ఆ వయసు గౌరవిస్తుందోయ్ ...." అన్నారు గజపతిగారు.

అర్థంకానట్లు డాడీ వైపుచూసింది పద్మిని.

"అవునమ్మా-నన్ను నానా మాటలు అన్నాడా-నిన్ను నెవర్ మైండ్ అంటు న్నాడు .... ఏమంటానయ్యా సుందరం...."

సుందరం నవ్వేశాడు, క్రింద పెదాన్ని మునిపళ్ళతో అదిమి, తల కొంచెం దించి- కళ్లు కదుపుతూ,

చెక్కిళ్ళు ఎరుపుగా మారగా

రాజా : ''రాణీ! నిన్ను నా ప్రాణాధికంగా ప్రేమిస్తున్నాను నువ్వు కూడా నన్ను ప్రేమించవూ ?''

రాణి : ''మరి నన్ను పెళ్ళిచేసుకుంటావా ?''

రాజా : ''నేనడిగిన దానికి సమాధానం చెప్పకుండా అలా మాట మారిస్తే నేనేం చేసేది రాణీ!

అందంగా నవ్వుతోన్నట్లుగా నవ్వింది పద్మిని.

"మహాచెడ్డ స్మైల్ ...."మనసులో అనుకున్నాడు సుందరం.

పేపరు ప్రక్కనపడేసి, పైపుని క్షణకాలం పరామర్శించి సుందరంతో అన్నారు గజపతిగారు....

"ఏదైనా జాబ్ చేస్తున్నావా...."

ఈ క్రొత్త ప్రశ్న-తన పాత పరిస్థితిని జ్ఞప్తికి తేవటంతో మెల్లగా అన్నాడు-"అనెంప్లాయింట్ మెంట్ లో ఆరునెలలబట్టీ పనిచేస్తున్నాను...."

గజపతిగారు నవ్వారు...."ఎక్కడయినా 'ట్రై' చేసావా...."

"ఇక్కడ, అక్కడ అనకుండా ఎక్కడబడితే అక్కడ ట్రై చేసాను"

గజపతిగారు నిశ్శబ్దంగా పొగ వదులుతున్నారు.

అంతవరకు పెదాలతో మెడలోని హారం తాలూకు లాకెట్ ని చప్పరిస్తూ, ఆసక్తితోనూ, కళ్ళతోనూ సుందరాన్ని చూస్తున్న పద్మిని అంది-"డాడీ.... మన హారతికి...."

"యస్-యస్-మన హారతికి ఎలాగయినా మనిషి కావాలిగదా- ఏమోయ్ నీకు సాహిత్యంలో పరిచయం వుందా-"

"కాస్త ప్రవేశం కూడానూ-"

"ఇంకేం-హారతికి తగినవాడివే-" అని, సుందరం కళ్ళలోని అయోమయాన్ని చూసి నవ్వేసి అన్నారు- "కంగారుపడకోయ్-హారతి మా రెండో అమ్మాయికాదు-పత్రిక-నాకు తోచక సరదాగా నడిపిస్తున్న వారపత్రిక-ప్రస్తుతం భర్త వదిలిన భార్యలావుంది-నువ్వు 'ఎడిటర్' పేరుమీద దానికి భర్తగా చలామణీ కావాలి-కట్నం నెలకి మూడువందలు-'

గజపతిగారి మాటలకి పద్మిని పకపక నవ్వుతోంది.

సుందరానికి ఆయన మాటలు నచ్చాయి.

అంతకంటె అసలు విషయం నచ్చింది.

నిజానికి ఈ రెండింటి కంటె ఆ క్షణంలో కడలి అంచులలో కరిగే సంజె పెదవుల ఎరుపులో వెలిగి విరిగిన సౌందర్యంలా అనిపించిన ఆ అమ్మాయి-పద్మిని నవ్వు నచ్చింది-

"ఏమంటావోయ్-" గజపతిగారు అన్నారు. "కాదనను అని మీకు తెలుసు-"

సుందరం మాటలకు ముగ్గురూ నవ్వేరారు.

సుందరానికి ఉద్యోగం రావటం అతని బ్రతుక్కి. మన కథకికూడా మరో మంచి మలుపు అయింది-

కాలేజీలో చదివేరోజుల్లో అతనిలో ఉండే ఉద్రేకం, ఉత్సాహం, తెగింపు, పట్టుదల. ధైర్యం, ఇవన్నీకూడా ఆ మధ్య ఉద్యోగంలేని బెంగతో

చిక్కిపోయినా, మళ్ళీ ఉద్యోగం రావటంతో హుషారుగా బలిశాయి, ఉద్యోగం కూడా 'ఇండిపెండెంట్' కావటం వలన అవన్నీ మరీ చెలరేగాయి. ఇదివరకు ఒక కాపీ కొనేవారు, ఇప్పుడు మూడేసి కాపీలు కొంటున్నారేమో తెలీదుగాని, పత్రిక సేల్సు మరో రెండురెట్లు పెరిగాయి.

సుందరం సంపాదకీయం అన్ని విషయాలనీ నిష్పక్షపాతంగా చెప్తోంది. ముఖ్యంగా నిరుద్యోగం, ప్రభుత్వ కర్తవ్యం విషయాల్లో మరీనూ.

ఇదివరలో పడని సుందరం కథలు ఇప్పుడు పడసాగాయి జనంమీద.

ఆ పైన ఇంకా, ఇంకా, అతని తాలూకు కొత్త కథలు జనంమీద పాఠక ప్రపంచంమీద విరుచుకు పడటం 'హాబీ'గా పెట్టుకున్నాయి.

గజపతిగారికి అతనం టే గల గౌరవం, అభిమానంగా ఆకారం పూర్చుకుంది. దానికి వయస్సు పెరిగింది. పద్మినితో అతనికిగల పరిచయం, చనువుగానూ సన్నిహితత్వంగానూ మారింది. దాని అంచులు అటూ-ఇటూ వెళ్ళి సర్దుకున్నాయి.

ప్రెస్‌లో పని పూర్తవగానే గజపతిగారి ఇంటికి రావటం-పద్మినితో కాలక్షేపం అలవాటయ్యింది. ఆకాశంలో ఒంటరిఒంటరి తారల్లాంటి ఆమె మెరిసే కనులలోనూ, ఆవతలిగట్టున దిగజారే అందమయిన సంధ్యయొక్క విరిసిన కాంతుల్లాంటి ఆమె చెంపల కెంపుల్లోను, మధ్యకి చీలి కదిలే ఇంద్రధనస్సు ముక్కల్లా అనిపించి, ముద్దుగా, ముగ్ధమనోహరంగా అగుపించే ఆమె పెదాల్లోను పసిపాప మాటల్లాంట ఆమెమాటల్లోనూ, పల్చటి పువ్వుల్లాంటి ఆమె నవ్వులలోనూ, సుందరానికి, ఎంతో ఆకర్షణా-ఆత్మీయతా అగుపించసాగాయి.

అతనికి పద్మిని మీదగల భావాలకి ఆశ లాంటిది కలిగింది.

ఆ వెంటనే ఓ నాలుగు ప్రేమ కథలురాసి పబ్లిష్ చేసాడు సుందరం.

ఇలాగ సుందరం బ్రతుకు అందమయిన కాలం తారోడ్డుమీద అమెరికన్ కారులా జారిపోతోంది.

• • •

"నీ కథ చదివాను ..."—పద్మిని సోఫాలో వెనక్కి వాలింది.

ఎదురుగా మరో సోఫాలో కూర్చున్న సుందరం సిగరెట్ పొగపీల్చి-తనకి అక్కర్లేదని మళ్ళీ వదిలేసి "ఊ" అన్నాడు.

"ప్రేమ గురించి నీ అభిప్రాయం అట్టే నచ్చలేదు....నాకు."

"ఎందుకు...."—ఎందుకో సుందరం గుండె గుబగుబలాడింది.

"నీ కథలన్నింటిలోనూ ప్రేమించుకోగానే పెళ్ళి. ఇక సుఖాంతం. కాని ప్రేమ అంటే త్యాగానూ-హాయిగానూ

ఫలించదని నా అభిప్రాయం —" పద్మిని అంది.

"లైలా - మజ్నూ. దేవదాసు - పార్వతి. వీళ్ళందరూ కలసి నేటి యువతరం ప్రేమ విషాదంలోనే అంతమవుతుందనే అభిప్రాయం స్థిరపరిచారు — కాని అది పొరపాటు..." సుందరం నిజంగానే రచయిత లాగ మాట్లాడుతున్నాననుకున్నాడు — "ప్రేమలు విజయవంతమయి పెళ్ళిగా ఆకారం మార్చుకున్నవి కూడా చాలా వున్నాయి...."

"ఉండవచ్చు....కానీ — ప్రేమకు విషాదం ఒక శాపం అని నా ఉద్దేశ్యం—" పద్మిని మెల్లగ అంది.

"నాన్సెన్స్! అసమర్థులు, దౌర్భాగ్యులు, బలహీనులు, పిరికివాళ్ళు, ప్రేమించుకుంటే. ప్రేమకు విషాదం శాపం కాక మరేమవుతుంది—"— సుందరం అన్నాడు.

"అయితే నీ కథలలో లాగ ఒకరిని ఒకరు చూసుకోవటం, మాట్లాడుకోవటం, ప్రేమించుకోవటం, సలక్షణంగా పెళ్లి చేసుకోవటం నిజజీవితంలో జరుగుతుందంటావా —"

"జరుగుతుందని అనను — జరగాలని అంటాను. అప్పుడే ప్రేమ విలువయిన ఆదర్శంగా మారుతుంది. అంతే కాదు ప్రేమ అనేది ఒక మహా అద్భుతమయిన శక్తి. దానికి ఓటమి కలగటం చాలా అవమానకరమయిన విషయం. దానికి గెలుపు సమకూర్చలేని మనుషులు దానికి దూరంగా వుండటమే 'నయం' పద్మిని క్షణం అతని వైపు చూసి — "ఒక వేళ ఆ ప్రేమకి పెద్దలు అడ్డువస్తే —"— అంది.

"అంటే —"

"అది — కులమత భేదాలు గాని - అంతస్థుల తారతమ్యాలు గాని -" ఈ రెండో మాట చాలా సచ్ఛటంతో ఛటుక్కున ఆమె కళ్ళలోకి చూశాడు. సుందరం - వెలుగుతున్న ఆమె కళ్ళు సిగ్గుమబ్బులు అడ్డురాగా కొంచెంగా మూసుకున్నాయి.

సుందరం మనసులో మధురంగా నవ్వుకున్నాడు-

"అక్కడే ప్రేమికులకి ధైర్యం ఉపయోగంలోకి రావాలి-వాళ్ళది నిజమైన ప్రేమ అయితే అన్ని బంధాలని త్రెంచుకోవాలి. అన్ని అడ్డంకులను దాటిపోవాలి- ఎవరినీ లక్ష్యపెట్టకూడదు-"

పద్మిని తలఎత్తింది. సూటిగా అతనివైపు చూస్తోంది. ఆ చూపులో ఏదో ప్రశ్న -

సుందరంలోని ఉద్రేకానికి ఉత్సాహం ఎక్కువయ్యింది.

"ధనికుడి కొడుకు పేదవాడి కూతుర్ని ప్రేమించినా ఈ పెద్దల అడ్డంకులు ఎదురవటం మనం వింటాం. అలాంటప్పుడే ఆ ప్రేమకి పరీక్ష జరు



గుతుంది. ధైర్యంచేసి ఆ ప్రేమ పరీక్షకి నిలవాలి—అప్పుడే విజయం."

పద్మిని అతనివైపే చూస్తోంది.

"అవును అలాంటప్పుడు లోకానికి వెరవక లేచిపోవాలి—"

"లేచిపోవటమా-" పద్మిని కాస్త భయంగా అంది.

"అవును. ఆ మాట వింటేనే అసహ్యంగా వున్నట్లుంది-కనక వెళ్ళిపోవటం అనుకుందాం-"

"కానీ-" పద్మిని ఏదో అనబోతోంది.

'కానీ లేదు-ఏం లేదు- అలాచేస్తేనే వ్యక్తిత్వానికి విజయం. నేనే రోమియోనయివుంటె, బాల్కనీ మీదనుంచి జూలియట్‌ని క్రిందకి దింపేసి అప్పుడే పారిపోదును-ఖయిస్ నయివుంటే లైలాతో మొదట్లోనే మరో మంచి కంట్రీకి లేచిపోదును - సారీ - వెళ్ళిపోదును-' సుందరం అన్నాడు.

పద్మిని ఎటోచూస్తూ—'నిజంగా-?' అంది.

'అవును.'

పద్మిని సోఫాలోంచి లేచింది. మెల్లగా అందమయిన పూలరంధంలా కిటికీ దగ్గరకు నడిచింది. చల్లని ఆ సాయంసంధ్య మెల్లగా రాత్రిలా రహస్యంగా రంగులు మార్చుకుంటోంది. ఎక్కడిదో పిల్లగాలి అల్లరిగా ఆమెను తాకి ఒళ్ళు పులకరింపచేస్తోంది. ఎక్కడో యౌవ్వనం ఒళ్లువిరుచుకుని ఒంపులు తిరుగుతూ కరిగి, కరిగి సాయంసంధ్య రేఖలలో లీనమయి విరిగి విస్తరించుకుంటోంది. కిటికీ లోంచి పడే వల్చుటికాంతి, గదిని గమ్మత్తుగా వెలిగిస్తోంది. కిటికీ ప్రక్కనున్న మాధవీలత పరిమళం మత్తుగా వీస్తోంది. సుందరం ఆమెను చూస్తూ మెల్లగా లేచాడు. ఎప్పుడో కథల్లో చదివిన రాకుమారిలాగ, ఎప్పుడూ కలల్లో చూడని దేవతలాగ, మెత్తటి ఆ చీరకి మెరుపును తెస్తూ నుంచున్న ఆమె దగ్గరకి మెల్లగా నడిచాడు. ఆమె ప్రక్కగా నుంచున్నాడు. ఊహించని వింతవాసన అతని ప్రాణాన్ని పదునుగా కోస్తోంది. కొంచెంగా ఒంగుని అడిగాడు-'నువ్వా ప్రేమించావా-'

ఆమె మెల్లగా తలతిప్పి అతనివైపు చూసింది. సుందరం ఆమెవైపే చూస్తున్నాడు.

ఎడారిలోని పిరమిడ్లమధ్య ఏకాంతంలోని చిత్రమయిన నిశ్శబ్దం.

కొండలమధ్య లోయలో మెలి తిరిగిన మంచుతెర స్తబ్ధత్వం.

సవ్వడి కాకుండా తెరుచుకున్న సౌందర్యపు ఖనిలోంచి 'అందం' ఒలికినట్లు అనుభవం.

'పద్మా-'సుందరం గొంతు మెల్లగా అంది.

పద్మిని అలాగేచూస్తూ - మెల్లగా అడుగులువేస్తూ ఆగదిలోంచి బయటకి నడిచివెళ్ళిపోయింది.

సుందరస్వప్నం చూచే ప్రేక్షకుడి

లా వుండిపోయిన సుందరం మధురంగా నవ్వుకున్నాడు.

అతని మనసులో అనేక 'చందమామలు' రాలిపోయి, పగిలిపోయాయి. వెన్నెల వెల్లువైపోయింది. సదరు మనసు సరదాల సౌందర్యపు సహారాగా మారిపోయి చల్లటి గాడ్పులని విసురుగా వీస్తోంది, అందాల విశ్వంలోంచి రాని ఆనందపు అర్ణవంలో రాలినట్లయింది-

అతను చకచకా నడుస్తూ-లోపలికి వస్తున్న గజపతిగారిని గుర్తించకుండానే - వెళ్ళిపోయాడు. నిద్రలో నడుస్తున్నట్టుగా వెళ్ళిపోతున్న సుందరాన్ని చూసి ఆశ్చర్యంతో ధ్వజస్థంభంలా నిలుచుండిపోయారు గజపతిగారు. ఆ రాత్రి సుందరం అనుభవానికిముగింపు ఊహించిప్రేమకథ ఒకటి రాసేశాడు.

ఆ మరునాడు, ఆ పైరోజు కూడా అనుకోని పనులవలన- అనివార్యకార్యక్రమాల వలన "గజపతిగారింటికి వెళ్ళలేదు సుందరం ఆ మూడవరోజు సాయంకాలం తనక్రొత్తకథ పడిన "హారతి" క్రొత్తసంచిక తీసుకుని గజపతి గారింటికి బయల్దేరాడు సుందరం.

మెట్లెక్కి- హాల్లోకి ప్రవేశించాడు సుందరం.

హాలుమధ్యగల సోఫాలో కూర్చుని కళ్ళుమూసుకుని గంభీరంగా పైపులోంచి పొగలు వదులుతున్నారు గజపతిగారు. టీపాయ్‌మీదకి చాపినకాళ్ళని మెల్లిగా కదుపుతున్నారు.

సుందరం మెల్లగానడిచి. ఆయనకి ఎదురుగావున్న సోఫాలోకూర్చున్నాడు.

గజపతిగారు కళ్ళు తెరచి సుందరం వైపు చూసారు. ఆయన చూపు తాపీగా - సూటిగా వుంది. క్షణం ఆగి- కోటుజేబులోకి చెయ్యిపోనిచ్చి నీలం కాగితాన్ని తీసి సుందరంమీదకి విసిరారు. రాలిన. నీలపు పువ్వులాంటి ఆ కాగితాన్ని అందుకుని విప్పాడు సుందరం. అందులో.

"డాడీ—

క్షమించు. ప్రేమకి న్యాయం చేకూర్చటం ప్రతిమనిషి కర్తవ్యం అందుకు ధైర్యం, తెగింపు, మరీ-మరీ కావాలి. సిగ్గుపడటం - భయపడటం నిజంగా పిరికితనం. అందుకే నేను ప్రేమించిన నా స్నేహితుడు రాజశేఖరంతో వెళ్ళిపోతున్నాను. నన్ను క్షమించి, సహిస్తే 'రాజు'తో కలసి నీ దగ్గరకి వచ్చేస్తాను. డాడీ - ఈ ప్రేమ విషయంలో ప్రోత్సాహం, ధైర్యం. సలహాలు ఇచ్చిన సుందరానికి నా థాంక్సు చెప్పండి-

మీ పాప.

□□

మహాప్రస్థానం

ఆకొండి వెంకటరత్నం



వాళ్ళిద్దరి మధ్య నిశ్శబ్దం, వక్రంగా నిలబడింది. అంతకుముందే ఆ గదిలో జరిగిన సంఘటన అలాంటిది:-

పనిమనిషి అచ్చెమ్మ. కాండ్రించి కిటికీలోంచి బయటకు ఉమ్మింది. పైటచెంగుతో పెదాలను గట్టిగా తుడుచుకొంది. నల్లటి కళ్ళతో ఎఱ్ఱగా అతని ముఖంలోకి చూసింది. ఆమె పెదవుల్లో - ఆమె ముఖంలో, ఆమె గుండెల్లో అనిమిష మహా సముద్రమంత కోపం, అసహ్యం.

అతను పేరుకి మాత్రం హనుమంతరావు. ఇప్పుడు-ఆమె క్రోధాన్ని ఎదుర్కో-గల గుండెబలం అతనిలో అణుమాత్రం లేదు: నిస్సహాయంగా నిలబడి వెఱ్ఱివాడిలా ఆమెవెంపు చూస్తున్నాడు. ఇప్పుడు-ఆమె ఏం చేస్తుందోనన్న భయం తప్ప, అతనిలో, ఆమె శరీరపు ఒంపులమీదగాని, యౌవనం మీదగాని ఏమాత్రం కోరిక లేదు.

నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అచ్చెమ్మ అంది- "ఒహో.... అబ్బాయిగోరే పారం మా జోరుగుంది! నేనుగానీ మల్లి తోటలో మడిసిననుకున్నావా? ఇలాటెవ్వారాలు నాకాడ పన్జెయ్యవు జాగ్రత్త కూడలేకపోతే పోయె-నీతి లేన్దాన్ననుకున్నావా? మా యాయన్తో గాన్జెప్పానా నీ జలుబొదిలిపోద్ది. అంత కండకావరంగుంటే ఆ మల్లితోట్లోకే

పోలేకపోయావ్ అద్దరూపాయ్ పారేస్తె అడద్దొరుకుద్ది? ఏపఁయ్యో ఇయ్యాల్జెప్తన్నాయిను- ఇలా చేశాలు మల్లా యేసావో నేన్నికాడ పన్జెయ్యడానికి సత్తేరాను.”

ఆమె కోపాన్ని అతను వినలేకపోయాడు.

ఆమె విసవిసా వెళ్ళిపోయింది.

కదలకుండా అతను అలాగే నిలబడిపోయాడు. అతనికళ్ళు ఆమె వెళ్ళినవెంపే ఉన్నాయి: పెదాలు లోలోపల ఏదో మాట్లాడుకొంటున్నాయి.

ఆ గదిలో చీకటిలాంటి నిశ్శబ్దం వ్యాపించింది.

చాలాసేపు అక్కడే నిలబడిన హనుమంతరావు గుండెలు ఒణకసాగాయి. పేలవంగా చూస్తున్న అతని కళ్ళనిండా నీళ్లు నిండాయి. కణతలు గట్టిగా నొక్కుకున్నాడు. జుత్తు పీక్కున్నాడు. చాపమీద బోర్లాపడిపోయాడు. అతని వీపు ఎగిరెగిరి పడుతూంది,

• • •

కొంతసేపటికి అతని గుండెల బరువు కొంత తగ్గింది. చాపమీద చేతులానుకుంటూ లేచి కూర్చున్నాడు. నిర్లిప్తంగా అతని చేతులు, రేకుపెట్టెమీద ఉన్న అద్దాన్ని తీసుకున్నాయి.

అద్దంలో అతని ముఖం అతనికి కనిపిస్తోంది, సంధ్య-చీకట్లలో. కన్నీటి చారికలతో భయంకరంగా వుంది, అసహ్యంగావుంది.

'నీ తప్పులేదు అచ్చమ్మా-నిన్ను కోరడం నాదే తప్పు. నీ అందాన్ని నాకెందుకిస్తావు? అందమైన నీమొగుడికిస్తావు-లేకుంటే మరొకడికి? నాకెలా యిస్తావు?' అనుకున్నాడు. వెక్కిరిస్తూన్న అద్దాన్ని పెట్టిమీద ఉంచేశాడు.

'నువ్వు సాధారణమైన పనిమనిషివి. అంట్లుతోముకుని బతుకుతున్నావు. ఐనా అందంగా ఉన్నావు. కనీసం నీ అందానికికూడా నేను సరిపోలేదు.'

“నీ తప్పులేదు-అచ్చమ్మా, నువ్వు నీతిగలదానివి!”

హనుమంతరావు మెదడులో ఆవేదనను కలిగించే ఆలోచనలు! అనంతమైన ఆలోచనలు?

తను చాలా అనాకారి అని అతనికీ తెలుసు. కనుకనే, అందంగా కనబడాలని అతని తాపత్రయం.

సాధారణంగా నల్లకళ్ళజోడుని అతనెప్పుడూ వదిలిపెట్టకపోయినా అతనికి ఒక కన్ను కనిపించదని చాలా మందికి తెలుసు, ముఖంనిండా చిన్న చిన్న గుంటలు? లావుగా, పొడవుగా వున్న ముక్కు. ఎంత సంరక్షణ చేసినా రేగిపోయి ముఖంమీద పడుతున్న జుత్తు, సన్నటి, నల్లటి శరీరం-ఇవన్నీ

కూడబలుక్కుని, పాపం, అతన్ని అనాకారిగా నిరూపించాయి.

గదిలో చీకటి వికృతంగా నవ్వుతోంది. హనుమంతరావు పచార్లుచేస్తున్నాడు. లైటు వెలిగించుకోవాలని అతనికి ధ్యాసలేదు. వెలిగించుకోనే శక్తీ లేదు. విరామరహితంగా తిరుగుతున్నాడు. బరువు బరువుగా అడుగులు వేస్తున్నాడు.

తన అందవిహీనతకి మూలం ఎక్కడో తనకే తెలియని హనుమంతరావు మీక ఆ చిన్న గ్లోబుగానీ, గదిలో [illegible] ప్రేలాడుతూ మెరుస్తున్న నాలుగు జతల టెల్లిన్ బట్టలుగానీ, షెల్ఫులో నిలబడిన అలంకార సామగ్రులు గానీ, గోడమూల [illegible] విశ్రాంతి తీసుకుంటున్న మూడు జతల పాదరక్షలుగాని సానుభూతి చూపించడంలేదు. "నీ విచారానికి కారణమేమిటి హనుమంతరావ్?" అని మృదువుగా ప్రశ్నించడంలేదు. 'మా శక్తినంతా వినియోగించి నిన్ను ఆకర్షణీయంగా చెయ్యాలని ప్రయత్నిస్తున్నాం. ఐనా మమ్మల్ని లోలోపల నిందించుకుంటావు. ఎలాగ చెప్పు?' అని నిష్టూరంగా అడుగుతున్నాయి:

హనుమంతరావు నడుస్తున్నాడు. ఆ గదిలోనే దరిదాపు వంద కిలోమీటర్లదూరం నడిచిఉంటాడు.

ఇంకా నడుస్తున్నాడు. ఆగుతూ నడుస్తున్నాడు. ఆలోచనలతో నడుస్తున్నాడు. నిస్సత్తువగా నడుస్తున్నాడు.

అతని మనస్సులో బాధ, ఇతర్లతో చెప్పుకోలేని బాధ,

ఇక నడవలేకపోయాడు. చాపమీద చతికిలబడ్డాడు.

ఆ గదికి కిటికీవుంది. కాని గాలి రావటంలేదు, అతని హృదయం ఉక్కిపోతోంది.

నిట్టూరుస్తూ రేకుపెట్టె తెరిచాడు. అట్టడుగున దాచుకున్న డైరీ బయటకు తీశాడు.

విధిగా లేచి, లైటు వెలిగించి మళ్ళీ కూర్చున్నాడు. అణగిపోయిన మన

● 'మీ రెవరండీ?' అని అడిగాడు పిచ్చాసుపత్రిలో ఒకపేషెంటు.

''నేను కొత్తగావచ్చిన సూపర్నెంటును. అని సమాధానం.

'బాగుంది మంచిపేరు. నేనూ ఇక్కడికి వచ్చినప్పుడు నాపేరూ ఎంతో బాగుండేది.'

'ఏమిటది ?'

'సముద్రగుప్తుడు'

న్నులా ఎలక్ట్రిక్‌దీపం వెలుగుతోంది.

ఒక్కొక్క పేజీ తిప్పుతూ డైరీలో తెల్లకాయితాల దగ్గర ఆగిపోయాడు హనుమంతరావు. చేతిలోకి కలం తీసుకున్నాడు....

"కొందరికి అదృష్టం, మరికొందరికి దురదృష్టం. కొందరికి ఆనందం, మరికొందరికి విషాదం. కొందరిలో అందం, మరికొందరిలో....!

"ప్రపంచంలో ఇన్ని కోట్లమంది స్త్రీలున్నారుకదా, ఒక్కరూ నన్ను ప్రేమించరేం? ఒక్కరూ నాకోసం తపించరేం? నన్ను చూడగానే వాళ్ళ గుండెలు అసహ్యంతో ముడుచుకుంటాయి!

"ఛీ.... వెధవ జీవితం. అసంతృప్తి తప్ప మరేదీ కనిపించడంలేదు.

'ఎలుకతోలు ఉతకాలనుకోవడం పొరపాటే ఛ— ఇక ఈ జీవితం ఇంతే కాబోలు."


బలవంతంగా ఒక్కసారి ముద్దుపెట్టుకొన్నందుకు అచ్చమ్మ అరవైసాళ్లు తిట్టుకుంది. ముఖంమీదే ఛీదరించుకుంది. దాని కళ్ళలోకి చూశాక అంతకుముందే దాని పెదవుల్లో దాక్కిన అమృతం చచ్చిపోయింది.

'ఇక ఈ జీవితంలో నన్ను ప్రేమించేవాళ్ళులేరు. ఇక నాకు ఆనందం లేదు."

రెండు కన్నీటిబొట్లు కాయితంమీద పడి చెదిరిపోయాయి. మొనదేరనపళ్ళ చక్రాల్లాగ ఆ కన్నీటిబొట్ల గుర్తులు కనిపిస్తున్నాయి.

డైరీ రాయడం ఆపుచేశాడు గుండెలు బలంగా రాసుకున్నాడు. అతని కనుబొమ్మలు బాధగా ముడిపడ్డాయి.

'ప్రేమ!....లోకంనిండా తియ్యటి ప్రేమ కనిపిస్తుంది. కాకి, తన జతగాడైన కాకిని ప్రేమిస్తోంది, సున్నితమైన లత. ముళ్ళచెట్టును ప్రేమించగలుగుతోంది, ప్రపంచమంతా



ప్రేమతో నిండిపోయింది. నాకు?.... అదే ప్రేమ కరువైంది."

మరొకసారి గుండెలు నొక్కుకున్నాడు. ఆలోచనల పట్టుకారు అతని మస్తిష్కాన్ని నొక్కుతోంది.

అతని మనస్సులో. అవతలివీధిలో తాలూకు ఇంట్లో ఉంటున్న పద్ధెనిమిదేళ్ళ అమ్మాయి నిలబడింది.

"కనీసం ఆ అమ్మాయి నన్ను ప్రేమించకూడదూ? హుఁ ...నా పిచ్చి కాకపోతే ఆమె నన్నెందుకు ప్రేమిస్తుంది? రోజూ సాయంత్రం ఎవరో అదృష్టవంతుడికోసం ఎదురుచూస్తూ వుంటుంది. ఆమెకళ్ళలో ఎంత అందమైన కాంతి!...."

హనుమంతరావు డైరీ పేజీలు నింపుతున్నాడు. మధ్యమధ్య బాధతో కళ్ళుమూసుకుంటున్నాడు.

నడుస్తున్నకాలం అతనికి తెలియడంలేదు.

• • •

హనుమంతరావు, పెట్టెలోంచి ఒక పెద్ద కాయితాలకట్ట బయటకు తీశాడు. అందులోంచి ఒక్కొక్క కాయితమే తీస్తున్నాడు. తీసి చూస్తున్నాడు. చూసి. వెంటనే పెట్టెమీద పడేస్తున్నాడు. అప్పుడప్పుడు డైరీలో ఏదో రాస్తూనే ఉన్నాడు. చూసిన

కాయితాలే మళ్ళీ మళ్ళీ చూస్తున్నాడు.

అవన్నీ అతను ఎవరెవరికోరాసిన ప్రేమలేఖలు! కాని వాటినెవ్వరూ అందుకోలేదు! అసలు ఆ ఉత్తరా లెప్పుడూ ఆ గదిదాటి బయటకు వెళ్ళ లేదు!

హనుమంతరావు గుండెలు కలు క్కుమన్నాయి. కొద్దిసేపు భారంగా కూర్చున్నాడు. అతని మనస్సంతా చికాకుగావుంది.

"గుండెల్లో ఎందుకో నెప్పిగా వుంది. జీవితంమీద విరక్తికలుగు తోంది. నా అనేవాళ్ళు ఎవ్వరూ లేని నాకెందుకీ బ్రతుకు."-డైరీలో రాసు కున్నాడు.

ఆలోచనలు అతని మనస్సుని జలగల్లా పీలుస్తున్నాయి. భోజనం చెయ్యాలని అనిపించలేదు. నిద్రకోసం అతను ప్రయత్నించలేదు. పచార్లు చేస్తున్నాడు. కన్నీరు కారుస్తున్నాడు. కన్నీటిమధ్య, ఎందుకో నవ్వుతు న్నాడు. ఆ వేశంతో అతనిగుండెలు కదులుతున్నాయి.

రోడ్డు రోలరు లాంటి కాలం అతని హృదయంమీంచి గంటసేపు నడి చింది.

అతని కాళ్ళు అప్రయత్నంగా ఆగి పోయాయి.

డైరీ చేతిలోకి తీసుకున్నాడు. క్షణంలో దాని పేజీలన్నీ చింపి పోగు పోశాడు. అగ్గిపుల్ల వెలిగించాడు. వాటికి అంటించాడు- మంట రగులు కుంది. మంట రాసురాను పెద్దదవు తోంది.

ఇప్పుడు అతని కళ్ళలో ఒకవిథ మైన తృప్తి కనిపిస్తోంది. తనురాసిన ప్రేమ లేఖలు ఒక్కొక్కటీ తీసి ఆ మంటలో వేస్తున్నాడు.

ఆ మంటలే- విచిత్రమైన అతని ఆవేదనకు శాంతి నిస్తున్నాయి!

కొద్దిసేపటికి మంటలు ఆరిపోయా యి. అతను తేలిగ్గా శ్వాస వదిలాడు.

అప్రయత్నంగా అతని దృష్టిఅద్దం మీద పడింది. కసిగా ఆ అద్దాన్ని గోడ మూలకు విసిరాడు. ఫళ్లున అద్దం బ్రద్దలౌతుండగా అతను పకపకా నవ్వాడు."ఈసారి నారూపాన్ని ఎవరు గుర్తుచేస్తారో చూస్తాను.' అనుకుంటూ మళ్ళీ నవ్వాడు, ఆనందంగా నవ్వాడు. పూలరేకులా అతని హృదయం తేలిక బడింది. నవ్వుతూ నవ్వుతూ హఠా త్తుగా ఆగిపోయాడు, గుండెలు చేత్తో రాసుకున్నాడు.

ఎక్కడో తొలికోడి కూసింది.

2

రోజూలాగే తెల్లవారింది. ఏడు గంటలైంది.

గత సాయంత్రం ఏ సంఘటనా జరగనట్టుగానే అచ్చమ్మ, దొరనేరేడు పండులా మెరుస్తూ హనుమంతరావు

గదితలుపు తట్టింది. రోజూ పావు గంటసేపు తలుపు బాదితేగాని అతను లేవడు. కాని ఈ రోజున తెరిచే వుంది!

"ఇయ్యాళ బేగానే లెగిసిపోనాడే బాబు!" అనుకుంటూ అచ్చమ్మ లోపల ప్రవేశించింది.

హనుమంతరావు ఇంకా చాపమీద పడుకునే ఉన్నాడు.

"ఓరి బాబూ! రాజాగారిలాగా తలుపు తీసే తొంగున్నాడల్లా!" అనుకుంటూ అతన్ని లేపడానికి వెళ్ళింది.

"బాబూ.... అబ్బాయిగోరూ." పిలిచింది. అతను పలకలేదు.

మళ్ళీ పిలిచింది.

గట్టిగా పిలిచింది.

మళ్ళీ మళ్ళీ పిలిచింది.

అతను లేవలేదు.

అచ్చమ్మకు విసుగెత్తి - అతని ముఖంమీదికి ఒంగి-గట్టిగా అరచింది, "ఓయబ్బాయిగోరూ.... లెగండీ." అని అప్పుడు అతని ముఖంలోకిచూసింది. అతని కనురెప్పలు తెరుచుకుని భయంకరంగా కనిపిస్తున్నాయి. వాటిలో కదలిక లేదు. ఆమెకు అనుమానం కలిగింది. అతని శరీరం తాకిచూసింది.

అంతే - ఆమెగుండె గతుక్కుమంది. అక్కడ నిలబడలేకపోయింది. ఒణుకుతున్న శరీరంతో వీధిలోకి పరిగెత్తింది.

చుట్టుపట్లఉన్న గుమ్మాలు ఎక్కుతోంది, దిగుతోంది. తన అనుమానాన్ని తడబడుతూ చెబుతోంది.... చేతులూ, కళ్ళూ ఆడిస్తూ, గుండెలు బాదుకుంటూ, 'ఓయి నాయినోయ్.... అమ్మోయ్....' అంటూ,

అచ్చమ్మ ప్రభావంవల్ల ఒక్కొక్కరే హనుమంతరావుగది ముందు గుమిగూడుతున్నారు.

అప్పుడే పక్కింటి అరవైయేళ్ళ తాతగారు నిర్ధారణ చేశారు ఇక హనుమంతరావు జీవితయాత్ర ముగిసిందని.

అందరూ ఆశ్చర్యపడ్డారు.

"అరె! హనుమంతరావు చచ్చిపోయాడా!" ప్రతీనోరూ యిదే మాట!


బిలబిలలాడుతూ చాలామంది చేరారు. హనుమంతరావు గదిముందు కోలాహలంగా వుంది.

"ఇతని తాలూకు బంధువు లెవరూ లేనట్టున్నారు.'' అన్నారెవరో.

"ఈ రహదారి మీద బోర్డుఉండే 'ఆగండి. చూడండి. వినండి.'' అని - అది ఎంతోగొప్పది' అన్నాడొక ప్రేమారావు సాలోచనగా.

"ఏం?"

''నువ్వొక అందమైన పిల్లనుచూస్తావు. ఆగుతావు. పెళ్ళి అయిన తర్వాత మిగిలిన జీవితమంతా వింటూ గడుపుతావు.''


ఫోస్ఫోమిన్
శక్తిని పెంపొందించును.
ఆకలిని అధికము చేయును.
సహన శక్తిని
హెచ్చించును.
శరీరము యొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును.
రుచిగల టానిక్
SQUIBB
Phosfomin
240 ml.
VITAMINS ELIXIR
ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం: దీని రెజిస్టర్డ్
ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్ ప్రయివేట్ లిమిటెడ్
SQUIBB
SARABHAI CHEMICALS
Shilpi SC 50 A/67

'అవును. ఇతని గదికి ఎవ్వరూ వచ్చినట్టూ లేదు.' మరొకరు.

"యువకుడు! ఇంత హటాత్తుగా చచ్చిపోతాడని తెలిస్తే కావలసినవాళ్ళెవరైనా ఉన్నారో లేదో ముందే తెలుసుకుందుము."

"అంతేనండీ - చావు ఎప్పుడొస్తుందో ఎవరికి తెలుసు గనక!'

"నిన్న సాయంత్రం నిక్షేపంలా ఉన్నాడు గదండీ? ఐదుగంటలకి గది తలుపులు తీస్తుంటే చూశాను కూడా."

'అతని గదిలోంచి అచ్చమ్మ వెళ్ళడం కూడా చూశాను నేను.'

"గదిలో లైటు చాలాసేపు వెలిగిందండి.'

'ఏమిటో పాపం - ఉత్తనే ఎగిరిపోయాడు.'

"ఏమండీ తాతగారూ - ఇంతకీ అతగాడు చనిపోవడం నిర్ధారణేనంటారా? ఏ 'సరుకే'నా పీల్చి నిద్రపోతున్నాడంటారా?" అంటూ ఓ గొంతు సందేహం వెలిబుచ్చింది.

"ఉండవయ్యా నువ్వా నీ వేళాకోళాలూను. హాస్యానికి సమయం లేదూ?"

"హాస్యం కాదయ్యా స్వామీ. అతను "సరుకు" పుచ్చుకుంటుండగా ఓ రోజున చూశాను. నాకు ఇవ్వాల్సిన డబ్బు అడుగుదామని వెళ్ళాను? మంచి నిషాలో వున్నాడు. తిరిగి వచ్చేశాను. పైగా ఓసారి ఇలాగే ఓ చిత్రం జరిగింది ..." సందేహపు కంఠం సమర్థించుకుంటూంది.

ఒక్కొక్కరే హనుమంతరావు గదిలోకి వెళ్ళి చూసివస్తున్నారు. లోలోపలి భయంవల్ల హనుమంతరావు ముఖంలోకి చూడలేకపోతున్న వాళ్ళు గదిచుట్టూ చూస్తున్నారు. ఆ గదిలో చెల్లిన బట్టలు, ఖరీదైన చెప్పుల జోళ్ళు, ఖాళీగా మూత తెరచివున్న తుప్పురేకు పెట్టె, చిరిగిపోయిన రెండు లుంగీలు, మాసిపోయిన బనీను, చిందరవందరగా పడివున్న పుస్తకాలు, షెల్ఫులో అలంకార సామాగ్రులు, పగిలిపోయిన అద్దం పెంకులు' కాలిపోయిన కాయితాల తాలూకు మసి - వీటిని తప్ప, పట్టెమంచమీద నిశ్చలంగా వున్న హనుమంతరావు శరీరాన్ని ఎవరూ పరిశీలనగా చూడలేకపోతున్నారు. ఆ గదిలోంచి వాళ్ళేమీ చదవలేకపోతున్నారు.

అతనికి కావలసిన వాళ్ళ చిరునామాలు ఏమూలనైనా దొరకుతాయేమోనని ఒకాయన గది అంతా వెతుకుతున్నాడు. ఎవరికి తోచింది వాళ్ళు మాట్లాడుతున్నారు. గదిలోకి వచ్చిన వాళ్ళు బయటకు వెడుతున్నారు. బయటకు వెళ్ళిన వాళ్ళు గదిలోకి వస్తున్నారు. కొందరు, 'చొ, చొ,' అంటున్నారు. కొందరు, 'పాపం,' అంటున్నారు.

గదిలో వెతుకుతున్న పెద్దమనిషికి —రెండు మూడు డిటెక్టివ్ పుస్తకాలు, ఏవో పత్రికలు తప్ప పనికి వచ్చేది ఏదీ దొరకలేదు. ఐనా ఆయన వెతకడం మానలేదు. రేకుపెట్టె వెన

కాల ఒక చిన్న ఉత్తరం చివరికి ఆయనకు దొరికింది. దాన్ని విప్పాడు. "చదువుతాను వింటారా?" అడిగాడు. గదిలో కలకలం ఆగిపోయింది. చదవసాగాడు.

"ప్రియమైన శారదకి—

నువ్వు నన్ను ప్రేమించానని చెప్పావు. నాకు నిజంగా స్వర్గం లభించినంత ఆనందం కలిగింది. కొన్నాళ్లు నాతో స్నేహంగా వున్నావు. నీ మనస్సింతలో ఎలా మారిపోయింది శారదా? నాకు దూరమై పోయావు. నన్ను చీదరించుకున్నావు. ఆ చిన్నారావు వెధవ నాకంటే అందంగా వున్నాడా?

శారదా—నువ్వు లేకపోతే నేను బ్రతకడం అనవసరం. మరచిపోకు. జవాబు కావాలి నాకు. వారం రోజుల్లో జవాబు రాకపోతే నా శరీరం మాత్రం మిగులుతుంది. ఆతరువాత ఎంత విచారించినా లాభం వుండదు."

"ఈ ఉత్తరం అతను రాసిందే. క్రిందన సంతకం కూడా చేశాడు. ఇందులో ఈ శారద చిరునామా ఎక్కడా లేదు. ఇప్పుడేం చేద్దాం? ఉత్తరం మడుస్తూ అడిగాడాయన.

"ఏమండీ, ఒకవేళ ఈ శారద మోసం చేసింది గదాని అతను ఏ నిద్రమాత్రలైనా అతిగా మింగలేదు గదా?" సందేహాల_రావు గొంతు.

"ఏమో మరి."

ఎలా తెలిసిందో తెలియదు— ఆ యింటి యజమాని పాపారావు గారు ఆదరాబాదరా పరుగెత్తుకొచ్చారు గదిలోకి. అక్కడున్న అందర్నీ చూశారు. హనుమంతరావు శరీరాన్నీ చూశారు. ఆయననోట మాట రాలేదు. 'అయ్యయ్యయ్యో— గదిలోనే చచ్చిపోయాడే, ఇంక రేపటినుంచి ఈ గదిలోకి అద్దెకెవరొస్తారురా దేవుడా?... మూడు నెలల అద్దెకూడా బాకీపడి చచ్చిపోయాడు. ఈవేళ ముక్కుపిండి వసూలు చేద్దామనుకుంటూండగానే వెళ్ళిపోయాడు. ఈవేళ ఖాళీచేయిద్దామనుకుంటుండగానే చచ్చిపోయాడు?' ఇలాగ విచారిస్తూ పాలిపోయిన ముఖంతో నిలబడిపోయారు పాపారావుగారు.

హనుమంతరావు మరణం పాపారావు గార్ని అంతగా కృంగదీస్తుందని ఎవరూ ముందుగా అనుకోలేదు. తలోకరూ తలో రీతిగా పాపారావు గార్ని పరామర్శించడం మొదలు పెట్టారు. ఆయన, మతిపోయినవాడిలా చూస్తున్నారు.

వీధిలో....

నాలుగు వీధులనుంచీ జనం పోగయ్యారు. కొందరు వస్తున్నారు. కొందరు వెడుతున్నారు. గుంపుమాత్రం తరగలేదు. గుంపు మధ్య గుసగుసలు, సందేహాలు.

"హనుమంతరావు చచ్చిపోయాడంటే నేను నమ్మలేదు సుమండి. నాదగ్గర పుచ్చుకున్న పాతికరూపాయలూ 'ఇచ్చేసి మరీ చచ్చిపోతాన'ని వారంరోజుల క్రితం వాగ్దానం చేశాడు."

"మీకూ అతను బాకీ ఉన్నాడూ! నాకూ ఇవ్వాలండీ ముప్ఫై రూపాయలు."

"అతను చాలామందికి బాకీపడ్డాడను కుంటాను. నేనూ అతనికి రెండు మూడు దఫాలు ఇరవై రూపాయలిచ్చాను. అతని నవ్వుముఖం, అతని మంచితనం చూస్తే ఇవ్వకుండా ఎలా ఉండగలం చెప్పండి? ఏంచేస్తాం - ఇంక ఆ డబ్బుకి నీళ్ళే."

"ఏమండీ, ఒకవేళ అతను ఆ డబ్బు!...."

"ఉండవయ్యా నీ సందేహాలూ నువ్వూను."

"అదికాదయ్యా, అతనికి అప్పు లెక్కువున్నాయంటున్నారు కదా - అవి తీర్చలేక ఏ ఎలికల మందైనా పుచ్చుకున్నాడేమోనని నా సందేహం."

"అవునండీ పాపం.... అదికూడా ఆలోచించవలసిన విషయమే మరి."

"ఆఁ.... వెధవది. బాకీలు తీర్చలేకపోతే చచ్చిపోతాట్టండీ ఎవడేనా?"

"అలా కొట్టిపారెయ్యకండి. మా వూర్లో ఇలాగే ఒకసారి...."

అతను చెబుతున్నది ఎవరూ వినిపించుకోలేదు.

మరొకవైపు....

"ఎంత మంచితనం! ఎంత వినయం! ఇంత హటాత్తుగా పోయాడంటే నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ఎప్పుడూ నవ్వుతూనే ఉండేవాడు గదా."

"ఏం ఉద్యోగం చేస్తున్నాడో ఏమోగాని అప్పులు మాత్రం చాలా ఉన్నాయట!"

'ఉండవుటండీ మరి! అతనిబట్టలు, అతని వేషం చూశారా? ఏ జమీందారో, ఎం ఎల్.ఎ.గారో వేసుకోవలసిన వేషం. వాటికి డబ్బెలా వస్తుంది మరి?"

"మా అబ్బాయిలకి ట్యూషన్ చెబుతానన్నాడు. అలాగే రమ్మన్నాను. రెండోరోజునుంచీ 'ఆయన దగ్గర చదువుకోం మొర్రో' అని మాపిల్లలు ఒహటేగోల. పాపం. ఎందుకుపోయాడో ఏమో...."

అక్కడ జేరినవాళ్ళకి వాక్స్వాతంత్ర్యాన్ని భగవంతుడే ఇచ్చాడు. వాళ్ళకి సమయం, సందర్భంతో పనిలేదు.

ఆత్మీయులెవ్వరూ లేరుగనక హనుమంతరావు శవంమీద కన్నీళ్ళు వర్షించలేదు.

అతనికి ఈ లోకంతో పని తీరిపోయింది. ఇకమీదట అతనికి-అందంగా కనిపించాలనిగాని, చేసిన అప్పులు తీర్చాలనిగాని, పేదాలను బలవంతంగా నవ్వించాలనిగాని తాపత్రయం లేదు. ఎవరు తిట్టినా, ఎవరు పొగిడినా, ఎవరు ఆనందించినా, ఎవరు అసహ్యించుకున్నా అతనికి చింతలేదు.

ఎదురింటి అరుగుమీద చాలా సేపటినుంచి నిలుచునివుంది అలసిపోయిన అచ్చమ్మ. గతసాయంత్రం హనుమంతరావు ప్రవర్తన గురించి తన మొగుడికి రిపోర్టు చెయ్యాల్సిన అవసరం

తిరిపోయింది. ఆమె ఏదో ఆలోచిస్తూ అతని గదివైపు చూస్తోంది.

"పాపం, ఇట్టే సచ్చిపోయాడు. నిన్నస్తాపేలి సూసినాయన ఇయ్యాల లేడు! —పేగులాగ! ఆయనకెంత బల వుంది! ఇడిపించుకునేప్పటికి తాఁలిగొచ్చారు. ఏటో, ఎఱ్ఱిమడిసి. నేనంటే పేనంగావాఁలు, నేనంతందంగున్నానా ?....పాపం, పేన్నిలోకాసు మొకం మీద. పాతిక రూపాయిలిమ్మంటే ఇచ్చేసునేమో...." ఇలా ఆలోచిస్తూ నిలబడింది ఆమె.

'ఏ మందోతిని బలవంతం సావు సచ్చేడంట. జెమతో సచ్చిపోయాడు. ఒకేల దెయ్యమై(నన్ను పీకుతాడో యేటో ....'

ఈ ఆలోచన వచ్చేసరికి అచ్చమ్మ భయంతో ఒణికిపోయింది. స్తంభాన్ని గట్టిగా పట్టుకుంది.

ఒక్కొక్కళ్ళే జనం జారుకుంటున్నారు ఎటుపోయి ఎటువస్తుందోనని వాళ్ళభయం. బాధల్నిదూరంనుంచిచూసి ఆనందిస్తుందిగాని, దగ్గరకువెళ్ళి సహాయం చెయ్యడానికి ఒప్పుకోదు మానవ నైజం.

గదిలో....

పాపారావుగారిచుట్టూ కొందరుమిగిలారు. హనుమంతరావుకి కావలసిన వ్యక్తి పాపారావుగారొక్కరే అని నిర్ధారణ చేశారు వాళ్ళు.

'అయ్యా, పాపారావుగారూ, ఇప్పుడేవిఁటి కర్తవ్యం? అతను జబ్బు మనిషేంకాదు. హటాత్తుగా ఎలా చచ్చిపోయాడో అర్థంకాకుండావుంది. దూరం ఆలోచించిచూస్తే చాలాకారణాలవల్ల ఇది ఆత్మహత్యలా కనిపిస్తోంది. అంచేత మనం పోలీసులకి తెలియజేసి చేతులు దులుపుకోవడం మంచిదేమో అని తోస్తోంది. దిక్కులేనివాడుగనక ఆ వైతతంగమంతా వాళ్ళే కానిస్తారు."

"దానికిమాత్రం నే నొప్పుకోనయ్యోయ్. ఇప్పటికే ఈగదికి చాలా చెడ్డపేరు వచ్చేసింది. ఇతను గదిలోనే గుటుక్కు మన్నాడని అప్పుడే ఊరంతా తెలిసిపోయింది. ఇక నా కొంపవెపరూ వాసనచూడరు. పైగా పోలీసుల్నిపిలిచి దేశమంతా దండోరా వేయించమంటా వేవిఁటయ్యా! మరేదైనా ఉపాయం ఆలోచించండి." పాపారావుగారు వాపోయారు.

"ఆత్మహత్యే అని స్పష్టంగా తెలుస్తోంది. పోలీసుల్ని పిలవక ఏం చేస్తారు? ఇంతట్లోకీ మీ గది పవిత్ర–"

"ఇల్లు నిదా, నాదా? నీకేం. చెబుతావు! అందుకు మాత్రం నే నొప్పుకోనయ్యా." ఖచ్చితంగా చెప్పేశారు పాపారావుగారు.

"ఐతే ఏం చెయ్యడమో మీరే చెప్పండి. అవతల మాకు ఆఫీసులకి వేళవుతోంది."

పాపారావుగారు రెండు నిముషాలు ఆలోచించారు. నెమ్మదిగా గొంతు సవరించుకున్నారు.

"పాపం, దిక్కుమాలిన హనుమంతరావు ఈ లోకంలోంచి వెళ్ళిపో

యాడు. ఆత్మహత్యే చేసుకున్నాడో, మరేదో చేసుకున్నాడో మనకెందుకు- అతను చనిపోయాడు. పాపం, నిన్నటి దాకా మన మధ్య మసిలిన అతన్ని అలా ఒదిలెయ్యడం ఏం బాగుంటుంది? ఎంత మంచివాడు! పాపం, అతన్ని సాగనంపాల్సిన బాధ్యత మనకి లేదంటారా?"

పాపారావుగారి కంఠంలోని మార్దవం వల్ల చాలా మనస్సులు ఆయన భావాలవెంపు నడిచాయి.

"ఉందండి. అంచాతనే ఏం చెయ్యడం అని!"

"అదే చెబుతున్నాను. మరేంలేదు- ఏమిటంటే...." అంటూ నీళ్ళు నమిలారు పాపారావుగారు.

"ఏంలేదు, మొన్ననే-మా రెండో అమ్మాయి పెళ్ళయింది. మీకు తెలుసుగా. ఆఖరు నయాపైసా కూడా ఉన్నది ఖర్చయిపోయింది. అలాగని మరీ అంత డబ్బు సర్దకుండా ఉండననుకోండి. కాని, మీరుకూడా కాస్త కాస్త చందా వేసుకుంటే ఇదేదో లేదనిపించి...." అర్థోక్తిలో ఆగిపోయి అందరి ముఖాల్లోకీ చూసిన పాపారావుగారికి ఏ ముఖంలోనూ కళ కనిపించలేదు.

ఒకాయన అభ్యంతరం చెప్పబోయాడు.

"ఇక దయచేసి అభ్యంతరం చెప్పకండి. తలోక రెండు రూపాయలూ వేసుకోండి. మిగతాది నేను సర్దుతాను. ఎంత ఖర్చయినా ఆ పైన నేనే భరిస్తాను." అన్నారు పాపారావుగారు.

ఇలాగ తర్జనభర్జనలు ప్రారంభమయ్యాయి. సమస్యలన్నిటినీ దాటిపోయిన హనుమంతరావు, మిగతా వాళ్ళందరికీ పెద్ద సమస్యగా పరిణమించాడు.

పాపారావుగారు-సహానికి యథావిధిగా చెయ్యవలసిన క్రమం, దాని కయ్యే ఖర్చులు, సాధక బాధకాలూ ఏకరువు పెడుతున్నారు. ఆ ఖర్చంతా ఒక్కడినే భరించమనడం బాగులేదని నచ్చజెబుతున్నారు.

అరగంట తరువాత ఎలాగో అందరూ ఒక కొలిక్కి చేరారు. తలో రెండు రూపాయలూ చందా ఇవ్వడానికి విధిగా సమ్మతించారు.

డబ్బంతా పాపారావుగారే వసూలు చేశారు. ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. బాధ్యత నెత్తిమీద పడుతుందేమోనన్న భీతిచేత చాలామంది ఏవో అత్యవసరమైన పనులు కల్పించుకుని వెళ్ళిపోయారు. ఒకరిద్దరు తప్ప డబ్బంటే పారేశారుగాని నడుం కట్టడానికి నామోషీ! బాధ్యతంతా భరించడానికి పాపం పాపారావుగారు తలవంచారు!

శవవాహకులు దొరకలేదని తోపుడు బండిని మాట్లాడారు. కలప ఖరీదు ఎక్కువని — పాతిపెట్టడానికి ఏర్పాటు చేశారు. బండివాళ్ళే శవాన్ని బండెక్కించారు.

హనుమంతరావు అంతిమయాత్ర నిరాడంబరంగా ప్రారంభమైంది.

ముందు, వెనుక ఇద్దరు మనుష్యులు బండి నెమ్మదిగా కదుపుతున్నారు. ఆ వీధిలో కిటికీల్లోంచీ, గుమ్మాల్లోంచీ, కొందరు చూస్తున్నారు. ఎవ్వరి కళ్ళలోనూ కన్నీళ్ళు లేవు; ఎవ్వరి గుండెల్లోనూ సానుభూతి లేదు.

అప్పులిచ్చిన వాళ్ళు- 'ఇంకొక వారం రోజులు అతను బ్రతుకుతాడని తెలిస్తే బావుండును.' అని అనుకొంటున్నారు. వాళ్ళ పెదవులుమాత్రం 'అయ్యోపాపం' అంటున్నాయి.

బండి, చిన్న కీచుశబ్దంతో నడుస్తోంది. హనుమంతరావు మరణానికి ఆశబ్దమే రోదనధ్వనిలా వుంది. బండిమీద తెల్లబట్టలో యిరుక్కున అతని శరీరం కొద్దిగా అటూ యిటూ కదులుతూంది. బండి వెనుక చాలా తక్కువమంది నడుస్తున్నారు. వాళ్ళెవరూ మాటాడుకోవడం లేదు. ఎవరి ఆలోచనలు వాళ్ళవి. వాళ్ళమధ్యనున్న పాపారావు గారి ఆలోచనలమధ్య— వసూలైన సొమ్ములో ఎంత మిగులుతుంది? అది తన అద్దెబకాయికి సరిపోతుందా లేదా? అని లెఖలు తయారౌతున్నాయి!

వాహనం నడుస్తోంది. హనుమంతరావు ఎలా చనిపోయాడో, ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో ఎవ్వరికీ తెలియలేదు. అసలు అది ఆత్మహత్యో కాదో తెలియదు. అతను ఎందుకు చనిపోయాడో తెలుసుకోవాలనే ఆసక్తి ఏ ఒక్కరిలోనూ లేదు.

ఎవ్వరికీ చెప్పకుండా వెళ్ళిపోయిన ఎవ్వరూలేని హనుమంతరావు శరీరం అతి నెమ్మదిగా కదులుతోంది.

బండి అవతలి వీధిలోకి మలుపు తిరిగింది. ఆ వీధిలో అతనికెవ్వరూ వీడ్కోలు చెప్పడంలేదు. విచిత్రంగా చూడడమూ లేదు.


ఆ వీధిలో ఒక్క తాటాకుయింటి తలుపుమాత్రం తెరచివుంది. ఆ గుమ్మంలో పద్దెనిమిదేళ్ళ అమ్మాయి.

వాహనం నడుస్తోంది. ఆ యింటి ముందునుంచి వస్తోంది. ఆఅమ్మాయి చూపులు బండిమీదనే వున్నాయి. ఆ అమ్మాయి కళ్ళలోంచి నీళ్ళు ధారగా ప్రవహిస్తున్నాయి!

బండి నెమ్మదిగా మరోమలుపు తిరిగిపోయింది.

పైటచెంగుతో ముఖాన్ని కప్పుకుని ఆ అమ్మాయి రివ్వున లోపలికి వెళ్ళిపోయింది. ఆత్మీయుణ్ణి కోల్పోయినట్టు ఆమె గుండెలు రోదిస్తున్నాయి.

బండిమీద రుద్రభూమికేసి కదులుతున్న హనుమంతరావుకి ఆ అమ్మాయి విషయం తెలియనేలేదు!....



రాధికా స్వాంతనం

పి.వి.ఆర్. శివకుమార్

"మన వివాహం జరిగే ముందుకొన్ని ముఖ్య విషయాలు నీతో సంప్రదిం

చాలని నిన్ను ఇలా రమ్మన్నాను బావా!

"ముఖ్య విషయాలా? ఏమిటో అవి.... నిరభ్యంతరంగా చర్చిద్దాం." ఉత్సాహంగా అన్నాడు రామం.

"కొంచెం శ్రద్ధగా విను, ఇది మన జీవితాల్లో ఒకటర్నింగ్ పాయింట్ కనుక అన్నివిషయాలూ అన్ని కోణాల్లోనూ ఆలోచించి ఒక నిర్ణయానికి రావటం 'ఉభయులకూ మంచిది....' గట్టిగా శ్వాస పీల్చి మొదలెట్టింది. రాధిక:


"ఇంతకు ముందు మనం ఎన్నేళ్ళ నించో బావా మరదళ్ళుగా.... చనువుగా మెలిగాం. నన్ను నువ్వూ, నిన్ను నేనూ కూడా బాగా అర్థం చేసుకున్నాం. అప్పట్లో!.... నువ్వు చదువులకై ఇల్లు వీడినప్పట్నుంచే మనం శారీరకంగా దూరమైపోయాం. మరి, అప్పుడే మనం మానసికంగా ఎదగ నారంభించింది కూడా! ఈ నాలుగేళ్ళలో నువ్వూ, నేనూ కూడా ఎంతో మారిపోయి వుండొచ్చు. ఉదాహరణకి....

అప్పట్లో మనం 'మొగుడూ పెళ్ళాలాట' అని ఆడుకునే వాళ్ళం! మొగుడిగా, అందులో నీ పాత్ర ఏమిటో గుర్తు వుందను కొంటాను.... నన్ను కొట్టడం, ఏవేవో పనులు చెయ్యమని నిర్బంధించటం, ఆఫీసు వేళకి అన్నం వండమని ఆజ్ఞాపించటం! ఇక, భార్యగా నా పాత్ర. మొగుడివయిన నీ వేంచేసినా తలవంచడం, నీ సేవ చెయ్యటం, 'మొగుడే పెళ్ళానికి దేవుడు' అనుకోవటం! ఆ విధంగానే మసలు కోవటం!.... హుఁ.... ఎంత అసహ్యకరంగా వుండేవి ఆనాటి మన మానసిక పరిస్థితులు!.... ఛ ఛ.... అటువంటి ఆలోచనలు మనకి రావటానికి కారణం మన చుట్టూ వున్న వాతావరణమే కదా! అంత హేయమైన వాతావరణం మనచుట్టూ వుంది, నాడే కాదు.... నేడు కూడా!

కాని, సిగ్గువిడిచి చెప్తున్నందులకు మన్నించు, ఇది సిగ్గుపడవల్సిన విషయం కాదు.... మన పిల్లలు కూడా భావ్యాభర్తలంటే మనం కలిగిన భావాలతోనే మెలగ కూడదు. అంటే... మనం మారాలి! అందుకు తగినట్టుగా నేను మారటం జరిగిపోయింది కూడా. అలాటి ఆశయాలూ, ఉద్దేశ్యాలూ కల వాణ్ణే కట్టుకోవాలని నిర్ణయించుకోవటం కూడా జరిగింది. ఇక నేను నిర్ణయించుకోవల్సిందల్లా, నీ నిర్ణయాలూ, ఆలోచనలూ ఏ పథాన పయనిస్తున్నాయో, అన్నదే! నాగురించి నిన్ను మారమనటం ధర్మం కాదుకదా! కానీ యీనాడు చాలా మంది మగవాళ్ళలో వున్న దుర్గుణాలు నీలోలేవనే నే నిర్ధారించుకోవల్సొంది...."

"రాధీ!.... నువ్వేం మాట్లాడుతున్నావో...."

"ప్లీజ్.... నా కడురావు. ఇలాగే మాట్లాడనీ! తప్పటడుగు వేసి, తర్వాత బాధపడే కంటే, ఇప్పుడే




అన్ని విషయాలూ తేల్చేసుకోవటం మంచిది.

మొన్న మొన్నటిదాకా, మా బామ్మ కబుర్లు వింటూ వుంటే, మొగుడు మనిషి కాదు కాబోలు, దేవుడు అనుకొనేదాన్ని! ఆడది మగాడి పరిచర్య చెయ్యటానికే పుట్టిందన్నట్లు ఆవిడ చెప్తుంటే మైమరచి వినేదాన్ని! నాకా అదృష్ట జీవితం ఎప్పుడు లభిస్తుందా, ఎప్పుడు పతిపద సేవలో ధన్యురాలి నౌదామా అని తపించి పోయేదాన్ని! కానీ ఇప్పు డవన్నీ తల్చుకుంటుంటే .... అవిణ్ణి నరికెయ్యాలన్న కసి ప్రబలుతోంది నాలో! ఛ ఛ! ఎంత దరిద్ర పుటాలోచనలు మన వెనుక తరాల వాళ్ళవి! ఆడది బానిస కాదనీ, శక్తి స్వరూపిణి అనీ, మగాడికి ఏ విధంగానూ తీసిపోదనీ, నిరూపించదలిచాను....

బావా! ఇందుకు నా భర్తగా నీ పూర్తి సహకారం కావాలి! అందించే హృదయ వైశాల్యం నీకుంటేనే మనం వివాహం చేసుకుందాం!"

"స్త్రీ జనాభ్యుదయ కాముకులలో నేనూ ఒకణ్ణి రాధీ!.... నీకేం సహకారం కావాలో నిర్భ్యంతరంగా చెప్పు!"

"ముఖ్యంగా నాకు, మొగుడంటే దేవుడనే నమ్మకం లేదు. మొగుడిమీద



ఆధారపడటం, స్వతంత్రం లేకుండా బ్రతకటం, జీవితమంతా చాకిరీలో గడపటం నా ఆశయాలకు విరుద్ధం.

నువ్వు నా కందించాల్సిన సహకార మల్లా, నన్ను సాటిమనిషిగా చూడటం, నా ఆశయాలకు ఆటంకం కాకుండా, నా వ్యక్తిత్వానికి భంగం కలిగించకుండా వుండటం మాత్రమే!

నేను టైపూ, షార్టుహేండూ ప్యాసయ్యానని నీకు తెలుసను కుంటాను. వీటని నా బి. ఏ. డిగ్రీకి జత కలిపితే, ఏదో ఒక ఉద్యోగం రాకపోదు. మన వివాహానంతరం, నాకు ఆర్థిక దుస్థితి కలుగకుండా, నేనూ ఉద్యోగం చేస్తాను.

ఇవన్నీ నీ కిష్టమయ్యే పక్షంలో, మన వివాహానికి నా తరుపున ఎలాటి అభ్యంతరమూ లేదు."

"నీ వ్యక్తిత్వానికి భంగం కలిగించటం నా అభిప్రాయం కాదు. కానీ ....నీకు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదనే నా అభిప్రాయం. నీ ఖర్చులకి కూడా చాలినంత డబ్బు నేనిస్తాను కదా!...."

"నాన్‌సెన్స్. అదే నేను సహించనిది! నీ ముందు చెయ్యిజాపే దౌర్భాగ్యానికి నే నెందుకు దిగజారాలి? స్వతంత్రంగా వుద్యోగం చేసుకొంటుంటేనే ఆర్థిక స్వాతంత్రం నిలబడేది."

"సరే! నీ, మిగిలిన అభిప్రాయాలన్నిటినీ గౌరవిస్తున్నాను. ఉద్యోగం విషయం నీ యిష్టం. కానీ.

నీ కిష్టంలేని నాడు మాత్రం నిరభ్యంతరంగా మానివేయవచ్చు."

"థేంక్స్. కానీ ఆ రోజు మాత్రం రాదనే నా ప్రబల విశ్వాసం."

● ● ●

పెద్దల దీవెనలతో రాధిక వివాహం, రామంతోనే జరిగిపోయింది. అన్ని విధాలా తన ఆశయాలకు, అనుకూలుడైన భర్త, తన బావే కావటం, తన అదృష్టమని మురిసిపోయింది రాధిక. వివాహం కాగానే, రామం వుద్యోగం చేసే వూర్లోనే, ఆమెకూ ఏదో ఆఫీసులో ఉద్యోగం దొరికింది అదీ తన అదృష్టంగా మురిసిపోయిందామె. రోజులు సాఫీగా దొర్లిపోసాగాయి.

● ● ●

ఎంతకీ బస్ రాకపోయే సరికి విసుగు హెచ్చింది రాధికకు! పైగా చుట్టూ వున్న వారి కళ్ళన్నీ ఆమె మీదే!

చికాగ్గా వాచీ చూసుకుంది రాధిక. ఆరుకావస్తోంది! "ఛ ఛ. వెధవది, ఇప్పుడెళ్ళి వంట మొదలెట్టాలి కాబోలు!" "మనసులోనే విసుక్కుంది. ఇంతలో అల్లంతదూరాన కనబడ్డ బస్సు ఆమెను వూరట పర్చింది. బస్సు వస్తూనే, మగాళ్ళంతా, ద్వారం చుట్టూ మూగారు. దిగేవాళ్ళని దిగనీయకుండా! ఆడవాళ్ళంతా వీరి వెనకే మిగిలిపోయారు, తోసుకుంటూ, కుమ్ముకుంటూ సగం మంది మగవాళ్ళు ఎక్కేసరికే బస్ కదిలిపోయింది!

"ఛ ఛ.... పాడు మగాళ్ళు! ఇలా వీళ్ళు తోసుకుంటూ ఎక్కుతుంటే ఇక ఆడవాళ్ళెలా ఎక్కటం? చికాకు అతిశయించగా అనుకుంది ఆమె.

ఇల్లు చేరే సరికి ఏడుదాటింది. విసుగ్గా వున్న మనసు, స్నానం

● కొత్తకొత్త విషయాలను పరిశోధించిన మహానుభావులను గురించిచెబుతూ టీచరమ్మ, ఇందిరాదేవి నుద్దేశించి "అమ్మా! ఇందిరా! నువ్వు చెప్పు తల్లీ! నువ్వు పెద్దయితే ఏంకనిపెడతావు?"

ఇందిర నెమ్మదిగా, ఒక యంత్రం కనిపెడతాను. స్విచ్ నొక్కితే పాఠాలన్నీ చదవకుండానే వొచ్చే యంత్రం-"అన్నది.

టీచరమ్మ: చిరాకుగా 'నువ్వుచాలా సోమరివి.' అని రామువంకతిరిగి "ఇప్పుడురాము తాను పెద్దయ్యాక ఏంకనిపెడతాడో చెబుతాడు. విందాం" అన్నది. రాములేచి జుట్టుసర్దుకుని "అటువంటి యంత్రానికి స్విచ్ కూడా మనంనొక్కకుండా పడన్నా ఏర్పాటు కనిపెడతాను-'' అన్నాడు.

చేయగానే అలిసి పోయింది. 'ఇక వంట మొదలెట్టాలి! అనుకోగానే ప్రాణం పోయినట్లనిపించింది రాధికకి.

"ఏం రాధా, యీపూట హోటలే శరణ్యమా ఏమిటి? ఇంతాలస్యమయిందేం!" హాస్యంగా అన్నట్లు అన్నా, రామం గొంతులో చిరాకు ధ్వనించనే ధ్వనించింది. కోపం వచ్చింది రాధికకి. "మీకేం మగమహారాజులు! కూచునెన్నయినా కబుర్లు చెప్తారు. మా కాపాడుబస్సులో సీటుదొరికేసరికే తల ప్రాణం తోకకొస్తుంది! వెధవది, మీ మగాళ్ళకసలు బుద్ధివుంటేగా! ఒకటే తోపిడీ. ఒకటే తొక్కిసలాటాను! మమ్మల్ని ఎక్కనిస్తేనా?"

"ఎవరో ఎక్కనిచ్చేదేమిటి? సర్వ సమానులు, మీరే తోసుకు ఎక్కాలి. సుకుమారుల్లా దూరంగా నిలబడితేదారి ఎవరిస్తారు? ఎవరితొందర వాళ్ళది. అయినా, నీ ప్రత్యేకత ఏమిటి? నీకెందుకివ్వాలివారి?"

"సరేలెండి! మీరు చెప్పటం బానే వుంది! మగాళ్ళని తోసుకుంటూ ఎక్కమంటారా?"

"అవును ఏం? మగ, ఆడ తేడా లేదుగా! అంతా సమానమేగా! తోసుకు ఎక్కితే ఏం?"

"చాల్లెండింక! అర్థం పర్థం లేకుండా!" చికాగ్గా అనేసి, లోపలికెళ్ళిపోయింది రాధిక.

"రాధీ! ఎందుకొచ్చిన తిప్పలు యివన్నీ? శుభ్రంగా ఆ వుద్యోగం మానెయ్యరాదూ?"

తొమ్మిదిగంటలకి భోం చేస్తూ అన్నాడు రామం. ఉస్సుమంది రాధిక.

"ఇంకానయం. ఛస్తే అలా జరగదు. అసలేనొకటాలోచిస్తున్నా. ఇలానేనే ఆఫీసునించివచ్చి, వంట చేసేబదులు, ఏవంట మనిషినో పెట్టుకొంటే పోలా?"

"వంట మనిషిని పెట్టుకుని, దానికి

నెలనెలా డబ్బిస్తూ....యీ తిప్పలన్నీ పడి, నువ్వు బాపుకునేదేముందీ, అని!"

"బాపుకున్నా, బాపుకోక పోయినా, నేను మాత్రం వుద్యోగం మానేదిలేదు! వీలయితే వెంటనే వో వంటమనిషిని చూడండి, లేదా, నేనే ప్రయత్నిస్తాను."

మర్నాడే రామం ఒక వంటమనిషిని తీసుకువచ్చాడు. రాధిక, వంటిల్లంతా ఆవిడకి పరిచయంచేసి, చేతులు కడుక్కుంది తృప్తిగా.

● ● ●

"ఛీఛీ....ఇవి అన్నమా, బొగ్గులా? ఈ కూరలోకి ఉప్పు అనవసరం అనుకున్నారా? చారు కాచమంటే, నీళ్ళు కాచారు, ఎలా తినాలి అన్నం?........ ఇదేం వంట? ఇలా అయితేఎలా?" మొదటిపూటే మండిపడింది రాధిక. వంట చూస్తూనే.

"ఏమో తల్లీ, అవన్నీ నాకు తెలియదు. ఇంతవరకూ ఎన్నో యిళ్ళలో పనిచేశాను గాని ఎవరూ పల్లెత్తుమాట అనలేదు...." ఇంత వరకూ తను ఎన్నియిళ్ళల్లో వంటలు చేసిందీ, ఎన్ని తద్దినాలూ, పెళ్ళిళ్ళూ తన చేతుల మీదుగా వెళ్ళిందీ, తన క్వాలిఫికేషన్లన్నీ లిస్టులా చదివింది సర్టిఫికెట్లలాగా వంటావిడ! మాట్లాడకుండాలేచి పోయింది రాధిక!

నాలుగు రోజులు పోయేసరికి నాలిక పీక్కుపోయింది రాధికకి ఆవిడ వండుతున్నది తినలేక. "విధా, ఖర్మమా" అన్నట్లు సహిస్తున్నరాధికకి, ఆపూట వంటావిడ చర్య చూసేసరికి మతిపోయినట్లయింది.

బాదం ఆకులోంచి. పచ్చడితీసి చేత్తో వడ్డిస్తున్న వంటావిడని చూసేసరికి అసహ్యంతో మరిపోయిందామెకి.

"ఇదేమిటండీ? ఇంట్లో ఇన్నిస్టీలు గిన్నెలున్నాయి. ప్లేట్లున్నాయి, ఈ ఆకులో పచ్చడేమిటి? పైగా ఆ చేత్తో వెయ్యటమేమిటి, స్పూన్లు ఏమయిపోయాయి!" కంగారుగా అరిచింది. మూతి ముప్పైవంకర్లు తిప్పిందివంటావిడ.

"ఏమవుతాయమ్మా? వున్నవివెధవ నాలుగ్గిన్నెలేగా. రాత్రి ఒకగిన్నె కుక్క ఎత్తుకుపోయింది వెధవకుక్క ఇంట్లో ఎందుకలవాటు చేశావ్?"

"ఛ....ఛ....నేనలవాటు చేశానా? నాకేంతెలుసు?"

'ఏమోనమ్మా నాకూ తెలియదు. రాత్రివస్తే, అలాగేమో అనుకున్నాను ఇక చెమ్చాలసంగతే అడుగుతావూ? దున్నపోతులల్లే ఎలుకల్ని పెంచితే ఎన్నిఆగుతాయి? పాడు ఎలుకలు, ప్రాణాలు తీస్తున్నాయ్."

మరి మాట్లాడలేక, విసుగు, వెగటుతో లేచిపోయింది రాధిక.

ఆరాత్రి చూస్తే, వెండిగ్లాసులు

రెండు కనబడలేదు రాధికకి. ఉదయమే వంటావిడని కదిలించింది.

"ఏమండీ, వెండిగ్లాసులు రెండూ కనబడటంలేదే?"

"ఏవమ్మోయ్! అంత తెలికమనిషి ననుకున్నావా? మర్యాదగా మాట్లాడు, ఏమనుకొంటున్నావో? ఎప్పడినడుగు తావు నీవెండిగ్లాసులూ, స్టీలుగిన్నెలూనూ? నన్ను వంటకి పెట్టుకున్నావా- నీ యింటికి కాపలాకి పెట్టుకున్నావా? టింగురంగా మని భార్యాభర్తలిద్దరూ ఉద్యోగానికి పోతుంటే యింట్లో కాపలా కాస్తూ కాచుంటాననుకున్నావా? అసలు

నీవంటా వద్దు, పాడూవద్దు! పారేయ్ నాకు రావల్సిన డబ్బు. నేపోతా."

ఊరెగిరిపోయేటట్లు కేకవేసింది వంటమనిషి. చచ్చిపోయింది రాధిక. వెంటనే డబ్బుతీసుకొని బయటకు నడిచింది వంటమనిషి.

"ఇంకా నాల్రోజులుంటే ఎన్ని గిన్నెలు పోయేవో"ననుకొంటూ పని లోకి దిగింది రాధిక.

'మరొకళ్ళ నెవర్నైనా చూడ మన్నావా?" అనడిగాడు రామం.

"వొద్దు బాబోయ్! నే పడలేను వీళ్ళతో. కంగారుగా అంది రాధిక.

● ● ●

'ఇంత కేర్లెస్'గా వుంటే చాలా కష్టం రాధికగారూ! ఏమిటీ ఫైల్! ఎన్నితప్పులో చూడండి. మరీ మన సంసారం యింటిమీదుంచుకు పనిచేస్తే కుదరదండీ. అందుకే అసలు లేడీస్ ఉద్యోగాలు చెయ్యటం అంత మంచిది కాదు! మీకెందుకు చెప్పండి యీ ఉద్యోగం," గయ్యిమన్న ఆఫీసర్‌కి తోడుగా,

"మనసంతా యింటిమీదే వుంటుం దండీ. లేడీసంతాయింతే, వంటయింటి మీదుంటాయి ఆలోచనలన్నీ"

అన్న ఆఫీసర్‌గారి మిత్రోత్తముణ్ణి, అతడి వెకిలి నవ్వుని చూసే సరికి, వొంటిమీద తేళ్లు జెర్రులూ పాకినట్లయింది రాధికకి.

"న.. సారీ సార్. ఇక నుంచీ

జాగ్రత్తగా చూస్తాను” సిగ్గూకోపమూ ముంచుకువచ్చిన కంఠంతో అంది నెమ్మదిగా.

“నో నో నో నో, నథింగ్ ఎలౌడ్. ఇలాటిమాటలతో పనిలేదు. పనిజరగాలి.” విసిరికొట్టాడు ఫైల్ ఆఫీసరు. దుఃఖం పొడుచుకురాగా ఫైల్ తీసుకుని బయటకు వచ్చింది రాధిక.

“పైగా ఈ ఆడవాళ్ళతో యిదో హాటి! నెత్తిమీదే వుంటుంది సీళ్ళ చెరుపు” అన్న మాటలు వెనుక నుండి వచ్చి వెన్నుచరిచాయి. చరచర వచ్చి సీట్లో కూలబడింది.

“దరిద్రపుటాఫీసులో తనేనాడయినా తప్పు చేసింది? ఒక్కరోజులో యిన్ని తిట్లూ, ఆ తమిక కోపం దుర్తమీదా? మగాళ్ళెవరూ తప్పు చెయ్యరా? మాటి మాటికీ “లేడీస్” అంటు ఆ దెప్పి పొడుపు లేమిటి? ఛ....చ.... నోటి కొచ్చినట్లు వాగుతున్నాడు .... పాడు వుద్యోగం! ఉక్రోషంగా అనుకుంది రాధిక.

• • •

ఆ రాత్రి భర్తతో అంతా చెప్పింది రాధిక,

“మొహంమీద కొడదామనిపించిందనుకోండి. ముచ్చు మొహమూ, వాడూను, నోటికొచ్చినట్లల్లా కూస్తాడా! పైగా, పక్కనే వాళ్ళ స్నేహితుడొకడు....”

“సర్లే, వాడికి అధికారముంది, అన్నాడు. అయినా, సంపాదించే, సంసారాన్ని పోషించే, భర్త ఏమన్నా అంటే పడరుగానీ, ఆఫీసులో యజమాని అంటే పడకేంచేస్తారు? తప్పతుందామరి!” చెప్పిపొడిచాడు రామం.

మొదాటిసారిగా ‘నిజమే!’ అనిపించింది రాధికకి.

• • •

సాయంత్రం ఏడుగంటలుదాటింది. చీకట్లు చిక్కగా ముసురుకున్నాయి. పైగాశీతాకాలం కూడాను.

విసుగ్గా చుట్టూచూచింది, రాధిక. యింకా బస్ రావటంలేదు. జనం తీర్థప్రజలా వున్నారు! మూడు బస్‌లు వెళ్ళినా జనంతరగటంలేదు. “వెధవది. ఇన్స్పెక్షన్ గురించి ఓగంట లేటుగా బయటపడేసరికి ఆరుదాటింది. ఇక్కడ యిదీవరస!” ‘వాచీ’ చూసుకున్న ఆమెగుండెలు గుబగుబలాడేయి, పైము ఏడున్నర! తనముందు, చేంతాడంత ‘క్యూ’. ఇంకా నాలుగు బస్సులొచ్చినా ఆమెకిసీటు దొరికేలా అనిపించలేదు!

“ఇక లాభంలేదు. ఏ రిక్షాలో నో పోదాంపద లలితా!” తోటియువతితో అంది విసుగ్గా. ఇద్దరూకలిసి పక్కకు వచ్చారు. రిక్షాబేరమాడవోతే, వాళ్ళు కొండెక్కి కూర్చున్నారు! “అంత ఛార్జియిచ్చి వెళ్ళకపోతేనేం? నడిచే పోదాంపద! ఎంతలో వెళ్ళగలం!” అంది ఆమెస్నేహితురాలు. ఇద్దరూ నడకసాగించారు.

"ఇంకా ఒక మైలు నడావాల" అంది లలిత విసుగ్గా। "ఎంతదూరమయినా ఫర్వాలేదు. కానీ, ఇక్కడినుంచీ లైటు స్తంభాల్లేవుకదా। దరిద్రపు మునిసిపాలిటీ। పన్నులు దిగమింగుతారుగానీ, పనులు చెయ్యరు, అంది రాధిక.

ఇద్దరూ వడివడిగా నడక సాగించారు. ఎవరో వెనకే వస్తున్నట్లే వెనక్కి తిరిగి చూచింది రాధిక. ఎవరో వ్యక్తి తూలుతూ వస్తున్నాడు. గుండె గుభేలుమంది ఆమెకి. 'లలితా। ఎవరేవాడు? చూడవే'అందినెమ్మదిగా, ఆమెకూడా చూసేసరికి అతడు బాగా దగ్గరగా వచ్చేశాడు. ''అమ్మో' అంది లలిత. ఇద్దరూ నడక వేగం మరింత పెంచారు. కానీ, అంతలోనే అతడు మీదకువచ్చేసి, రాధిక భుజంపైచెయ్యి వేశాడు!

"విడు. వెధవా .... అమ్మో." గట్టిగా అరిచింది రాధిక. లలిత దూరంగా పరిగెట్టి వాళ్ళనీ, వీళ్ళనీ పిలిచింది. నలుగురూ చేరేసరికి, ఆవ్యక్తి, పారిపోబోయాడు.నలుగురూ చేరి వాణ్ణి తన్నారు, "ఇలాటిదారిలో వంటరిగా రావటం దేనికి? ఇలాటి రభసలు జరుగుతాయని తెలియదూ? అంటూ వాళ్ళు అందరూ, వీళ్ళిద్దరినీ కూడా తలోటీ అన్నారు. సిగ్గుతో చచ్చినంత పనిఅయింది వాళ్ళకి.

◆ ◆ ◆

అంతావిని కంగారుగా అన్నాడు రామం:

"ఇంకానయం. వాళ్ళవరో రాబట్టి సరిపోయింది. లేకుంటే ఏమయ్యేది? అయినా రిక్షాలో రాక, యీ వెధవ ఆదా ఏమిటి?''

"సరేలెండి। ఏంచెయ్యమంటారు మరి! అనవసరపు ఖర్చుదేనికిలే' అని అనుకున్నాను. ఇదంతా నేనే కలగన్నానా?"

"అసలెందుకొచ్చిందీ అవస్థ?" చిరాగ్గా అన్నాడు రామం: "ఏమిటినీకొచ్చిన స్వాతంత్ర్యం? నువ్వొక్కదానివే వాడి బారినుంచి రక్షించుకోగలిగావా? పోనీ, మీ స్నేహితురాలయినా రక్షించిందా? ఏం? తోటి ఆడది అపాయంలో వుంటే ఆదుకోలేకపోయిందేం? దానికి మళ్ళీ మా మగవాళ్ళు కావల్సివచ్చారే?

మొగుడు తిడితే పడటానికి అభిమానంకానీ, ఆఫీసర్ చేత చివాట్లు తినవచ్చు: మొగుడు పోషిస్తే అభిమానం కానీ, మరో నలుగురు కలిసి రక్షిస్తే అవమానంకాదు। ఎందుకు రాధా ఇంతపట్టుదల నీకు? ఏమిటి నీ అర్థంలేని ఆదర్శాలు? ఏం జరిగింది యీ వుద్యోగంవల్ల నీకు?''

తన ఉద్యోగంపై విసుక్కోవటంతో రేగిన కోపం వచ్చింది రాధికకి:

"ఎందుకు మాటిమాటికీ నా ఉద్యోగంపై విరుచుకుపడతారు? అసలు నా ఉద్యోగమంటేనే పడటం లేదు మీకు. అవున్లెండి, కబుర్లయితే చెప్పొచ్చుగానీ, పెళ్ళాం తనకు



'చాకిరీ' చెయ్యడంమాని, తనతో సమంగా ఉద్యోగంచేసి సంపాదించుకుంటుంటే భరించటం మాటలా?''

"అధికప్రసంగం చెయ్యకురాదా! హుం.... "చాకిరీ'' వంట చెయ్యటం, భర్తకింత పెట్టటం చాకిరీనా? మరి ఉద్యోగం చెయ్యటం. భార్యాబిడ్డలని పోషించటం చాకిరీకాదా? యీ చాకిరీ తేలికా, ఆ చాకిరీ తేలికా? అయినా, అంతా సంపాదించేవాళ్ళే అయితే వండేవాళ్లు, యింటిని దిద్దుకునేవాళ్ళు ఎవరు? అయినా, ఒక కుటుంబంలో నలుగురూ నాలుగు పనులు చేసుకోవాలిగానీ అన్నీఒకరే చేయడం సమంజసమా?

చూడురాధా! నామాట నెమ్మదిగా విని, అర్థంచేసుకోవటానికి ప్రయత్నించు.

ఒక సంసారం నడవాలంటే భార్యో, భర్తో ఎవరో ఒకరు తేవాలి. ఒకరు వండాలి. తేవటం తేలికా? వండిపెట్టడం తెలికా? నువ్వేచెప్పు, ఆరెండు చేస్తున్నావుగానువ్వు.

పురుషుడు మానసికంగా, దైహికంగాకూడా స్త్రీ కంటె బలవంతుడు. ఇంట్లోకూర్చుని తెచ్చినదాన్ని వండి పెట్టటం కంటే, బయటకువెళ్ళి ఏదో విధంగా సంపాదించుకురావటం కష్టం కదా! కష్టమయినపనిని బలవంతుడు చేయుటం అవసరమూ, సమంజసమూ

కదా! ఆఫీసులో ఫైల్సుతోనూ, దారిలో బస్సు కోసం "క్యూ"లోనూ కుస్తీపట్టటం ఎంత కష్టమో నీకూ అనుభవైకవేద్యమే! ఇక అబల వయిన నువ్వు మన సంసారం నడవటానికి సంపాదించి తేవటం సమంజసమా, లేక ఉద్యోగం మాని, హాయిగా యింట్లో వండి పెట్టి, యిల్లు దిద్దుకుంటూ గడపటం క్షేమమా? ఇక, సంపాదించే మొగుడిది "చాకిరీ"యో, వండిపెట్టే భార్యది 'చాకిరీ' యో నువ్వే తేల్చుకో!

నేనే తెచ్చి, నేనే వండిపెడితే, నువ్వు తింటూ కూర్చుండటం న్యాయ విరుద్ధం! మనసంసారంపై నువ్వన్నట్లు యిద్దరమూ సమానహక్కులే కాదు, సమాన బాధ్యతలుకూడా కలిగి వున్నాం! అలాటప్పుడు నేను సంపాదించి తేవటం, నీవు వండి పెట్టటం నేరమూకాదు, అన్యాయమూకాదు, చాకిరీ అంతకంటేకాదు.

ఇలాటి అర్థంపర్థంలేని ఆవేశంతో, అనర్థాలపేరుతో మిమ్మల్ని మీరే అర్థంచేసుకోలేక, మమ్మల్ని అపార్థం చేసుకుంటూ ప్రవర్తిస్తుంటే మీ స్త్రీజాతి ఎప్పుడు ముందుకు వస్తుంది?'

ఆవేశంగా అన్నాడు రామం.

అతడిమాటల్లోని నిజానిజాలు ఆలోచిస్తూ మౌనంగా లేచి పోయింది రాధిక.

• • •

"ఇది చూశారా?...." పేపర్ చేత పట్టుకువస్తూ అంది రాధిక.

"ఏమిటిది?"

"యీ పెళ్ళి ఫొటో!.... యాభయ్యేళ్ళముసలాడికి. పద్దెనిమిదేళ్ళ పడుచుతో పెళ్ళి!...."

"ఓహో" తేలిగ్గా కొట్టిపారేసినట్టు అని, తన పనిలో మునిగిపోబోయాడు రామం. కుతకుత ఉడికిపోయింది రాధిక.

"ఊహుఁ.... అంత తేలిగ్గా వుందా మీకీవిషయం! మరో ఏడెనిమిదేళ్ళలో యీ పేపర్లోనే చూస్తాం యీముసలాడి చావుని! ఏమిటప్పుడా యువతికిదారి? ఏమిటీ అన్యాయం? కాటికికాళ్ళుచాపుకు కూర్చున్న యీ ముసలాడికి పడుచుతో పెళ్ళి కావలసివచ్చిందా? మీమగాళ్ళందరికీ వున్నరోగం కాదూయిది? ఏమిటీ ఆడాళ్ళహక్కులు? యాభయ్యేళ్ళ ఆడదాన్ని రెండోపెళ్ళిచేసుకునే మగాడెవరన్నా వున్నాడా? రేపా ముసలి పీనుగు చావగానే ముప్ఫయ్యేళ్ళదీ ముండమోసి- కూర్చోవాలి. ఛీ ...ఛీ మీ మగాళ్ళనేమనాలి?"

"రాధికా....ఏమిటీధోరణి? మగాళ్లు మగాళ్ళంటూ జాతి భేదాలు సృష్టించి మాట్లాడతావేం? పోనీ, ఆ యువతిని చేసుకోమను రెండోపెళ్ళి! చట్టసమ్మతమేగా!" హాస్యంగా అన్నాడు రామం.
ఉడికిపోతూ అంది రాధిక: "చాల్లెండి రెండో పెళ్ళి స్త్రీలని చేసుకోనేసాహసం

కూడా ఏడ్చింది మీ మగాళ్ళలో!....అది లేకనేగా యీ తిప్పలన్నీ! అసలుమీకు బుద్ధిలేదు. లేకుంటే ఏమిటిది?

మగవాడు వందమంది ముండలతో కులుకుతుంటే, ఆడది గుండుచేసుకొని మూల కూర్చోవాలా? ఇది న్యాయమా? ఏం తక్కువయిందని మా స్త్రీజాతి మీ అన్యాయాలకి తలొగ్గాలి? ఆదినుండీ ఆడదాన్ని యీస్థితికియీడ్చిన మీమగాళ్ళనేం చేస్తే పాపముంది?...."

"అర్థంలేని ఆవేశంతో మాట్లాడకురాధా...." మధ్యలో అడ్డుకొంటూ అన్నాడు రామం: "ఆ యువతికీ పెళ్ళవుతోందీ అంటే అందుకు సవాలక్ష కారణాలు సాలెగూడులా అల్లుకు వుంటాయి. ఆ వివాహానికి ముఖ్యంగా దోహదంచేసేదీ మీ ఆడవాళ్ళే! ఆ పిల్ల అసలీపెళ్ళికెందుకొప్పుకోవాలి? ఎదురు తిరిగితే ఏంచెయ్యగలరు ఎవరు మాత్రం? ఎదురుతిరగలేని అజ్ఞానం, దుస్థితి, ఆమెకెందుకు కలిగుంటాయో వూహించుకోలేవా? నిరక్షరాస్యతవల్లనే అయుండాలి. ఆ పిల్లే చదువుకున్న దయితే, యిలాటిపెళ్ళి నిర్ణయింపబడగానే, ఎవడితోనోలేచిపోతుంది!

ఆడవాళ్ళు యధేచ్ఛగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలూవున్న యీ రోజుల్లోకూడా "స్త్రీవిద్య" కుంటుపడటానికి కారకులెవరు? "ఇరుగమ్మలూ_ పొరుగమ్మలూ" అయిన మీ ఆడవాళ్ళుకారూ? మూల, తిని కూర్చోలేక, యువతరంవారి ఆశయాలకు అడ్డొస్తున్న ముసలమ్మలుకారూ, వీళ్ళంతా "స్త్రీలు" కారా? ఆడవాళ్ళందరూ కలిసి అభ్యుదయం సాధించగలరుగానీ, ఇలా తలోవైపుకూ లాగితే సమస్యలెలా తీరతాయ్?

ఇక, మగాడు "ముండల్తో" కులుకుతుంటే, ఆడది గుండుచేసుకు మూలకూర్చుంటోందని మాట్లాడావు. పిచ్చిరాధీ! మగాడు రెండుపెళ్ళిళ్ళు చేసుకోవటం చట్టరీత్యా నేరంకాదూ? వందమంది ముండల్తో కులుకుతున్నాడన్నావ్, మరి ఆ వందమందీ ఎవరు? స్త్రీలుకారా? ఆలాటిమగాడు కులికినా, తన సర్వస్వం దోచిపెడుతున్నాడు. కానీ, ఆ వ్యభిచారిణులో? అతణ్ణి దోచుకోవటమేకాక, అతడి సంసారాన్ని....తన తోటిస్త్రీల కాపురాల్ని కూలద్రోస్తున్నారు. మరి వాళ్ళు వందమంది మగవాళ్ళతో కులకటమే కాదు, వేలమంది స్త్రీలను కొల్లగొడుతున్నారే! ఆ "వేశ్యా రత్నాలు" మీ "స్త్రీజాతిలో చేరరా? వాళ్ళగురించి మాట్లాడవేం?

చట్టబద్ధంకాని విషయాలపై మాట్లాడటంలో అర్థంలేదు రాధా!....

ఏమీ మాట్లాడకుండా వింటోంది రాధిక_ క్షణం వూపిరి పీల్చి శాంతంగా తిరిగి ప్రారంభించాడు రామం:

"నువ్వన్నదాంట్లో నిజముంది. రైటే. ఈ ముసలాడి భార్యగా మారటం ఆ యువతి దురదృష్టమే. ఈ అన్యాయాన్ని అరికట్టవల్సిన

బాధ్యత మనందరిమీదావుంది. కానీ, యిలాటి వివాహాలకి ముఖ్యమయిన కారణాల్లో ఒకటి "వరకట్నం? ఈ దురాచారం నశించాలంటే యువకుల్లో విజ్ఞానం పెంపొందాలి, నిజమే. కానీ, మానవుడు ఆశాజీవికదా. వెదకబోయినతీగె కాలికి తగిలినట్లు, ఎదురౌతున్న వేల రూపాయల్ని "ఆదర్శాలకు బలి యివ్వటం" యీనాడు సామాన్య మానవుడు చేయగలిగిన పనేనా? ఇక కబుర్లలో తప్ప. వాస్తవంలో ఆచరణీయం కానేరదు. కనుక, ఈ దురాచారానికి బలియౌతున్న మీ యువతీమణులే దీనికి స్వస్తివాక్యం పలకాలి. పలకగలిగినవారు కూడా మీరే. మీరంతా కంకణం కట్టి, "కట్నం పుచ్చుకొనేవాడు" మాకొద్దని కంకణం కడితే, మగవారేం చేయగలరు? నువ్వే చెప్పు. మీలో చీలికలే లేకుండా అంతా ఒక త్రాటిమీద నడిస్తే, యీ ధ్యేయాన్ని సాధించటం అంత కష్టమా "ఆడదిలేని జీవితం" వెన్నెల లేని రాత్రి వంటిది కాదా మగవాడికి? వివాహం చేసుకోనిదే ఆగలేని మగవాడు తప్పక కట్నాల్ని విసర్జిస్తాడు. రెండు చేతులూకలిస్తేనే చప్పట్లు కదా. యిచ్చేవాళ్ళు యివ్వటం మాని వేస్తే, పుచ్చుకొనేవాళ్ళు ఎలా తీసుకుంటారు? ఆడపిల్లల్ని కన్నవారెలాగూ యిలాటి ప్రతిజ్ఞలు పూనలేరు. తమ బిడ్డల సుఖాన్ని యీ ఉద్యమానికి బలిచేయలేక.....కానీ, ఆ బిడ్డలే యిందుకు ముందుకువస్తే, ఆపగలిగేవారెవరు?

కాబట్టి ఈ ముసలాడి పెళ్ళికి పురుషులది తప్పేనని నే ఒప్పుకొంటాను, కాని స్త్రీలదిమాత్రం బాధ్యత లేదని నువ్వు చెప్పగలవా?....


ఏం రాధీ. మాట్లాడవేం? నా అభిప్రాయాలు నీకు నచ్చలేదా?" సూటిగా చూస్తూ అడిగాడు రామం.

విశాల నేత్రాలతో చూస్తూండిపోయిన రాధిక బొమ్మ కదిలినట్లు కదిలింది:

"నిజమేనండి. ఇంత విమర్శనాత్మక దృష్టితో ఆలోచించలేదునేను. మీరన్నమాట నిజమే."

"అవకాశం. అవసరం వచ్చాయి కాబట్టి చెబుతున్నాను. ఈ వొక్క విషయమే కాదు, ఇంకా చాలా విషయాల్లో కూడా. నువ్వేమిటి మీ ఆడాళ్ళంతా....మమ్మల్ని అపార్థం చేసుకుంటున్నారు. అందువల్లే ఎన్నో వాదాలు, పంతాలు రేగాయి. ఉదాహరణకి.

ఆర్థిక స్వాతంత్ర్యమని వాపోతూ వుద్యోగంలో చేరావు నువ్వు. ఏం వొరిగింది దానివల్ల నీకు? నీ జీతం రాళ్ళు లేకపోవటంవల్ల మన సంసారానికేమైనా లోటా? యింటిపని, ఆఫీసుపని రెంటిలోనూ సతమతమైపోతూ, చిక్కి సగమై, స్త్రీ సహజమైన సౌకుమార్యాన్ని సైతం



కోల్పోతూ, ఈ వుద్యోగం చెయ్య వలంటే చెప్పలేనంత కోపం నీకు. ఒక్కసారి అద్దంలో చూసుకో నీ స్వరూపాన్ని!

ఇవన్నీ కాకపోయినా, ఏదో ఆదర్శం కోసం యీ వుద్యోగంలో చేరావు నువ్వు. కాని, ఎన్నో అవసరాలతో కుటుంబ పోషణార్థం వుద్యోగానికై వెదకుతూ, నిరుద్యోగిగా అలమటించే ఒక సాటి మానవుని కడుపు కొట్టి, నీ శుష్క ఆదర్శాలని తీర్చుకొంటున్న విషయం గుర్తించటం లేదు. కాదంటావా? నీ ఆదర్శాలకి బలియై, భార్యా బిడ్డలకు తిండి పెట్టలేక, రోడ్లమ్మట తిరుగుతున్న ఆ మానవుని ఉసురూ, ఆ కుటుంబపు కడుపుమంటా నీకు తగలవా! వాటి వేడిలో నీ వాడి ఆదర్శాలు ఏనాటికయినా కరగకపోవు! ఆ అన్యాయం నీకిష్టమయ్యే చేస్తున్నావా? ఇదిన్యాయమా?

ఉద్యోగం చెయ్యనంత మాత్రాన నీ వ్యక్తిత్వానికేమి భంగం రాదు రాదా?.... కానీ ఇలా సాటివాని కూడు గొట్టటంవల్ల నీ మానవత్వమే పతనమై పోతుందన్న విషయం తెల్సుకో.

ఇక, వంట చెయ్యటం వల్ల భర్తకి సేవచేసే పాదదాసిగా నిన్ను నువ్వు వూహించుకోనక్కర్లేదు. భర్తకి పిల్లలకి వండి పెట్టినంత మాత్రాన నీ వ్యక్తిత్వమూ, అహమూ దెబ్బ తినేట్లయితే రేయింబగళ్ళు గొడ్డు చాకిరీ చేసి సంసారాన్ని నడిపే నా కసలు వ్యక్తిత్వముంటుందా? నేను "నౌకరు"గానే పరిగణింపబడనక్కర్లేదా?

మరొక వాదం కూడా యీనాడు

అభ్యుదయాన్ని ఆశిస్తున్నామనే స్త్రీలో కంలో చెలరేగింది. అది సీదాకా రాక పోవటం ఆశ్చర్యం! భర్త భార్యని నువ్వు అంటున్నాడు గనుక, భార్య భర్తని కూడా 'నువ్వు' అనే సంభో దించాలని! ఇందులో ఎవరికీ ఏ నష్టమూ లేదు! నువ్వు నన్ను ఏకవచనంతో సంభోదించావా, బహు వచనంతో సంభోదించావా అన్నది కాదు ముఖ్యం! నీ దృష్టిలో నా నాకెంత విలువ వున్నదీ, నువ్వు నన్నెంత గౌరవిస్తున్నావూ, ఆదరిస్తు న్నావూ అన్నది! నువ్వు నన్నెలా పిలిచినా నాకిష్టమేగానీ, 'మీరు' అనటం వల్ల నీ కొచ్చే పరువు భంగమూ, నష్టమూ ఏమిటో చెప్పగలవా? పోనీ, నిన్ను కూడా బహువచనంలో పూన్నించమంటే, నేను సిద్ధమే...."

"చాల్లే ఆపండి! .. "మధ్యలోనే అడ్డు తగిలింది రాధిక, "ఆ వాదనకి నా దృష్టిలో అసలు విలువేలేదు. .... ఇక, మీ వాదం నాకు చాలా నచ్చింది కూడా. ఇన్నాళ్ళూ, ఇంత మూర్ఖంగా ఆదర్శాలూ - అభ్యుదయాలూ అంటూ అర్థంలేని ఆలోచనలతో ప్రవర్తిస్తున్న నాకళ్ళు యివాళ తెరుచుకున్నాయి. మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నా. మీ సలహాలకి థేంక్స్."

కృతజ్ఞతాభావం నిండిన కళ్ళతో చూస్తూ అంది రాధిక.

● ● ●

"ఏం రాధీ! ఇంకా రెడీ కాలేదేం? ఆఫీస్ టైం కావట్లేదూ?... ఇవాళ శెలవుగానీ పెట్టావా ఏమిటి?" టైమ యినా, తయారవ్వని రాధికని చూస్తూ ఆశ్చర్యంగా అన్నాడు రామం.

"అవును. శెలవే పెట్టాను ...పెర్మ నెంటుగా" చిరునవ్వుతో అందిరాధిక.

"ఆ? ! ఏమిటీ! అంటే... రిజైని చ్చావా? మొన్నటి నామాటలకేనా?.... తొందరపడ్డావేమో రాధీ! ... అయినా, నే నూరికే నా అభిప్రాయాలు చెప్పాను గానీ, నిన్ను రిజైనిమ్మ న్నానా?" బాధగా అన్నాడురామం.

"అదేం లేదు. మీ మాటలకోసం నేనేం రాజీనామా యివ్వలేదు. ఇక నుంచీ నా నిర్ణయాలూ, ఆశయాలూ కొన్నిమార్చు కొంటున్నాను.

మీరన్నట్లు, ఎవరో ఒక నిరుపేద నిరుద్యోగికి నాసీటు అప్పగించేస్తున్నా! అయితే, యీ పుణ్యంలో మటుకు మీకు వాటా యివ్వనండోయ్. "నవ్వు తూనే అంది రాధిక.

"సరేలే! ఆ ఉద్యోగం నిరుపేదకి ఉపాధే కానుందో, రికమెండేషన్‌కి బలేఅవుతుందో, ఎవరుచెప్పగలరు?....

సరే, ఆఫీసుకి టయిమయింది. వస్తా- సాయంత్రం నీతో మరో అర్జంటు పనుంది కూడా!" హుషా రుగా బయటకు నడిచాడు రామం,

అంతులేని సంతృప్తితో నడుం చుట్టూ కొంగు దోపుకుని, వంట ఇంటి వైపు నడిచింది, గృహిణిగా మారిన ఉద్యోగినీ, అబలగానే వుండిపోదల్చు కున్న సబలా అయిన రాధిక!

□□□

"శారదా! ఇలారా! వచ్చావా, ఆ తిరుపతి సంబంధం వాళ్ళు జాబు రాశారు. చిక్కడపల్లిలో వాళ్ళ చుట్టాలెవరికో పెళ్ళట. రేపక్కడికు వచ్చి ఎల్లుండి సాయంత్రం ఈ వేంకటేశ్వర్లు తల్లి తండ్రి వస్తారట, మనింటికి. వాళ్ళకు మన అమ్మాయి నచ్చి దేవుని దయవల్ల ఈ సంబంధం స్థిరపడితే అమ్మాయి సుఖపడుతుంది. మనకూ తృప్తిగా వుంటుంది. అంతా ఆ ఏడు కొండలవాడి దయ.

అవిసరే. ఎల్లుండికి టిఫిన్లు ఏమైనా చేస్తావా? బజారునుంచి ఏమైనా తెప్పేదా?

అన్నట్టు మన లక్ష్మి ఏదీ? దానితో ఇప్పుడే అనకు. అలిగి కూర్చుంటుంది. ఏం? అలా వున్నావే? ఒంట్లో బాగాలేదా? కాస్సేపు కూర్చో. దడాలున చెప్పాను, కొంచం నిదానించాల్సింది." 'అమ్మారాధా! అమ్మకు గ్లాసుతో మంచినీళ్ళు తీసుకురా?

"అబ్బా! ఏం ఫకండీ అంతకంగారు? నాకేంలేదు. ఏదో మీరీ వార్త చెప్పేటికి కొంచం దడగా వుణ్ణింది. మన కిప్పటి దాకా ఇలాటి అనుభవాలేమి లేవుకదా! "సెలవులే కదా నాదగ్గర కొన్నాళ్ళుందువుగాని. వదిన ఇంట్లోనే వుంటుంది కదా! రా అమ్మా!" అని రాస్తే మా అమ్మ ఇంపాంలేదు. ఇంట్లో పెద్దవాళ్ళు ఎగయాడేరు. మనకా అనుభవం లేదు. ఏమి మాట్లాడాలో? ఎలా మర్యాద చెయ్యాలో. కానీండి జరుగవలసినవన్నీ జరుగుతుంటాయి. మనకోసం ఆ తాయా! ఇంక లేవండి. భోజనం వేళ అయింది" అన్నానే కాని ఆదడ తగ్గలేదు.

అలాగే పిల్లలకు శ్రీవారికి భోజనాలు పెట్టి, ఏదో శాస్త్రానికి నేనూ ఎంగిలిపడి లేచివచ్చాను. ఎండలు మండిపోతున్నాయి. ఫాన్ క్రింద

అమ్మబ్రతేరి

యజ్ఞమూర్తి శ్యామల

అప్పుడే పిల్లలు నాకోసం మంచం వాల్చిపెట్టారు, వాళ్ళనాన్నగారు ఆఫీసు రూమ్‌లో టేబుల్ ఫాన్ వేసుకొని పడకకుర్చీలో నడుంవాల్చినట్టున్నారు. పడుకుని కళ్ళు మూసుకొన్నానే కాని స్థిమితం చిక్కలేదు. నా కూతురికి అప్పుడే పెళ్ళిచూపులు. నా చిన్నతనమంతా మొన్నమొన్న జరిగినట్లుంది.

అందంతా సినిమారీలులా గిర్రున తిరుగుతోంది.

* * *

అప్పుడు నాకు ఊహ తెలిసీ తెలియని వయసు. తొమ్మిదో ఏడు వచ్చింది. ఒకరోజు ప్రొద్దున్న లేచేసరికి మా అమ్మ "నీకు చెల్లి పుట్టిందే అమ్మలూ" అంది. రాత్రిలేదు. ఇప్పుడెలా వచ్చింది? అనుకుంటూ వింతగా చూచాను చెల్లిని. ఇంట్లో పెద్దవాళ్ళెవరూ లేరు. నాన్న పొయ్యి అంటించి ఇస్తే ఎలాగో అన్నం, వేపుడుకూర అమ్మ చెప్తుంటే చేశాను. అన్నయ్య నాన్న అన్నం తిని స్కూలుకు వెళ్ళిపోయారు.

* * *

చెల్లి ఏడాది పిల్లయింది. నేను ఆడుకోను పోతానమ్మా అంటే "చెల్లిని చంకపెట్టుకొని పోమ్మా. నాకింకా పని కాలేదు." అనేది అమ్మ. సరేనని చెల్లి నెత్తుకొని వెళ్ళి అందరు ఆడుకొంటూంటే చూస్తూ నిల్చునేదాన్ని. ఆడుకునేందుకు వీలులేదుగా.

ఇట్లా ఇంకొక ఏడాది గడిచింది. నాన్నకు వళ్ళు బాగాలేదు. మేముండేది పల్లెటూరు, హైస్కూలువుంది గాని ఆస్పత్రిలేదు. నాన్న ఇంజక్షన్లకు రోజు మార్చిరోజు ప్రక్కఊరికి ప్రొద్దున్నే వెళ్ళేవారు. అందుకని అమ్మ రోజు ఇడ్లీలు పెట్టేది. మేము అప్పుడుండే ఇంట్లో రుబ్బురోలులేదు. అందుకని "పక్కింటికిపోయి కాస్త మినప పప్పు రుబ్బుకురామ్మా!" అనేది అమ్మ. ఆమెకు ఇంటిపన్లతోనే సరిపోయేది. సరేనని పోయి రోజు రుబ్బుకు వచ్చేదాన్ని. ఆ యింటి వారమ్మాయి నా ఈడుదే స్కూలులో ఫస్టుఫారం చదువుతుండేది. ఆ అమ్మాయిని చూచినప్పుడల్లా నేను చదువుకోలేదే అని బాధపడేదాన్ని.

* * *


ఆ వేసవి కాలంలో మా నాన్నే నాకు కావలసిన ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, చరిత్ర అన్నీ నేర్పి స్కూలులో పరీక్ష వ్రాయించారు. తర్వాత సెకండు ఫారంలో చేర్చారు. ఆ పక్కయింటి అమ్మాయి నేను అప్పుడు ఒకటే క్లాసు. ఇద్దరం ప్రాణస్నేహితుల మయ్యాము. క్లాసులో నేను ఫస్టు, ఆమె సెకండు.

థర్డ్ ఫారం చదువుతుండగా నాకు మళ్ళీ ఒక చెల్లాయి పుట్టింది. నేను ఆ పదిరోజులూ స్కూలుకు సెలవు పెట్టి ఇంట్లో పని చూసుకుంటూండే దాన్ని. అప్పుడే నాన్న, స్కూలులో హిందీ పరీక్షకు చాలమంది కట్టారని ఇంకిద్దరు వుంటే ఆ స్కూలుకే సెంటరు వస్తుందని నన్ను అన్నయ్యను కట్టమన్నారు. కట్టిన వాళ్ళంతా మాష్టర్లు, పెద్దపిల్లలు. నాకు భయంగా వుండేది. అందరు "మీ అమ్మాయి చురుకైనది. ఆమెచేత కట్టించమన్నార"ని నాన్న కట్టించారు. సరే పరీక్షలు వచ్చాయి. బాగానే వ్రాశాను. ఫస్టుక్లాసే వచ్చింది,

మా యిద్దరికీ.

♦ ♦ ♦

ఇంకో మూడేళ్ళలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకూడా స్టేట్‌తో సెకండ్‌గా పాసయ్యాను. మా నాన్న, అంత వున్న వారు కారు. స్కూలులో తెలుగు పండిట్. తిండికి బట్టకు లోపం లేకుండా జరిగిపొయ్యేది. మా అన్నయ్యను ఆ ముందుఏడే పొరుగూరిలో కాలేజిలో



చేర్చారు. జీతం, పుస్తకాలు, హోటలు భోజనం, రూమ్‌అద్దె ఇవన్నీ శక్తికి మించినవే అయినా కష్టపడి చదివిస్తున్నారు. అన్నయ్యను. ఇక నా చదువెలా సాగుతుంది. అన్నీ చూస్తూ ఎలా అడగను?

ఇంట్లోనే నాకు సంస్కృతము, జ్యోతిషము, నేర్పేవారు మా నాన్న. ఆయనకు సంగీత మంటే తగనిపిచ్చి. కాని దురదృష్ట వశాత్తు నాకు అది మటుకు ఆయన కోరినట్లు రాలేదు. తృప్తిలేక సంగీతం చెప్పడం ముగించుకొన్నారు. స్కూలు లైబ్రరీ నుంచి మంచి ఇంగ్లీషు నవలలు తెచ్చిఇచ్చి చదివి వినిపించ మనేవారు. మానాన్న స్వయంకృషితోనే ఇంగ్లీషు బాగా నేర్చుకొన్నారు. పిల్లల పరీక్ష పేపర్లు దిద్దడంలో మా నాన్నకు సహాయపడే దాన్ని.

• • •

ఇలా వుండగా నాన్న ఆరోగ్యం దెబ్బతింది డాక్టర్లు ఆరు. లలే గడువు వుందన్నారు. నాన్నకు నేనంటే ప్రాణం. మా అమ్మకు చెప్తే దిగులు పడుతుందని ఆమెకు తన వంటిని

మా చిన్నాన్న చేతులు మీగా దు నేమా పెళ్ళి జరిగింది. పెళ్ళికి ముందు "అమ్మా! నేను వెళ్ళిపోతే అన్నయ్య ఒక్కడే మీకు ఆధారం. ఎలాగడుస్తుంది. నాకిప్పుడు పెళ్ళివద్దు" అనిఅంటే "అమ్మలూ నీకు తెలియదు. ఎదిగినపిల్లవు. ఇవి మీనాన్నగారు కోరినట్లే అన్ని విధాల మంచి సంబంధం. ఇదితప్పితే మళ్ళీ కుదరదు. మా సంగతి ఎలాగైనా జరుగుతుంది. నువ్విప్పుడేమీ పేచీ పెట్టకు సుమా!" అని ఖండితంగా చెప్పి, నాన్న ప్రావిడెంటు ఫండు డబ్బు తెప్పించి వివాహ ఖర్చులకు గాను చినాన్నకిచ్చింది.

నన్ను అత్తగారింటికి పంపుతూ చిన్నాన్న "అమ్మా! నీవెంతో అదృష్టవంతురాలివి. వేలకొలది కట్నమిస్తామన్న సంబంధాలే వద్దని అల్లుడు నిన్ను చేపట్టాడు. అటువంటి గుణవంతుని పొందగానే సరికాదు. అతనిది సుతిమెత్తని మనసు. అతనినినొప్పించకుండా నీ సంసారం స్వర్గతుల్యం చేసుకునే బాధ్యత నీదేసుమా!'' అని హెచ్చరించారు.

• • •

పెళ్ళయిన నెలరోజులకే నాకు జబ్బుచేస్తే శ్రీవారు పడిన బాధ ఇంతా అంతాకాదు. కొంచం కోలుకునే సరికి వేవిళ్లు. "ఈ వేవిళ్ళలో నువ్వు ఉద్యోగం చేయలే''వంటూ తనే నాతరపున రాజీనామా ఇచ్చేసారు. సంసారం, బరువు, బాధ్యత తెలిసే లోగానే ఆరేళ్ళు గడిచి పోయాయి. నలుగురు ఆడపిల్లలు. ఏటేటా కాన్పులతో విసుగు పుట్టింది. కాని అప్పటికే మళ్ళీ ఆరో నెల. నాపురిటికనిఅమ్మ వచ్చింది. కాని నెలముందే కాలువిరిగిమంచం పట్టింది. ఇంటి నిండుకు చుట్టాలు. చేయించుకునేవారేగాని ఇటుపుల్ల అటు పెట్టేవారు కాదు.

పనిచేయలేక నేను, నాఅవస్థ చూడలేక శ్రీవారు, అమ్మ విలవిలలాడాము. కాలం ఆగుతుందా. కొడుకు పుట్టడం, బాలసారె, నామకరణం అన్నీ జరిగాయి. వాడు పుట్టిన వేళా విశేషం ఒక్కొక్కటి కలిసివచ్చాయి. ఇది ఇలావుండగా ఏడాదికే మళ్ళీ ఆడపిల్ల పుట్టడంతో ఇంక పిల్లలు చాలురా. ఇప్పటికే ఆలస్యమైంది అనుకున్నాము. నెల బాలింతప్పుడే బాబుకు జబ్బుచేసి ఆస్పత్రిలో వాడితో, ఇంటిలోపాపతో సతమత మయ్యాము. అన్నీ సర్దుకున్నాయి.

• • •

అది నాకు ఇరవైఆరో సంవత్సరం. నాకు కొన్ని నమ్మకాలున్నాయి. వాని ప్రకారం ఆ సంవత్సరం నాకు ఏదో జరుగుతుందని మనసులో ఒకటే దిగులు భయంగా ఉండేది. శుభమో, అశుభమో తెలియదు కాని నా జీవితంలో ముద్రపడే సంఘటన జరుగుతుందని తెలుసు. కాని నాఆరోగ్యమే సరిలేనందున ఏదైనా పెద్ద జబ్బు చేయవచ్చుని అనుకున్నాను. మన

మనుకున్నవి జరిగితే మనం ఇలా వుంటామా? ఉన్నట్టుండి జబ్బుచేసి మా చిన్నపాపఏడాది కాలం చేసింది. పాప పుట్టింది మొదలు ఏడ్చేటప్పుడైనా "అమ్మా" అని అనలేదు. ఏదో ఋణం వుండి ఆ ఏడాది మా యింట పెరిగిందంతే.

ఆ సంఘటనతో నాకు పిచ్చి ఎక్కినట్లయింది. ఏమి మాట్లాడుతున్నానో, ఏమి చేస్తున్నానో తెలియని స్థితి వచ్చింది. ఆరోగ్యం బాగా దెబ్బతింది. ఏమాత్రం మనస్సు కదిలినా దడ, గుండెనొప్పి వస్తూంది. దేనినీ బొత్తిగా తట్టుకోలేకుండా వున్నాను. ఎన్నిమందులో ఇప్పించారు. నాకొలకు తన బాధంతా దిగమ్రింగుకునేవారు, శ్రీవారు. రాను రాను ఏవిషయంఅన్నా ఆసక్తి పోయింది. దినచర్య మాత్రం చేతి అలవాటున చేసుక పోతున్నాను. ఎప్పుడూ అర్థం లేని ఆలోచనలు. రాత్రిళ్ళుకూడా వదలవు. వీటితో తలవెంట్రుకలుకూడ రాలిపోయాయి. ఇలా కాదని పిల్లలకు చదువు చెప్పేదో, ఏదో ఒక పని కల్పించుకుంటున్నాను. కాని ఈ కాన్పులతో శక్తంతా హరించుకొని పోయింది. ఏం చేయగలను. ఏదీ సాధ్యం కాకుండా వుంది. మా అమ్మ అంటూ వుంటుంది "అల్లుడు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు కాబట్టి నువ్వు ఇంత మాత్రంగానైనా వున్నావని."

• • •


పిల్లలు చూస్తుండగానే ఎదిగిపోతున్నారు. అప్పుడే పెద్దమ్మాయి లక్ష్మికి పధ్నాలుగేళ్ళు. హెచ్. ఎస్. సి. పరీక్ష అయింది. రెండో పిల్ల రాధ ఈ సంవత్సరం 10 వ తరగతిపరీక్ష ఇచ్చింది. అనుకోకుండా ఇదో సంబంధం తెలియటం, వాళ్ళు చుట్టాలింట్లో పెళ్ళికి వస్తూ ఇక్కడికి వస్తామనటం. జరిగాయి. వాళ్ళు ఎలావుంటారో? వారి పద్ధతులేమిటో? మన లక్ష్మి వాళ్ళలో కలియగలదా?

"అమ్మా! అమ్మా! అమ్మమ్మ వచ్చింది. నిద్రపోతున్నావా?" అంటూ వాణి తల్లి గదిపేటికి ఈ లోకంలో పడ్డాను. "అబ్బ ఎండ [illegible]లింది. పైమెంతెందే వాణీ? అమ్మమ్మఇప్పుడు రావటమేమిటే?" అంటూండగానే రిక్షావాడికి డబ్బులిచ్చి సామాను లెక్క చూచుకొని అమ్మ లోపలికివచ్చింది.

"అమ్మమ్మకోసం స్పెషలు రైలు వేసుంటారే ఈ వేళప్పుడు." అంటూ నవ్వుకుంటున్నారు పిల్లలు. "ఊరుకోండెహే. మొదలుపెట్టారూ అప్పుడే. కాజీపేటదగ్గిర అరుగంటలు పడేశాదే రైలుని. అందుకే ఇంతలేటయింది. ఏం అమ్మలూ! పడుకున్నావు?" అంది మంచంమీద నా ప్రక్కనేకూర్చుంటూ.

"అమ్మకు చూడవే, ఎంత సంతోషమో, వాళ్ళమ్మ వచ్చిందని." అని పెద్దపిల్లలిద్దరు నవ్వుకుంటున్నారు.

"మీ అమ్మకు కాదే నాకు సంతోషంనిజంగా." అంటూ శ్రీవారు ప్రవేశించారు రంగంలోకి. "జాబురాస్తే



స్టేషనుకి చ్చేవాం కదండీ ప్రయాణం సుఖంగా జరిగిందా?" అంటూ కుశల ప్రశ్నలఅనంతరం మధ్యాహ్నం విశేషాలు కూడ చెప్పాడు. "ఈసంగతి విన్నప్పటినుండి మీ అమ్మాయి లో మూడువంతులు చలనం స్తంభించి పోయిందంటే నమ్మండి మిమ్మల్ని చూచినతర్వాత నా దిగులు సగం తీరింది. మీ అమ్మాయిని మామూలు ఉషారులో వుంచే బాధ్యత మీదే."

"అమ్మాయ్, లక్ష్మీ! అమ్మమ్మకు అమ్మకు కాఫీలు తీసుకురా!" అన్నారు గుక్క తిప్పుకోకుండా.

"అప్పుడే కాఫీలయ్యాయా? ఏదో ధ్యాసలోపడి అలాగే వుండిపోయాను. ప్రొద్దు గమనించనేలేదు"

"నీ పడకచూచి మధ్యాహ్నమే నేను పిల్లలు హడలిపోయాము. అందుకనే పిల్లలు నిన్న లేపకు నాకు కాఫీ చేసిచ్చే" అనగానే, అమ్మ నవ్వుతూ "ఎవరికిమటుకు ఎందుకు భయం. జరుగవలసిన వన్నీ జరిగి పోతుంటాయి మీరు పసివాళ్ళు అందుకే కంగారు. చిన్నప్పుడే పెళ్ళికావడం, వెంటనే తొలుచూలు ఆడపిల్ల కావడంతో పిల్లపెళ్ళి అనుకోవడం గాని మీకు వయసేదీ? నిండా ముప్పయి రాలేదు సరేలే అమ్మలూ కాళ్ళుకడుక్కుని వస్తాను." అంటూ లేచి లోపలికి వెళ్ళింది.

"శారదా! ఏదీ ఈ సంతోష సమయంలో ఒక్కటి ప్లీజ్"

"చాల్లెండి. చిలిపితనం మాత్రం పోలేదు ఇంకా పసివాళ్ళలా ఇంట్లో పిల్లలున్నారు అంటూ లేవబోతే భుజాలు పట్టుక కూలేసారు ●□●

ఆకలి శిఖరాలు

2

ఆరోజు నుంచీ నేను దాదాపు యింతాయన కంట పడకుండా తప్పించుకొని తిరుగుతున్నానని చెప్పవచ్చు. చాలారోజుల క్రితం. ఒకసారి, కాలేజిలో, చదువుతుండగా, ఒక స్నేహితుడిని విపత్కర పరిస్థితిలో నుంచి తప్పించడం కోసం ప్రిన్సిపాల్‌గారి ముందు తప్పనిసరిగా అబద్ధంచెప్పాల్సి వచ్చింది. ఆరోజు నేను అబద్ధం ఆడి వుండక పోయినట్లయితే-అతను కాలేజి నుంచి డిబార్ చేయబడి వుండేవాడు. ఆ స్నేహితుడి దగ్గర నేను అడపా దడపా కొస్త డబ్బు సహాయం తీసుకున్నాను. ఆ చేసిన సహాయాన్ని ఎరగా తీసుకుని, అతను నాలోని మంచితనానికి గాలం వేసాడు. తీరా తనపని పూర్తి అయిన తర్వాత, తన కోసం నేనలా అబద్ధం ఆడడం నా విధి అన్నట్టు మాట్లాడసాగాడు. నిజంగా నాకు చాలా బాధ కలిగింది. తెలియక చేసిన తప్పుకంటే, తెలిసి చేసినతప్పు మరీ వేధిస్తుంది. మనసంతా కంపరంగా, పీకుతూ వున్నట్టుగా, వ్యధగా వుంటుంది. తెలిసిచేసిన తప్పు కాబట్టి, నాకు నేనే శిక్ష విధించుకుని, రెండు రోజులు కఠినమైన వుపవాసం చేశాను. కడుపులో ఆకలి కరకర మంటూంటే, ఆ బాధతో భరించలేక కళ్లు బైర్లు కమ్ముతూంటే, బాధపడిననేను, పశ్చాత్తాపంతో, ప్రక్షాళనం అయినట్టు సంతృప్తి చెందాను. అదే యీ రోజున అయితే నన్నునేను అంత నిర్దాక్షిణ్యంగా శిక్షించుకునే వాడిని కాదేమో!

కాలేజిలో చదివిన ఆరోజులే చాలా వేరుగా వున్నాయి. అక్కడ వున్నప్పుడు ఎంత వుత్సాహం! ఎన్నిఆశలు! ఎన్నెన్ని కలలు! కాలేజిలో ఏదిజరిగినా నేను ముందుండే వాడిని. ఏ ప్రోగ్రామ్ జరిగినా-అది నా చేతుల

సీరియల్

మీదుగా, రూపురేఖలు దిద్దుకొనేది. సాంస్కృతిక వారోత్సవాలు వచ్చినా, స్ట్రయికులు జరిగినా, డిబేటింగ్స్ అయినా, రక్షణనిధికో, వరద బాధితులకో విరాళాలు పోగుచేయాలన్నా అన్నింట్లో నా చెయ్యి వుండేది. ఆ వుత్సాహం, ఆ కార్య దీక్షతో యువతల ప్రపంచంలో అడుగుపెట్టిన నేను, ఎక్కడికెళ్ళినా ఏదోఒక నిరాశ ఎదురవటంతో, ఎదురుదెబ్బలు, తప్పడుగులతో, క్రమంగా చప్పబడిపోసాగాను.

నాలో ఏదో తృష్ణ! ఏదోతపన! ఏదేదో చేసేయాలనే ఆరాటం! నన్ను కొట్టుకు తినసాగినాయి.

నా జబ్బల్లో సత్తువ వుంది. నా తల్లో విద్యవుంది. పనంటూ దొరికితే ఎంతయినా కష్టపడడానికి సిద్ధంగా వున్నాను. కష్టపడకుండా సుఖం కావాలనుకునే సోమరిపోతుతనం నా రక్తంలో లేనే లేదు. ఏకాస్తయినాగానీ ఆధారం అంటూ దొరికితే అల్లుకుపోయే స్థితిలో వున్ననాకు, ఆ ఆధారం అనేదే గగనకుసుమంలా కన్పించ సాగింది. ప్రతి మనిషికీ జీవితంలో ఎక్కడో అక్కడ ఒక మొదలంటూ దొరకాలి. నేను ఒళ్ళంతా కళ్ళుచేసుకుని ఎంత ఆత్రతగా, ఎంత పరీక్షగా చూస్తున్నా ఆ మొదలే లభ్యంగాని విషమస్థితి వచ్చిపడింది.

మొదట మొదట్లో, పేపర్లో వుద్యోగ అవకాశాలు చూచి, గంపెడంత ఆశతో ఇంటర్వ్యూకి వెళ్ళేవాడిని.

తిరిగి తిరిగి చెప్పులు అరగడం తప్ప యింకే ప్రయోజనం కన్పించలేదు. అంతా ఒక నాటకం అని క్రమంగా తెలుసుకున్నాను. ఒకసారి యిలాగే ఒక యింటర్వ్యూకి వెళ్ళాను. అంతా పదిమంది దాకా వున్నాం. నాలాగా, ఇంటర్వ్యూ టైమ్‌కి గంట ముందే వచ్చికూర్చున్నారు మరో నలుగురు. ఇంటర్వ్యూ మొదలవుతుం



డగా. తాపీగా వచ్చారు కొంతమంది. అందరిలోకి ఆఖరుగా వచ్చిన అతను, ఇంటర్వ్యూలో రెండవ వ్యక్తిగా పిలుపు అందుకుని లోపలకు వెళ్ళాడు.

దాదాపు రెండుమూడుగంటలనుంచి యిక్కడ పడిగాపులు పడి కూర్చున్న నాకు నిజంగా యీర్ష్య అపించింది. లోపలకు వెళ్ళిన అతను, మిగతా వాళ్ళందరికంటే చాలా త్వరగా యివతలకువచ్చేసాడు. తర్వాత నాఛాన్సు వచ్చింది. లోపలకు వెళ్ళి వచ్చేసి కూర్చున్న నాకు, పక్కనున్న అతను బలవంతంగా నవ్వుని అణుచుకుంటూ ముసి ముసి నవ్వులు నవ్వటంచూసి 'ఏమిటి?' అని అడిగాను.

"యితను, యిందిరాగాంధి, గాంధీ

నా కెందుకో వాళ్ళు కట్టబోయే లిస్ట్‌లో నాపేరు తప్పకుండా వుంటుందని నమ్మకంగా అన్పించసాగింది.

వాళ్ళడిగిన అన్ని ప్రశ్నలకి నూటికి నూరుపాళ్ళు కరెక్ట్‌గా జవాబులు యిచ్చాను.

వాళ్లు వుద్యోగంకోసం కావాలని అడిగిన అర్హతలుకూడా నాకు సరిపోయినాయి.

ఇంటర్వ్యూ జరిగేటప్పుడు,వాళ్ళలో ఒకళ్ళిద్దరు అధికారులు, నేను వచ్చినట్టు, నావైపు ప్రశంసా పూర్వకంగా చూడడం నేను గమనించాను.

నా తెలివితేటలమీద నమ్మకంతో ధైర్యంగా కూర్చుని వున్ననాకు, వాళ్లు

యద్దనపూడి సులోచనారాణి

గారి కోడలేకదూ. ? అని అడుగుతున్నాడు. బి. యస్. సి. పాసయ్యాట్ట." అన్నాడు గుసగుసగా.

నా కంతగా నవ్వురాలేదు.

నిజానికి వీళ్లుఇచ్చే వుద్యోగానికి యిందిరాగాంధి ఎవరో తెలియకపోయినా వచ్చే ప్రమాదంగాని, నష్టంగాని, ఏమీలేదు.

"ఇప్పుడే లిస్ట్ కడతారు. కూర్చోండి." అన్నాడు ప్యూన్.

అందరం ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని నిరీక్షిస్తూ కూర్చున్నాం.

కట్టిన లిస్ట్ చూడగానే కళ్ళు గిఱ్ఱున తిరిగాయి.

ఇందిరాగాంధి ఎవరో తెలియని వ్యక్తి పేరు లిస్ట్‌లో మొట్టమొదట వుంది. తర్వాత యింకో యిద్దరు వున్నారు.

నేను పొందిన ఆశాభంగం వర్ణించటానికి ఏ భాషలోనూ మాటలు దొరకవు. నిలువునా నీరయాను. ముఖంలోకి వెచ్చటిరక్తం ఒక్కసారిగా పొంగుకువచ్చింది. పిచ్చికోపం, చెప్ప

లేనంత ఆవేశం ముంచుకువచ్చినాయి. ఒంటినిండా చెమటపట్టింది.

ఒకేఒకక్షణం తలుపులు ధడాలున లోపలకు తోసుకువెళ్ళి ఆ అధికారులని చితక బాదాలన్నంత వెర్రివుద్రేకం వచ్చేసింది.

నాయీ అవస్థంతా గమనించినట్టున్నాడు.

నా ప్రక్కనున్న అతను, మెల్లగా నా చేతిమీదతాకుతూ, "యింకెందుకు యిక్కడ నిలబడడం? వెళ్దాం. వస్తారా? ఒకే రిక్షాలో వెళితే ఖర్చులు సగం కలిసివస్తాయి." అన్నాడు జీవంలేని నవ్వుతో

ఇద్దరం పైకి వచ్చేసాం.

రిక్షా మాఅతనేట్లాడాడు.

ఇద్దరం రిక్షాలో వస్తుండగా అతను అన్నాడు, "ఇందిరాగాంధి ఎవరో తెలియని అతను డైరెక్టర్ గారి బావమరిదికి మేనల్లుడు. ఒకాయన పత్రికకూడా ఏవో రికమెండేషన్లు పంపిస్తుంటాయి." నాకు ఒళ్ళంతా కారం రాసుకున్నట్టనిపించింది.

ఈ ఆఫీసులో ప్రతి మనిషికి మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు చుట్టాలవుతారా? ప్రతివాళ్ళకి పరపతి ఎలా వస్తుంది?

అందరూ డబ్బుతో వుద్యోగాలు కొనుక్కునే తాహతు గలిగివుంటారా? ఇవేవీలేని నాలాటి అతి సామాన్యుని గతిఏమిటి?

నా మనసులోభావం సరిగ్గా గ్రహించిన వాడిలా నా పక్కనున్న అతను అన్నాడు "దేశంలో వుద్యోగాలకి, చదువులు, వ్యక్తిత్వాల అర్హతల ప్రసక్తి ఏనాడో పోయింది. ఏ వుద్యోగం కావాలన్నా, ఎవరిదో ఒకరిది అండ వెన్నెముకగా కావాలి. ఫలానా మనిషి నా దగ్గరవాడు అని ఎర్రసిరాతో అండర్ లైన్ చేయగలిగిన గుర్తింపుకావాలి. మనలాటి వాళ్ళు అసలిలా ఆశగా వెళ్ళడమే అవివేకం."

నేను మాట్లాడలేదు.

నా గుండెల్లో కొట్టాడుతున్న చేదు నిజాలే అతని నోటినుంచి వెలువడుతున్నట్టుగా అనిపించింది.

"మీ పేరు?" అడిగాడతను.

చెప్పాను.

"మీపేరు?" మర్యాదకోసం అడి

● ఒకానొక వెంకటేశం హడావిడిగా డాక్టరుగారి గదిలోకి సుడిగాలిలా వచ్చేశాడు.

"డాక్టరుగారూ! మా ఆవిడనోరు పడిపోయింది. మాటా పలుకూ లేదు. ఏం చెయ్యాలి?"

"ఏమీ చెయ్యొద్దు. ఇవాళ రాత్రికి ఆలస్యంగా యింటికిపోండి చాలు."

గాను.

"గోపాలం."

ఇద్దరం క్షణంసేపు ఎవరి ఆలోచనలో వాళ్లుండిపోయాం.

"మీకు పెళ్ళయిందా?" తగ్గుస్వరంతో అడిగాడతను.

"కాలేదు." అన్నాను.

"అదృష్టవంతులు." నిట్టూర్పు విడిచాడు.

"ఏం? మీకు అయిందా?"

అవునన్నట్టు తలూపుతూ చెప్పాడు.

"ఇద్దరుపిల్లలుకూడా? ఏంచెయ్యను? నా ప్రమేయంలేకుండా జరిగిపోయింది. పెద్దవాళ్లు అలా వత్తిడితెచ్చారు. ఆనాడు నేను ఖచ్చితంగా, కాదని తిరస్కరించలేని నా బలహీనతకి యీరోజు ఎంత బాధపడినా ప్రయోజనంలేదు."

నేను సానుభూతిగా చూసాను.

రిక్షా గోపాలం యింటిముందుకు వచ్చి ఆగింది.

"రండి లోపలికి. కాఫీ తీసుకు వెళ్దురుగాని." అన్నాడు.

"యిప్పుడేంకాఫీ. మళ్ళీ ఎప్పుడైనా వస్తాను." మొహమాటంగా అన్నాను.

"ఫర్వాలేదు రండి. మా రాక్షసుల్ని చూసివెడుదురుగాని." అంటూ లోపలికు దారితీసాడు.

అయిష్టంగా, తప్పనిసరిగా అతన్ని అనుసరించాను.

చిన్నగది. అందులోనే మధ్యగా చారల జంపఖానా ఒకటి, వెలిసిపోయిన పాతపువ్వుల చీర ఒకటి కలిపి పార్టిషన్‌గా ప్రేళ్లాడ తీసుకున్నారు.

నేను అడుగుపెట్టినగదిలో ఒక కొయ్యకుర్చీ, చిన్న స్టూలు, రెండు ట్రంకుపెట్టెలు. మూలకి ఎత్తిపెట్టి వున్న ఒక చిరచాప తప్ప యింకేం కన్పించలేదు.

గోపాలం నన్ను కుర్చీలో కూర్చోమని, పరదా పక్కకునెట్టి లోపలికి తొంగిచూస్తూ, "సీతా బాబుని నిద్రపుచ్చుతున్నావా? కాఫీ కావాలి." అన్నాడు.

"యిప్పుడే ఒక్కక్షణం." ఎంతో అణకువగా విన్పించింది స్వరం.

గోపాలం యివతలకి వచ్చి కిటికీలో కూర్చున్నాడు.

నేను అతనికి అభిముఖంగా కుర్చీ తిప్పుకున్నాను.


అతని భార్య కాఫీ కలిపి తెచ్చేలోపల మేం ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలపట్ల సంఘంలో వున్నవాళ్ళు చేసే దౌర్జన్యాలపట్ల మాకున్న అసహ్యాన్ని, కసిని వెళ్ళబోసుకుంటూ కబుర్లు చెప్పుకున్నాం.

గోపాలం గొంతు వినగానే నిద్రపోబోయేకొడుకు లేచి కూర్చున్నాడు. వాకిట్లో ఎక్కడో ఆడుకుంటున్న కూతురుకూడా పరుగెత్తుకు వచ్చింది.

పిల్లలిద్దరూ ముత్యాల్లా వున్నారు.

వాళ్ళని చూస్తే గోపాలం పెళ్ళి త్వరబడి చేసుకున్నానేమోనన్న బాధకి సిగ్గుపడాలి.

పిల్లలకి స్కూలుకుపంపే వయసు



రాలేదు.

చాలా అందమైన పేర్లు పెట్టాలని నిర్ణయించుకున్న గోపాలం, ఏదీ కుదరక ప్రస్తుతం యిద్దర్ని బాబు, పాప అని పిలుస్తున్నానని చెప్పాడు.

పిల్లలిద్దరికీ తండ్రిదగ్గర చనువుతో బాటు భయభక్తులుకూడా వున్నాయని ఆకాస్తలోనే నేను గ్రహించగలిగాను. నేను చీకటి దినాలుగా భావిస్తున్న ఆరోజుల్లో గోపాలం నాకు తోటి బాటసారిలా కన్పించాడు.

ఇద్దరికీ ఉద్యోగాలులేవు. ఇద్దరికీ జీవితంపట్ల ఆసక్తి, ఆరాధన హెచ్చు. ఇద్దరికీ సంఘంలో పరపతిగాని, చేయూతగాని లేవు.

గోపాలం, నేను దాదాపు ఒకే పరిస్థితుల్లో వుండటంవల్ల మేంయిద్దరం ఒకరికి ఒకరు నచ్చటానికి ఆట్టే వ్యవధి పట్టలేదు.

ఐదు నిముషాలు కూర్చుందామని లోపలకు వచ్చిన నేను, దాదాపు గంటకుపైగా కూర్చుండి పోయాను.

అతని దగ్గర శలవు తీసుకుని వచ్చేస్తుంటే, వాకిటివరకూ వచ్చి సాగనంపిన అతను "వస్తూండండి అప్పుడప్పుడు" అన్నాడు.

బహుశా అతను ఆహ్వానించి వుండక పోయినా, నేను వెళ్ళి వుండేవాడినేమో!

తర్వాత నా అంతట నేను అతని దగ్గరకు వెళ్ళలేదు. బజార్లో ఒకసారి,

జరిగిన కథ : బి. ఏ. ఫస్టుక్లాసులో పాసయి ఉన్నది అమ్ముకుని ఎం. ఏ. చదవటంవల్ల బాబాయి దగ్గర తీసుకున్న డబ్బు వడ్డీతోసహా మూడు వేలయింది. పట్నంలో ఒక యింట్లో మేడమీద ఉన్న చిన్నగదిని 'నాకు పెళ్ళయిందని' చెప్పి కుదుర్చుకున్నాను. యింటి యజమాని ఓరోజు అనాథ శరణాలయంలో ఉద్యోగముందని చెప్పాడు. కాని ఆ ఉద్యోగంలో ఎంతో కాలం నిలవలేకపోయాను. యింటివగ్గరనుంచి బాబాయి ఉత్తరం రాసాడు, డబ్బు గురించి. — ఇక చదవండి !

దేవాలయం నుంచి తిరిగివస్తూ మరో సారి కన్పించాడు. నాకెప్పుడూ దేవాలయానికి వెళ్ళటం అలవాటులేదు. అంతే నాకు దైవంమీద విశ్వాసం లేదనికాదు. ఆ దేవాలయంలో ఆ క్యూలు, రణగొణ ధ్వని, టిక్కెట్లు కొనుక్కోవటం, పూజార్లు చేతులు జాపడం యివిచూస్తే అసహ్యం. మనవాళ్ళు ప్రతిదాన్ని వ్యాపారంగా మార్చడంలో సిద్ధహస్తులు అనటానికి దైవ దర్శనానికి మనిషి చెల్లించాల్సిన ఖరీదే సాక్ష్యం. మనిషి తనంతట తాను సంతోషంగా, బుద్ధిపూర్వకంగా కానుకలు సమర్పించుకుంటే అది సమంజసమే. కాని దర్శనానికి మూల్యం చెల్లించటం అనేది సహించ రాని విషయం. సిగ్గుపడాల్సిన సంగతి.

గుడినుంచి భార్యా పిల్లలతో తిరిగి వస్తున్న గోపాలంతో ఒకసారి ఎదురైనప్పుడు నేను ఆవేశంగా నా అభిప్రాయాలు వెల్లడిస్తే, గోపాలం సమాధానంగా, చాలా శాంతంగా, చిరునవ్వుతో అన్నాడు. "పోనివ్వండి. ప్రతి దానికీ వుద్రేకపడితే ఎలా ! పేదవాడి కోపం పెదవికి చేటు అన్నారు" అన్నాడు.

గోపాలంతో పరిచయం అయిన కొద్దీ నాకు కొన్ని విషయాలు తెలిసిరాసాగినాయి. కేవలం తిండీ, గుడ్డ ముఖ్యం అనుకొని, వాటికోసం ఎలాగయినా సంపాయించాలి అన్న ఉద్దేశ్యమే పెట్టుకుంటే, ఏదోఒక మార్గం తోచకపోదు. పగలంతా టైప్‌మిషన్ ఒకటి రోజుకింత అని అద్దెకుతెచ్చి హోటల్ ముందు కూర్చుని టైపుచేసి తేలికగా 10, 12 రూ. సంపాయించగలడు.

అదీగాకపోతే, ఆవీధి చివరనున్న - పగలంతా కాఫీ హోటలు, రాత్రిపూట జూదశాలఅయిన "కోమలీ విలాస్' లో దూరి పేకాటఆడి పాతికో, పరకో చేతితో పట్టుకుని యింటికి రాగలడు. తను చేస్తున్న పనికి అతను సిగ్గు పడడు.

నలుగురూ ఏమైనా అంటారేమోననే గుంజాటన పెంచుకోడు. అందరితో, ఆపేక్షగా, కలుపుగోలుగా, నమ్రతగా మాట్లాడుతాడు. జీవితంతో రాజీ పడిపోయిన అతనికి బ్రతుకంటే

పెద్దగా ఆశగాని, నిరాశగానీ లేవు.

ఇంతచిన్న వయసులో, అన్ని అనుభవాలు పొందేసిన ఆరిందలా, అసలు నిర్వికారంగా, నిశ్చలంగా వుండటం నాకుచాలా విచిత్రంగానే వుండేది.

ఆరోజు నేను వెళ్ళేసరికి గోపాలం "రండి, రండి. మీకోసమే ఎదురు చూస్తున్నాను.' అన్నాడు.

"ఎందుకు ?" ఆసక్తిగా అడిగాను.

అతనిచేతుల్లో ఏవో పేపర్లు వున్నాయి.

ఒకటి నా చేతికిస్తూ "క్రింద సంతకం పెట్టండి" అన్నాడు.

"ఏమిటిది?" అన్నాను చూస్తూ.

ఏదో వుద్యోగానికి దరఖాస్తు!

నేను సొంతం చూడకుండానే ఆ కాగితాన్ని పక్కన పెట్టేసాను.

"అదేమిటి? సంతకం పెట్టరేం?"


'యికమించి యిలాంటి వెర్రి ప్రయత్నాలు చేయదల్చుకోలేదు.

"అంటే?"

"ఎండమావులని తెలిసి కూడా పరుగెత్తడం అవివేకం కాదా?"

గోపాలం నవ్వాడు.

"ఫలితాన్ని ఆశించకుండా ప్రయత్నం



కొనసాగిస్తూ వుండటం వివేకుల లక్షణం.'

"ఎందుకొచ్చిన విషయాలు. బో నిద్దురూ?''

"మీరలా తీసిపారేస్తే నేను ఒప్పుకోను. ఇంటర్వ్యూకి నేను వెడుతున్నాను. మీరు కూడారావాల్సిందే."

నా జీవితంలో ఎంతో ముఖ్యమైన మలుపుకి, గోపాలం ఆ విధంగా అనుకోకుండా కారణం అయ్యాడు.

గోపాలం బలవంతం మీద నేను తప్పనిసరిగా ఇంటర్వ్యూకి బైలుదేరాను. వుద్యోగం కోసం దరఖాస్తులు కోరేవాళ్ళు ఫలానా వుద్యోగం అని స్పష్టంగా తెలియ చేయలేదు. చదువు, చురుకుదనం, కావాలన్నారు. పాతిక సంవత్సరాలు పైబడినవాళ్ళే కావాలన్నారు. వుత్సాహంగా, ఆరోగ్యంగా వుండడం మొదటిలక్షణంగా కోరారు. మాకు కాస్త విచిత్రంగా, ఆసక్తిగానె అనిపించింది.

గోపాలం, నేను వెళ్ళేసరికి పాతిక మంది దాకా బిలబిలలాడుతూ, కూర్చుని వున్నారు.

వాళ్ళని చూడగానే నేను గోపాలంతో, "చూసారా! వాళ్ళలావీళ్ళకికావాల్సినమనిషి ఒక్కడే అయి వుంటాడు. అనవసరంగా, ఎంతమంది అమాయకంగాపడిగాపులుపడివున్నారో' అన్నాను కోపంగా.

గోపాలం నిజమేనన్నట్టు తల

కేషన్ పక్కనపెట్టి, పెన్‌కాప్ సరి చేస్తూ అడిగాను.

"జీవితంలో ప్రస్తుతం మీకున్న ముఖ్యమైన ఆశయం ఏమిటో చెప్పగలరా?"

"ప్రస్తుతమా! తిండికోసం సంపాదన."

ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు.

నాకు తెలుసు నేను వ్యంగ్యంగా, వాడిగా జవాబులు యిస్తున్నానని.

'మిష్టర్ రవికుమార్! ఈ ప్రపంచాన్ని యిప్పటికి మీరు బాగా గమనించే వుంటారు. ఈ సంఘంలో. యీ కుళ్లూ, మోసం, చూస్తూంటే మీకు ఏమనిపిస్తూవుంటుంది?'

"వీలయితే ఈ దేశానికి నియంతనై అందరినీ హంటర్‌తో బాదాలన్నంత ఆవేశం వస్తుంటుంది."

"మనకి ఎటుచూసినా అన్యాయం, అక్రమం, దౌర్జన్యం తప్ప యింకేం కన్పించటంలేదు. ఈ దేశపు పౌరుడిగా మీ బాధ్యత ఏమిటి అంటారు?"

నేను వెంటనే సమాధానం చెప్పలేకపోయాను.

క్షణం ఆలోచించి అన్నాను.

"ప్రపంచం మొత్తాన్ని నేను కాదు, ఎవరూ మార్చలేరు. నేను చేయగలిగినదేమిటంటే, నాకు సాధ్యమైనంత వరకూ ఒకరివల్ల నాకు అన్యాయం జరగకుండా, నేను మరొకరికి చేయకుండా జాగ్రత్తపడతాను"

ఆవిడ కళ్ళతో ప్రశంసలాటిది కన్పించింది.

ఆయన నన్ను నిశితంగా, తీక్షణంగా నా ఆకృతిని, నా బట్టలు ధరించిన తీరుని, నా జుట్టు దువ్వుకున్న పద్ధతిని తీరికగా గమనిస్తూ నిదానంగా అడిగాడు.

"దేశం అభివృద్ధి చెందాలంటే మీకేది యిష్టం? కమ్యూనిజమా? సోషలిజమా?"

"సామాన్యమైన మనిషికి తిండి బట్టా యివ్వగలిగిన ఏ యిజమైనా నాకిష్టమే!"

"రాజకీయాలమీద ఆసక్తివుందా?"

"లేదు. నిజం చెప్పాలంటే అసహ్యం వేస్తుందినాకు?"

"ఎందువల్ల?"

"ఈ రాజకీయాలవల్ల మనిషికి- వ్యక్తిత్వానికి మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోయింది. కంచే చేనుమేసే దుస్థితివచ్చింది. దారిచూపుతారనినమ్మి పెత్తనం చేతికిస్తే, అందరినీ ముళ్ళ కంచెలలోకి, అఘాతాల్లోకి లాగేస్తున్నారు. ఒకళ్ళు ఆలోచన లేకుండా చేసినపనికి, తెలివితక్కువగామాట్లాడిన మాటకి కొన్ని వందలమంది మనశ్శాంతి రక్షణ బలిఅయిపోతున్నాయి. ఈనాడు జరిగేవి రాజకీయాలు కాదు. రాక్షసకీయాలు."

నేనన్నదాంట్లో అంతకూడనిది ఏముందో, సడన్‌గా వాళ్ళిద్దరూ చాలా సీరియస్‌గా అయిపోయారు.

వెంటనే ఏంమాట్లాడలేదు.

నాకు అక్కడ నిలబడాలో, వెళ్ళ

పోవాలో ఏదీ తెలియలేదు.

వాళ్ళు క్షణంసేపు నా వునికినే మర్చిపోయినట్టు కాగితాలు చూడడం ప్రారంభించారు.

"మే ఐ గో సార్?" నమ్రతగా అడిగాను.

ఆయన తలెత్తి నావైపు చూస్తూ వెళ్ళచ్చునన్నట్టు తలూపాడు.

నేను వెనక్కు తిరిగాను.

యింకో క్షణంవుంటే కర్టెన్ తీసి బైటగుమ్మంలో అడుగుపెట్టేసేవాడినే. "మిష్టర్ రవికుమార్?" వెనకనుంచి పిల్చాడాయన.

ఆగి తిరిగిచూశాను.

"మేం యివ్వబోయే వుద్యోగం చాలా కష్టమైంది. దీనికి సహనం కావాలి. తెలివితేటలు కావాలి. అన్నింటికి మించి అవసరం అయితే కొన్ని సమయాల్లో క్షణం విశ్రాంతి లేకుండా గొడ్డులా చాకిరీ చేయాల్సివస్తుంది. దానికి మీరు సిద్ధమేనా?"

"నా కష్టానికి తగిన ప్రతిఫలం నాకు ముట్టుతోంది అనే సంతృప్తి నాకు కలిగితే, నేనెంత కష్టపడటానికైనా సిద్ధమే."

"జీతం షుమారుగా ఎంత వుండాలని కోరుకుంటున్నారు?"

నేను నవ్వాను.

"ఎంత కావాలని అడిగితే చాలా కావాలనే చెబుతాను. నేను కోరినంత మీరు యిస్తారని నేననుకోను."

మళ్ళా యిద్దరూ ముఖాలు చూసుకున్నారు.

"ఆల్ రైట్" ఇక నువ్వు వెళ్ళవచ్చునన్నట్టు తలపంకించాడు.

ఇద్దరికీ విష్ చేసి బైటకొచ్చాను.

గోపాలం చెత్త ప్రశ్నలని ఎందుకు విసుక్కున్నాడో ఇప్పుడర్థం అయింది.

ఒట్టి పనికిమాలిన ప్రశ్నలు!

"ఏమైంది?" అన్నాడు గోపాలం.

"ఏముంది? యింటికి వెళ్దాంపద. నేనుముందే చెప్పానుగా. యివి మనకి రాని వుద్యోగాలని.'

ఇద్దరం బస్‌స్టాండ్ వరకూ నడక ప్రారంభించాం.

"ఇంతకీ వాళ్ళు ఆ వుద్యోగం దేనికో, ఆపోస్టు ఏమిటో చెప్పనే లేదు." అన్నాను.

"అవును నాకు అనిపిస్తున్నదేమిటంటే, వాళ్ళు ఏదో ముఖ్యమైన పని పెట్టుకున్నారు.

దానికోసం చేతిక్రింద బాగా పని చేయగలిగిన వాళ్ళు ఒకళ్ళు కావాలి అనుకుంటాను.'

ఇంతలో బస్ రావడంవల్ల యిద్దరం ఎక్కేసాం.

గోపాలం లోపలికి ఎక్కాడు.

నాకుచోటు దొరకలేదు.

ఫుట్‌పాత్ మీద నిలబడి కమ్మీ పట్టుకుని వేళ్ళాడసాగాను.

బస్ కదిలింది.

(సశేషం)

పనికిరాని పరిజ్ఞానం

ఖరగ్‌పూర్‌లోని రైల్వే ప్లాట్‌ఫారం ప్రపంచంలోని రైల్వే ప్లాట్‌ఫారాలలోకెల్లా పొడవైనది. దీని పొడవు 2733 అడుగులు.

◆ ◆ ◆

ప్రతీ ప్రాణి నిముషానికి 15 సార్లు గాలిని పీలుస్తాడు.

◆ ◆

అమెరికాలోని గ్రంథాలయాలలోకెల్లా పెద్దది న్యూయార్క్ గ్రంథాలయం. దాని బ్రాంచీలలో ఉన్న 35,00,000 పుస్తకాలతో కలిపి ఆ గ్రంథాలయంలో మొత్తం 82,50,000 గ్రంథాలున్నాయి. పత్రికలు, పత్రాలు ఫొటోగ్రాఫులుతో కలిపితే దానిలో 3 కోట్లకు పైగా ఉన్నాయి.

◆ ◆

వయొలిన్ మొదట, ఇటలీ దేశంలో పుట్టింది.

* * *

తడియిసుకన్నా పొడి ఇసుక బరువైనది.

* * *

అమెరికన్ జాతీయగీతం పేరు "దిస్టార్ స్పాంగిల్డ్ బానర్." దాన్ని 1814 లో అమెరికన్ లాయర్ "ఫ్రాన్సిస్ స్కాట్‌కీ" రచించాడు.

* * *


పక్షులలో కెల్లా "హమ్మింగ్ బర్డ్" చాలా చిన్నది.

* * *

ఇండియాలోని విగ్రహాలలో కెల్లా పొడవైనది మైసూరులోని గోమతేశ్వర విగ్రహం. దాని పొడవు 57 అడుగులు.

* * *

● సేకరణ : ఎస్. గోవిందరాజ్


సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో
MEDIUM
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
మీ కోసము...అపూర్వమైన సౌందర్యము.
రోజంతా తాజాదనము...
రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో.
సింథాల్ లో ప్రపంచములో
కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11
(హెక్సాక్లోరోఫీన్) ఉంది.
జి-11 గల సింథాల్ మాత్రమే
మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు.
సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు
Interpub/ GS/20A TL



మేనరికం

బి.వి.సుబ్రహ్మణ్యం

ప్రమోషన్ కాగితాన్ని చేతపట్టుకుని. సాయంకాలం ఐదుగంటలికల్లా ఆఫీసు నుంచి బయలుదేరాడు రఘునాధ్. తిన్నగా లాడ్జికి చేరుకొని సామాను సర్దుకొన్నాడు. మేనేజరుకి డబ్బులిచ్చి రిక్షాలో స్టేషన్‌కు బయలుదేరాడు. బుక్కింగ్ ఆఫీసుకెళ్ళి టిక్కెట్టు తీసుకొని విజయవాడకెళ్ళే పెట్టెఎక్కి, పక్క పరుచుకొని. తాపీగా సిగరెట్టు వెలిగించి ఆలోచించసాగాడు.

“తనెంత చెడ్డగా ఆలోచించాడు, ఆఫీసర్ మీద! నిజమే! ఆఫీసరంటే స్ట్రిక్టుగానే వుండాలి. లేకపోతే, ఆఫీసు పని ఎట్లా జరుగుతుంది? గుమస్తాలందరూ ఆఫీసరెదురుగుండానే బల్లమీద కాళ్ళుంచి, కబుర్లాడుకోరూ?” అని

అనుకొన్నాడు రఘు. ఆలోచిస్తూనే నిద్రపోయాడు.

సింహ గర్జనలాంటి రెలుకూతకు మేల్కొని, పక్కమీదే లేచి కూర్చొన్నాడు. కిటికీలోంచి బయటకు తొంగి చూసాడు. యింకా తెల్లవారలేదు. ఉదయభానుని లేత కిరణాలు అక్కడక్కడ వెలుగును ప్రసారం చేస్తున్నాయి. లేచి బాత్‌రూంకివెళ్లి ముఖం కడుక్కొని. నీట్‌గా ముస్తాబై బయటికి వచ్చాడు. యింతలోనే ట్రైను విజయవాడలో ఆగింది. పెట్టె, బెడ్డింగు క్రిందకు దింపి, పోర్టరు చేత పట్టించి, స్టేషను బయటికి వచ్చాడు. అప్పటికి టైం ఆరున్నర అయింది. రోడ్డుమీద జనం కొద్దిగానే వున్నారు. రిక్షావాడిని పిల్చి. దగ్గరలోవున్న మంచి వసతి, సౌకర్యంగల హోటలుకు తీసుకెళ్ళమని చెప్పి రిక్షాలో కూర్చొన్నాడు రఘు.

రిక్షా హోటలు "మనోరమ" ముందాగింది. రిక్షా వాడికి డబ్బు చెల్లించి, మేనేజరు దగ్గరకెళ్ళి సింగల్ రూం కావాలన్నాడు. అడ్వాన్సుడబ్బు తీసుకొని మేనేజరు "మెట్లెక్కి పైకి వెళ్ళండి. కుడివైపున రెండో గది. రూంనంబరు పదకొండు." అని తాళాలిచ్చాడు. రఘు పెట్టె తీసుకోబోతుండగా, మేనేజరు కల్పించుకొని, "మాబోయ్ తీసుకొస్తాడు. మీరు పైకి వెళ్ళండి." అన్నాడు.

మెట్లెక్కి తిన్నగా పదకొండో నంబరు రూంకివెళ్ళి తాళంతీసి ఒక్కమారు గదిని పరిశీలించాడు. చాలా శుభ్రంగా వుందాగది. ఒక మూల

టేబిల్ మీద అందంగా అమర్చిన ప్లవర్ వాజు, దాని ప్రక్కనే నిలువుటద్దం, దువ్వెన వున్నాయి. కిటికీదగ్గరగా మంచం వేసుంది. కిటికీ తలుపులు తెరవబోతుండగా హోటలు బోయ్ వచ్చి పెట్టె బెడ్డింగ్ మంచంమీద పెట్టూ "నాపేరు శంకరంసార్! మీకేమైన అవసరం వస్తే, కేకెయ్యండి మెట్లమీద వుంటాను." అని వెళ్ళిపోయాడు

శంకరం తెచ్చిన పెట్టె బెడ్డింగు టేబిల్ క్రింద వుంచి ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చున్నాడు రఘునాధ్. కొంచెంసేపయిన తరువాత పెట్టెలోని టవలు, సబ్బు తీసుకొని, గదితలుపు దగ్గరకెళ్ళి "శంకరం!" అని గట్టిగా పిలిచాడు, వెంటనే శంకరం వచ్చి, "ఏంకావాలిసార్?" అన్నాడు. "నేను స్నానం చేసొస్తాను. ఈలోగా నువ్వెళ్ళి ఒకబెర్కిలీ సిగరెట్టు ప్యాకెట్టూ, అగ్గిపెట్టె తీసుకొనిరా" అని రూపాయి యిచ్చి పంపేడు. శంకరం తెచ్చిన సిగరెట్టుపెట్టె, అగ్గిపెట్టె టేబుల్ మీదపెట్టి చిల్లర యివ్వబోయాడు. "అదుంచుకో బోయ్. నాకో సహాయం చేయగలవా?" అన్నాడు రఘు. "ఏంటది సార్!" ఆశ్చర్యంగా అడుగుతూ యివ్వబోయిన చిల్లర జేబులో వేసుకొన్నాడు శంకరం.

"యిక్కడ ... ఆఫీసు ఎక్కడుంది?" ప్రశ్నించాడు రఘు.

"పెద్దబస్టాండు ప్రక్కనే సార్! యిక్కడనుంచి పదిహేను నిమిషాల్లో నడిచిపోవచ్చు" అన్నాడు శంకరం. "సర్లే, నువ్వెళ్ళు" అని వాణ్ణి పంపేశాడు రఘు తరువాత సిగరెట్టుపెట్టె, అగ్గిపెట్టె, జేబులో వేసుకొని, రూంకి తాళంవేసి క్రిందకువెళ్ళి ఫోంచేసి, శంకరం చెప్పిన గుర్తులతో సరిగ్గా పదిన్నర గంటలకు ఆఫీసు చేరుకొన్నాడు రఘునాధ్

"ఆఫీసర్. నారాయణరావు" అన్న బోర్డువున్నగది ముందు నిలబడి, "రావచ్చాసార్!" అన్నాడు రఘు.

"నిరభ్యంతరంగా." అని సమాధానం వచ్చేసరికి విస్తుబోయి, మెల్లిగా తమాయించుకొని లోనికి అడుగుపెట్టి, నమస్కారంసార్!" అన్నాడు రఘు.

నారాయణరావు అనబడే ఆఫీసర్ తలెత్తి "ఏంకావాలి?" అన్నట్టు చూసాడు. మెల్లిగా జేబులోని ప్రమోషన్ ఆర్డరు కాగితాన్ని ఆయన ముందుంచి, "నాకీవూరు నిన్ననే ప్రమోషన్ మీద బదిలీ చేసారు సార్!" అని తనని గురించి చెప్పాడు రఘు. అంతా విన్నతరువాత, కాలింగ్ బెల్ నొక్కి ప్యూనుతో "యితనిని సూపర్నెంటు దగ్గరకు తీసుకెళ్ళు" అని రఘువైపు తిరిగి "మీరు ఈ రోజునుంచే జాయిను అవుతారా?" అని అడిగాడు. అవునన్నట్టు తలూపాడు రఘు "సరే అయితే, ప్యూనుతోవెళ్ళి సూపర్నెంటు గార్ని కలిసి యిది చూపండి" అని ప్రమోషన్ కాగితంపై నాలుగు గీతలు బరికి,

సంతకం పెట్టి రఘుకిచ్చాడు. రఘు నమస్కారంచేసి, ప్యూను వెంట వెళ్ళాడు.

రఘును ఆఫీసులోని అందరికీ పరిచయంచేసి సీటు చూపించి, చేయవలసిన పనిగురించి తెల్పి వెళ్ళిపోయాడు సూపర్నెంటు. మొదటిరోజు కావడం మూలాన గోళ్ళుగిల్లుకోవడం తప్ప, చేయవలసిన పనిఏమీ కన్పించలేదు రఘుకి. సాయంకాలం ఐదవడంతో హోటలుకి బయల్దేరాడు".

కాలప్రవాహంలో రోజులు తెలీకుండానే గడిచిపోతున్నాయి. అప్పటికే రఘు రెండుసార్లు జీతం తీసుకొన్నాడు. ఈ మధ్యకాలంలో అతడొక గదిని అద్దెకు తీసుకొన్నాడు. కానీ భోజనం మటుకు హోటలులోనే చేయసాగాడు.

ఒకరోజు మామూలుగా, ఆఫీసరు గదికెళ్ళి అటెండెన్సు రిజిస్టరులో సంతకంచేసి సీటులో కూర్చొని తన పని చూసుకొంటున్నాడు రఘు.

అంతలో ప్యూనువచ్చి. "సూపర్నెంటుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు" అని పిల్చాడు. "రిమార్కులేవైనా యిస్తాడేమో కర్మ!" అనుకొంటూ సూపర్నెంటు రూంలోకి దారి తీసాడు.

"చూడు రఘూ! ఈమె పేరు మిస్ జానకి. ఈరోజే మన ఆఫీసులో టైపిస్టుగా జాయినయింది" అని ప్రక్కనేవున్న ఆవిడవైపు తిరిగి "ఇతని పేరు రఘునాధ్. సరిగ్గా రెండు నెలల క్రితమే ప్రమోషన్ మీద ఈ ఆఫీసు కొచ్చాడు. మీకు టైపుకు వచ్చే ఫైల్సన్నీ యితని దగ్గరనుంచే!" అని రఘుని పరిచయం చేసాడు సూపర్నెంటు.

జానకీ, రఘులు ఒకరినొకరు నమస్కారం చేసుకొన్న తరువాత రఘు నుద్దేశించి, "ఈవిడకు చేయవలసిన పని గురించి నువ్వే తెలియచెయ్యి. నేను అర్జంటుగా ఆఫీసర్ని కల్సుకోవాలి" అని వెళ్ళిపోయాడు సూపర్నెంటు.

తరువాత రఘు సూపర్నెంటు తరపున జానకిని అందరికీ పరిచయం చేసి సీటు దగ్గరకు తీసుకెళ్ళి ఆరోజు తను వ్రాసిన ఫైలు ఆమెకిచ్చి చేయవలసిన పని గురించి చెప్పి, ఏమైనా

రచయితలకు మనవి

"జ్యోతి" కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితె రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

సహాయం కావలిస్తే అడగమని చెప్పి తనసీట్లోకిపోయి కూర్చొన్నాడు.

జానకి ముందున్న టైపు మిషన్ని కాస్త దగ్గరకు లాక్కొని రఘుయిచ్చిన ఫైలు ఒకసారి చదువుకొంది. తరువాత పేపరు సెట్ చేసి టైపు కొట్టడం ప్రారంభించింది.

అరగంటకల్లా ఫైలు రఘు దగ్గర కొచ్చింది. ఒకసారి చెక్ చేసి, సూపర్నెంటుకు పంపించాడు. అలా వెళ్ళిన ఫైలు వెనువెంటనే ఆఫీసరు సంతకంతో తిరిగి వచ్చింది అలా మొదటి రోజునే సూపర్నెంటు, ఆఫీసర్ల మెప్పును పొందింది జానకి.

సాయంకాలము ఐదవగానే అందరూ వెళ్ళిపోతూంటే, "రఘునాథ్ గారూ!" అని ఎవరో పిలిచినట్లయి వెనుతిరిగి చూసాడు రఘు. జానకి తనవైపే వడివడిగా అడుగులేసుకొంటూ వస్తోంది.

"ఏంసార్! అంత తొందరగా వెళ్తున్నారు. యింటి దగ్గర అర్జంటు పనులున్నాయా?" ప్రశ్నించింది. జానకి.

"అబ్బే! ఏం లేదండీ, నాకలా నడవడం అలవాటు" నసిగాడు రఘు.

తన ప్రక్కనే నడుస్తున్న జానకిని అప్పుడే నఖశిఖపర్యంతం చూసాడు రఘు. విశాలమైన నుదురు, నొసట కుంకుమ. తుమ్మెదరేకుల్లా దట్టంగా పెరిగిన కనుబొమలు. సన్నని ముక్కు, భారంగావున్న రొమ్ములు, సన్నని నడుము, నారింజపండురంగు సిల్కు చీర, అదే రంగు జాకెట్లో జానకి అప్సరసలా కనిపించింది రఘుకు.

"ఏంటి! ఆలోచిస్తున్నారు?" ప్రశ్నించింది జానకి.

"అబ్బే! ఏంలేదు" అని ప్రసక్తి మార్చే ఉద్దేశంతో "మీరెక్కడుంటున్నారు?" అన్నాడు రఘు.

"మా యిల్లు యిక్కడికి చాల దగ్గరేనండి. మా యింటికి రండి మా అమ్మను, అన్నయ్యను పరిచయం చేస్తాను" అంది జానకి.

"క్షమించండి! నాకు యింటి దగ్గర నిజంగానే పనుంది. మరోసారి మీ యింటికి తప్పక వస్తాను" అని తప్పించుకొన్నాడు రఘు.

అలా సాగిన వారి స్నేహం క్రమంగా ప్రేమలోకి దిగింది. జానకి, రఘుల ప్రేమవ్యవహారాలు ఆఫీసులో క్లర్కుల్ని చిలవలు పలువలుగా మాట్లాడుకోవడమే కాక "ఏం బ్రదర్ రొట్టె విరిగి నేతిలోపడ్డట్టుందే! పార్టీ ఎప్పుడు" అని బహిరంగంగానే అడగడం ప్రారంభించారు. అందువల్ల రఘుకి వాళ్ళకెలా జవాబు చెప్పటమో తెలీకపోవడంతో తప్పించుకు తిరగడం శరణ్యమయింది.

ఒకనాడు సాయంకాలము మామూలుగా ఆఫీసునుంచి వెళ్తూ, దారిలో మల్లెపూలదండ కొన్నాడు రఘు. దాన్ని తన జేబురుమాలుతో జాగ్రత్తగా మడిచి ప్యాంటుజేబులో వుంచు

కొని. తిన్నగా పార్కు చేరుకొన్నాడు ఓమూల పచ్చికమీద కూర్చొని ఏదో ఆలోచిస్తూ, అడుగుల చప్పుడయితే వెనక్కి తిరిగి చూసాడు. జానకి ఎవరో కుర్రాడిని వెంటపెట్టుకొని రావడం కన్పించింది. మెల్లిగా అడుగులో అడుగేస్తూ తనవేపే వస్తున్న జానకి, స్వయంవరంలో పూలమాల పట్టుకొని ఒక్కొక్కరిని దాటుకు వస్తున్న రాజకుమారిలా కన్పించింది రఘుకు.

కొద్ది క్షణాలలోనే జానకి. రఘుకు

అతి సమీపంగా వచ్చి కూర్చొని కుర్రాడిని కూర్చోమని చెప్పింది. "ఎవరు? మీ అన్న కొడుకా?" ప్రశ్నించాడు రఘు కుర్రాడి నుద్దేశించి. "కాదు! మా పక్కింటి వారబ్బాయి. పేరు బాబు" అంది జానకి.

జానకిని పరిశీలనగా చూసి, "అందమైన నీ ముఖంలో చంద్రునిలోని మచ్చలా ఒక్కలోపం వుంది" అన్నాడు రఘు.

"ఏంటది!" ఆశ్చర్యంగా అడిగింది జానకి.

"అదే! నీ నల్లని కురులలో తెల్లని పూలు లేవు. అందుకే యీ పూలు పెట్టుకో!" అని జేబులోని పూలు తీసి యిచ్చాడు. అలా యిస్తూనే చుట్టుప్రక్కల ఒకసారి చూచి, ఆమె చెక్కిళ్ళపై మృదువుగా ముద్దు పెట్టుకొన్నాడు.

"ఛ! ఏమిటిది! ఎవరన్నా చూస్తే?" భయంగా అంది జానకి.

"ఎవరూ చూడలేదులే! అయినా కాబోయే దంపతులమేగా!" అని ధైర్యం చెపుతూ ఎవరన్నా చూస్తున్నారేమోనని మరోసారి చుట్టూ చూసాడు రఘు. దూరంగా యిసకలో ఆడుకొంటున్న బాబు కన్పించాడు. కొంతసేపు పిచ్చాపాటి మాట్లాడుకొని, చీకటి పడడంతో "ఇక యింటికి పోదాము, రా బాబూ!" అని పిలిచింది బాబుని, తరువాత "వస్తామండి!" అంది రఘుతో.

అలా కల్సుకోడం వారికి రోజూ అలవాటే అయినా, వీడలేక వీడిపోయారు ప్రేమికులిద్దరూ.

ఆ మరునాడు జానకి ఆఫీసుకు రాలేదు. జబ్బేమయినా చేసిందేమోనని బాధపడ్డాడు రఘు. ఆ మరునాడేకాదు, ఒకవారం రోజులదాకా జానకి ఆఫీసుకు రాలేదు. తరువాత తెల్సింది జానకి వుద్యోగానికి రాజీనామా చేసిందని. రఘుకు 104 డిగ్రీల జ్వరం వచినట్లు ఫీలయ్యాడు ఆ వార్తవిని. అదీగాక వారం రోజులనుంచి జానకి పార్కుకు కూడా రాకపోవడంతో అతనికి పిచ్చెత్తినట్లయింది. అయినా రోజూ ఆఫీసునుంచి తిన్నగా పార్కుకెళ్ళి జానకికోసం పడిగాపులు గాయడం మటుకు మానలేదు రఘు.

ఒకరోజు సాయంకాలము మామూలుగా పార్కులో కూర్చొని "జానకి ఎందుకు రాజీనామా చేసింది? తనతో ఒక్కమాటైనా రాజీనామా చేస్తున్నట్లు ఎందుకు చెప్పలేదు? అని ఆలోచిస్తూ చీకటి పడడంతో యింటికి వెళ్ళడానికి లేచి నాలుగుగడుగులు వేశాడో లేదో కాలికి ఏదో తగిలింది. రాయి ఏమోనని క్రిందకు వంగి చూసాడు. పచ్చని పచ్చిగడ్డిలో నల్లటి పర్సు, లైటు కాంతిలో మెరుస్తూ కన్పించింది. దానిని తీసుకొని విప్పి చూసాడు. కుడివైపున చిన్న ఫోటో. ఎడమవైపు అద్రసూవున్నాయి. జిప్ తెరచి చూచాడు, లోపల నోట్లకట్ట కన్పిం

చింది. బయటకు తీసి లైటు వెలుగులో చూచాడు. అన్నీ పది రూపాయల నోట్లే. "ఎవరో దురదృష్టవంతుడు" అనుకొని, అడ్రసు మరోసారి చదువుకొన్నాడు రఘు. నేరుగా ఆ అడ్రసున్న యింటికెళ్ళి పర్సు యిచ్చేద్దామని బయలుదేరాడు రఘు.

తిరిగి, తిరిగి, ఆఖరికి ఎలాగయితేనేం యిల్లు కనుక్కున్నాడు. యింటి ముందు నిలబడి జేబులోంచి పర్సు తీసి ఒకసారి అడ్రసు చూచి ఆ యిల్లే అన్న నిర్ధారణ చేసుకొన్న తరువాత మెల్లిగా గేటు తలుపు తీసాడు.

ఏవో అరుపులు, కేకలు వినబడడంతో గేటుతలుపును పట్టుకొని అలాగే వింటూ నిల్చున్నాడు రఘు.

"ఎలా పోయిందిరా డబ్బు? నెత్తికి పాతికేళ్ళు వచ్చాయి! సిగ్గు లేకుండా చెప్తున్నాడు డబ్బుపోయిందని! చేతిలో డబ్బున్నప్పుడు, తిన్నగా యింటికి రాకుండా షికార్లు కొట్టే అవసరం ఏమొచ్చిందీ అంట!" గావుకేకలు పెట్టోంది ఓ స్త్రీ కంఠం.

"అది కాదే అమ్మా! డబ్బు తీసుకొని యింటికి వస్తుంటే పార్కు దగ్గర నా స్నేహితుడు కన్పించాడు. రెండంటే రెండు నిమిషాలు వాడితో మాట్లాడి గబగబా యింటికి వచ్చాను. గుమ్మం ఎక్కుతూ జేబులో చెయ్యి వేసి చూద్దును గదా, పర్సులేదు! వెంటనే పార్కుకెళ్ళి అంతా వెతికానే. యింటికి వచ్చేప్పుడు రోడ్డంతా వెతుకుతూనే వచ్చాను" అని యింకా ఏమో చెప్పబోతున్న ఆ యువకుణ్ణి "చాల్లే! చేసిన నిర్వాకం చాలుగాని లోపలికి పద!" కసిరింది తల్లి.

మెల్లగా తలుపు తోసుకొని లోపలికి ప్రవేశించాడు రఘు. "సత్యమూర్తి గారు!" అని పిలిచాడు. లోపలికెళ్ళబోతున్న నడి వయస్సు మహిళ ఆవిడ చరచరా వచ్చి. "ఏం నాయనా! ఎవరు కావాలి! సత్యమూర్తా? ఎందుకు? షికార్లు కొట్టడానికా, సినిమా కెళ్ళడానికా?" వురిమిచూస్తూ ప్రశ్నించింది.

"అది కాదండీ! నేను పార్కు నుంచి యింటికెళ్తుంటే యీ పర్సు దొరికింది. అడ్రసు చూచి తీసుకొచ్చాను. మీ అబ్బాయిదేమోనని" అంటూ జేబులోని పర్సు తీసి చూపించాడు రఘు.

ఆ పర్సు చూస్తూనే ఆవిడ "ఓరేయ్ సత్యం!" అని గావుకేక పెట్టింది. వెంటనే యింట్లోంచి బయటకు వచ్చాడు సత్యం. పోయిన పర్సుకోసం అతను పడుతున్న బాధ ముఖంలో బాగా ప్రస్ఫుటమవుతోంది.

"నమస్కారమండీ!" అంటూ

చేతులు జోడించాడు రఘు. ప్రతి నమస్కారం చేస్తూ పర్సు తీసుకున్నాడు సత్యం. పర్సును ఎగాదిగా చూసాడు. సందేహంలేదు. అది తన పర్సే. ఒక్కసారిగా అతని కళ్ళలో వేయి దీపాలకాంతి తళుక్కున మెరిసినట్లయింది. జిప్ తెరిచి చూసాడు. డబ్బు భద్రంగా వుంది.

"అమ్మా! యిది నా పర్సే. యీయన నెవరో మహానుభావుడు, దొరికిన పర్సు నిజాయితీగా ఇంటికి తీసుకొచ్చి యిచ్చాడు" అంటూ యింకా ఏదో చెప్పబోతున్నాడు. అంతలో, "పర్సు దొరికిందా? అన్నయ్యా!" అంటూ బయటికొచ్చిందో అమ్మాయి.

తలెత్తి చూసాడు రఘు. క్షణకాలం నిశ్చేష్టుడై, తరువాత తేరుకొని, "యీ అమ్మాయి పేరు జానకి కదండీ! ఈవిడ నాక్రింద టైపిస్టుగా పనిచేస్తుండేది" అన్నాడు.

వెంటనే ఆ ముసలావిడ దూసుకొని రఘు, సత్యమూర్తులమధ్య నిలబడి "అయితే ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకొంటానని బోడి ప్రమాణాలు చేసింది చాలక, మల్లెపూలదండ కొనిచ్చిన మహానుభావుడవు నువ్వేనా?" అంటు ప్రశ్నించింది.

"అవునండీ! నేనే! అప్పుడే కాదండీ యిప్పుడుకూడా చెప్తున్నాను. ఆ అమ్మాయిని ప్రేమించాను. పెళ్ళి చేసుకొంటాను." ఆవేశంగా అన్నాడు రఘు.

"అమ్మా! యిక్కడ అరుపులు రాద్ధాంతాలు దేనికి? లోపలికి పోయి నెమ్మదిగా మాట్లాడుకుందాం" అని తల్లితో అని, "లోపలికి రండి" అని యింట్లోకి పోయాడు సత్యమూర్తి. అతని వెనకే జానకి, వాళ్ళ అమ్మ, అందరి తరువాత రఘు యింట్లోకి నడిచారు.

తరువాత తర్జనభర్జనలు జరిగాయి. ఆ విషయం గురించి చివరకు తేలిందేమంటే, తన చెల్లెలు ఎవరితోనో తిరుగుతున్నదన్న అనుమానంవచ్చి, తనే వుద్యోగం మానేయమన్నానని సత్యమూర్తి ఒప్పుకొన్నాడు. ఏనాడో చనిపోయిన తన అన్నకొడుకే రఘునాథ్ అని తెల్సుకొంది జానకి తల్లి."

మనసులతోబాటు, బంధుత్వాలు కూడా కలిసాయి. ఆ తరువాత ఓ శుభ ముహూర్తాన జానకి రఘుల వివాహం ఘనంగా జరిగింది.

అప్పటినుంచీ రోజూ తనకోసం పార్కులో పడిగాపులుగాచే రఘుకోసం రోజూ సాయంకాలం ఎప్పుడవుతుందా అని ఎదురుచూడ సాగింది జానకి.

□●□



శ్రీసామర్ణ్యమను సినీశుక సప్తతి కథలు

నాల్గవనాటి రాత్రి చంపక స్నానం చేసి సమస్తాభరణ భూషితురాలయి తక్కుతూ తారుతూ ప్రియుని కలియ బోవ సినీశుకం అడ్డుపడి "హాలు కట్టమంటె వద్దని సినిమాతీసి బాగుపడిన వరహాలుకథ చెప్తావింటావా" అని అడిగింది.

"చెప్పు! చెప్పు: ఏమిటా హాలు, ఎవరా వరహాలు?" అనికళ్ళెగరేసింది చంపక.

పశ్చిమ గోదావరి తీరంలో చెరకు తోటలు అరటి తోటలు వేసి వ్యవసాయంచేసి ఒళ్లువిరిసి కొట్టుకొంటున్నాడొక రైతుబిడ్డ. అతనికి పంటమీద పంటపండి సిరితలకెత్తుగోగానే కన్ను మూసినా తెరచినా కళ్ళముందు వెండి తెర, ఆ తెరమీద జ్యోతి లక్ష్మలూ విజయలలితలూ జయలలితలూ నాట్యమాడసాగారు. సినిమాజ్వరం సోకి చెంపరూ చెంపరేచరూ థర్మామీటరు మీద గుర్తులన్నిటినీదాటిపోగా మదాస్ మెయిలెక్కాడు. మెయిలెక్కి తిన్నగా మదాసులోదిగి ఎయిర్ కండిషన్ హోటల్లో మకాంపెట్టాడు అలా సూటిగా యోకివెళ్ళి అక్కడ మీసాలుపండిన బహు పురాతన డైరక్టరు కాళ్ళమీద పడి త్వమేవ శరణంమమ అన్నాడు. ఆ డైరెక్టరు ఎవరీ చిన్నవాడు అని ఆశ్చర్యపోకుండా అడిగాడు. అప్పుడా వరహాలు పతివ్రతలు పతిభిక్ష పెట్టమని కోరినట్లు, సంతాన రహితలు సంతాన వరమీయమని కోరినట్లు. సినీ పుత్రభిక్ష పెట్టమని ప్రార్థించాడు.

అప్పుడా డైరక్టరు వేమూరిగగ్గయ్య ధరించిన యమునిపాత్రలాను వరహాలు

"హాలు కట్టమంటే వద్దని సినిమా తీసి బాగుపడిన వరహాలు కథ"

సత్యవంతుని కోల్పోయి పతిప్రాణభిక్ష కోసం యముని వేడుకొంటున్న సావిత్రిలానూ కనిపించారు చూసేవారికి. అప్పుడా డైరక్టరాగ్రణి చిరునవ్వు నవ్వి - 'జన్మదుఃఖం, జరాదుఃఖం, జాయాదుఃఖం, పునః పునః సినిమా సాగరం దుఃఖం తస్మాత్ జాగ్రత్! జాగ్రత!" అని వార్నింగిచ్చారు.

"సినిమాలు పుడుతూ వుంటాయి. ఛస్తూ వుంటాయి. ఈ సినీ దుఃఖం జన్మదుఃఖం జరాదుఃఖం జాయాదుఃఖాల్ని మించినది. నువ్ చిన్నవాడివి. లేని దానికోసం ఆశపడకు. మీ ఊళ్ళెళ్ళి నీకున్నదానితో సంతృప్తిచెందు. సినీ తుచ్ఛ సుఖముల్ మిసాలపై తేనియల్



అని మిసాలలోమాటు దువ్వుకుని "వెళ్ళి టైంటేబిల్ చూసి రైలెక్కు" అని చెప్పారు.

డైరెక్టరుగారి హితవచనాలు బూడిదలో పోసిన కాఫీలాగయిపోయి ఆ వరహాలను చిన్నవాడు "బ్రాందీలో ముంచినా విస్కీలో ముంచినా మీదే భారం" అన్నాడు కాళ్ళు వదలకుండా పట్టుకుని. కాళ్ళుగట్టిగా పట్టుకోగానే ముసలాయనకు బ్లడ్ సర్క్యులేషన్ ఆగిపోయినంత పనయింది. వరహాలు చూస్తే "సినిమా శరణం గచ్ఛామి, స్టూడియో శరణంగచ్ఛామి, హీరో శరణం గచ్ఛామి" అంటున్నాడు. అప్పుడు పెంకమిసాల గురువృద్ధ డైరెక్టర్ - "మాతకావడం ఎంతకష్టమో నిర్మాత కావడం అంతకష్టం వరహాలూ" అన్నారు.

"అలా అనకండి - నేన్చిన్నప్పుడు చదువుకున్నాను తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు — యింకా కుందేటి కొమ్ము సాధించవచ్చు" నని.

"అనుకో - హేమాహేమీలు తీసినా వాటికి తలుపు పిచ్చి మాత్రమే మిగులుతున్నాయి. మహా పటి పిచ్చిలు [illegible] తున్నాయి. [illegible] పిచ్చిరసిగ్గాలూ, నెత్తిమీద ముసుగేసుకుని పోతున్నారు. ఇలా పిచ్చి ముసుగేసుకుని పోగానే మరోకొత్తబ్యాచ్ ముసుగేసుకోడానికి సిద్ధమయి వస్తున్నారు. ఈ పరిస్థితి

బాగుపడాలంటే మనకు రూరల్ థియేటర్లు ఇంకా అధునిక సౌకర్యాలతో ఎక్కువ సినిమాహాళ్ళు కావాలి. మన జనానికి కావలసినన్ని సినిమాహాల్స్ లేవు. అంచేత ఏటా వచ్చే కొత్త పిక్చర్లను ప్రదర్శించటానికి హాల్స్ లేని కొరతను తీర్చటానికి సిలాటికుర్ర వాళ్లు "సినిమా శరణం గచ్ఛామి. థియేటర్ శరణం గచ్ఛామి, ఆడియన్స్ శరణం గచ్ఛామి" అని పాడాలి కాని ఏమైనా సరే "సినిమా తీస్తాను" అని సినీ మంకుపట్టు పట్టకూడదు. నువ్వు చూస్తే శ్రీరామా అంటే చిన్నప్పుడే చీ సినిమా అనే అనేవాడిలా వున్నావు. నిన్ను చూస్తే ప్రహ్లాదుడు జ్ఞాపకం వస్తున్నాడు' అన్నారు సినీ భీష్మగారు.

అప్పుడు వరహాలు నవ్వి 'నా జన్మ వృత్తాంతం మీకు తెలియక నన్నొక సాధారణ జన్మకైనా భావిస్తున్నారు. నేను సినీ కారణజన్ముడిని. మా అమ్మకు సినిమాహాల్లోనే పుట్టాను. అప్పుడు సినిమా ఆపుచేసి హాలంతా కాళీ చేశారు. అక్కడికక్కడే సినిమా హాల్లో పిక్చర్ చూస్తున్న మంత్రసాని డాక్టర్లు వచ్చి పురుడు పోశారు. సినిమా హాల్లో పుట్టానుకాబట్టి నా పేరులో హాలు వచ్చేలాగ వరహాలు అని పెట్టారు మా వాళ్ళు" అని తన ఆత్మకథ కొంత వివరించాడు.


అప్పుడా ముసిలాయన అందులోంచి పాయింట్ లాగి "చూశావా - నువ్వు సినిమాహాల్లో పుట్టానంటున్నావ్ మరిక ఆలోచించక సినిమాహాల్స్ నిర్మాణానికి ఉపక్రమించు. నువ్వొకట్టే హాల్స్‌లో నెలలుండిన ఆడియన్స్‌కి ప్రసవ సౌకర్యాలు కల్పించు, నీ కన్న తల్లి ఋణం తీర్చుకోవటానికి ఇదొక్కటే మార్గం" అని ఉపన్యసించారు.

వరహాలు ససేమిరా వప్పుకో లేదు.

"బొమ్మ తీస్తానన్నాని బొమ్మ తెచ్చి ఆడిస్తానా" అనుకున్నాడు.

అప్పుడు ఆ తెలుగు చలన చిత్ర భీష్మాచార్యులు తలపంకించి 'అయినా గాని కుర్రా - ఆ వెనకవీధిలో ఫలాని చోట ఫలానా కవివున్నాడు. ఆ ఫలానా కవివద్ద ఓ కథ వుంది. ఆ కథ అడిగి తెచ్చుకోముందు. వెనకటికి మేమె ఒక చిత్రం నిర్మిద్దామని ఆ కథను వ్రాయించాం. కారణాంతరాలవల్ల ఆ కథ అలా వుండిపోయింది. మేమిలా వుండిపోయాం." అన్నారు.

ఆ ఫలానిచోట ఫలానా ఎడ్రసుకు వెళ్ళి ఆ కవిగార్ని కలుసుకోవాలని ప్రయత్నించగనే ఆయన వచ్చి కథ తెచ్చి చేతిలో పెట్టాడు. ఆ కథ పేరు చూడగానే వరహాలు బుర్ర తిరిగి పోయింది. ముందు భీష్మాచార్యులు గారు తనకే ఎసరు పెట్టదలిచారా అనేటువంటి అనుమానం ఒకటి కలిగింది. అప్పుడా కవిని ఆ కథను టాక్సీలో ఎక్కించుకుని నేరుగా వెండి మీసాల


LIFEBUOY
for health

పండు డైరెక్టరుగారివద్దకు వచ్చి రోషంగా—'స్వామీ వెనక ఇదే కథను చిత్రంగా తీసి ఒక ప్రసిద్ధ హాస్య నటుడు మట్టిపాలై పోయాడు. ఈ కథలో హేమాహేమీలు నటించారు. అప్పటికీ ఆ మహా నటుడు తెనాలి వీధుల్లో తిరిపె మెత్తుకోవలసి వచ్చింది. ఆ కథా మీరు నన్ను తీయమనేది?' అని అడిగేసాడు.

'అవును. నువ్వు నోరు మూసుకో-మూసుకుంటావా లేదా?' అని గద్దించారు సినీస్వాములు. పిల్లైపోయి అక్షరాల నోరు చేత్తో మూసుకుని సినీమా తీయటానికి ఒప్పుకున్నాడు.

'వెళ్లు. వెళ్లి నేను చెప్పిన హీరో కాళ్ళమీద పడు. మేం చెప్పామని కూడా చెప్పు. అతన్ని వీరశైవం-కథ డైరెక్షన్ గురించి మేము చెప్పమన్నది సువిస్తరంగా చెప్పి మిమ్మల్ని మిగతా చిత్రం గురించి ఫిక్స్ చేయమన్నారని చెప్పు. ఫొటోగ్రఫీ. స్టూడియో, మేకప్, హీరోయిన్, మ్యూజిక్ ఎడిటింగ్ దగ్గర్నుంచి గోడమీద కాగితాలు అంటించేవాడివరకు ఆయన చెప్పినట్లు చెయ్యి - ఏవిటి ఎందుకు అనేటువంటి తెలివితక్కువ ప్రశ్నలు వేయకు, ఆ మహానటుడికి టవల్స్-ఆపిల్ పళ్ళ జ్యూస్ అంటే మహా యిష్టం. అవిమాత్రం అందిస్తూవుండు. వెనక నిలబడి విసనకర్రతో విసురు. ఆయన నీకేసి తిరిగి 'ఏమర్జా' అని అడిగినప్పుడే మాట్లాడు. నీ కారొకటి ఆయన వాడకానికి వుంచు. వెళ్లు. పో-నమ్మిచెడినవారులేరు. నమ్మక చెడిపోతే పొయ్యేరు.' అని సినీ హితోపదేశం చేసి పంపారు వరహాలుని.

ఆ తెరపతిని దర్శించి అతని కాళ్లు పిసికి ఆపిల్ పళ్ళ రసం గొంతులో పోసి సంగతి కాస్తా చెప్పేవరికి 'చూస్తాం' అన్న రెండు ముక్కలు బయటకొచ్చాయి. ఆయనకు యాభై ఏళ్లు దరిదాపుగా వస్తున్నాయి. కాని తెరమీద ఆ పొట్ట ఆ ఒళ్ళు అ జారిపోయిన దవడలు ఆ ఎత్తు పిర్రలూ కనపడకుండా యింకా కుర్రాడిలా కనపడటంకోసం ఆ నటుడి తాపత్రయం చూస్తోంటే సినీ నిజమనో మర్మము లిలాటివేకదా అనిపించింది వరహాలుకి. సినిమా కథలో దుష్ట సంహారంచేసి లోకంలోని దుష్టులందరిని సంహరించానని ఆ హీరో అనుకుంటే ఎలా వుంటుంది? అలాగే తెరమీద హీరో దాతుడిగా నటించి లోకంలో డబ్బులు తీసుకుని వేషంవేసిన నటుడు అదంతా నిజమని తాము హీరోలమనీ భ్రమిస్తే ఎలా వుంటుంది? పాత్రధారుడు సూత్రధారు డెలా గవుతాడు? సినిమాహీరోలు నిజానికి చేటపెయ్యలు. చేటపెయ్యి చేటపెయ్యే-అది నిజంగా ఛెంగుమని ఎగిరి గంతువేసే లేగదూడ ఎలా అవు

తుంది? కాదు. కాజాలదు. మనసులో ఇటువంటి సంఘర్షణ కలిగినప్పటికీ సినిమా తీయటమనే శుభకార్యానికి యిపేవీ అడ్డురాకుండా జాగ్రత్తపడ్డాడు మిస్టర్ వరహాలు.

అది సోషల్ పిక్చర్ కాదు. హాస్య చిత్రం కాదు. భక్తి చిత్రం అంతకంటే కాదు. శృంగార చిత్రమా అంటే - తప్పు తప్పు లోపల భక్తి దండిగా వుంది. దుష్టశిక్షణ, శిష్టరక్షణ బోల్డు వుంది. రాజనర్తకి నృత్యాలు వున్నాయి. రాజు మహాభక్తుడే కాని స్త్రీలోలుడు. అంతా శాపవశాన అలా జరిగినట్లు చిత్రించారు కాని లేకపోతే కథేమీలేదు. ఆ చచ్చు కథను గుండెలు పీసుపీసుమంటూంటే సినిమాగా తీసి దేశంలో ఆ మహానటుడి అభిమాన థియేటర్లన్నిటిలో బాజాభజంత్రీలతో విడుదల చేశారు.

ఆ సినిమాకి హాళ్ళదగ్గర జనం కిటకిటలాడిపోయారు. ఆ సినిమా టిక్కెట్లను కొని బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకుని బాగుపడినవారున్నారు. అది హౌస్ ఫుల్స్ ఆడి ది సెంచరీ కొట్టింది. వరహాలు 'వి. [illegible] లూ' అని పేరు ప్రఖ్యాతించి హిందీచిత్ర రంగంమీద పడ్డాడు. [illegible] చేరా అని. ఇంతవరకూ కథ చెప్పి సినీశుకం చంపకను అడిగింది.

'మీసాలు పండిన డైరెక్టరు వరహాలును సినిమా తీయొద్దని ఎందుకన్నాడు? వరహాలు హాలు కట్టకుండా సాహసించి యిదివరకు తీసి మునిగిపోయినవారున్నప్పటికీ మళ్ళీ తీసి ఎలా విజయం సాధించాడు? ఇందులోని కిటుకేమిటి చెప్పగలవా?' అని.

చంపక_'వరహాలు సినీమూరుడు. మూర్ఖునిచేతిరాయి తగులును తగులదును' అని నవ్వింది.

సినీశుకం చంపకనువారించి-

'అదికాదు చంపకా - రమణీయార్థ ప్రతిపాదకం. సినిమా. పండు మీసాల పెండి డైరెక్టరుగారు తానే ఎందుకు ఆ కథను తీయకుండా వెనక్కునెట్టించాడు? అతనికి ఆ ధైర్యం లేకపోయింది. వరహాలు దొంగగానే ఆ ఎక్స్పెరిమెంటు తనది కాకపోతే తాటి పట్టనేసిదేకమన్నట్లు వరహాల మీద చేయాలనిపించింది. తీరా రంగంలోకి దిగాక అందరూ ఆ సినిమా సీరియస్ గానే తీసుకుని పనిచేశారు. వరహాలు హీరోని డైరెక్టర్నీ నమ్మాడు. ఆ ముసలి డైరెక్టర్‌కు కథమీద అంత నమ్మకం కుదరటానికి కారణం వరహాలే. కనుక వరహాలు సినీ మూఢభక్తే చిత్ర విజయానికి కారణం తెలుసా?' అని చెప్పేసరికి తెల్లతెలవారెను.

తెలతెల నయ్యెం జుక్కలు
పలపల సుడుగణము మాయ
బారెను, ఉషస్
కలకలము గూయి జొచ్చెను;
దులదుల దుమ్మోదలు తిమ్మి
తుటుముల వెడలెన్. [సశేషం]

సినిమా

విధి వశాత్తు చిరుప్రాయంలోనే తల్లికి దూరమై చట్టానికి ఎదురైన పెద్దకొడుకు చివరికి తన అమ్మకోసం చట్టానికి లొంగి చేరువై మాతృప్రేమను పొందగలిగాడు.

తను ప్రేమించిన ప్రియురాలిని తన అమ్మకోసం కాదన్నాడు పోలీసు ఉద్యోగియైన చిన్న కొడుకు.

తల్లి తనయుల మధ్య మమకారాన్ని యిలా మధుర మనోహర సన్నివేశాలతో రూపొందించిన చిత్రమే చిన్ని బ్రదర్స్ వారి "అమ్మకోసం".

సరికొత్త మలుపులతో నిర్మింపబడిన ఈ చిత్రంలో ప్రజా హృదయాలను ఆకట్టుకొనేలా మాతృమూర్తి భూమికలో శ్రీమతి అంజలీదేవి కనిపిస్తారు. తనయులుగా కృష్ణ కృష్ణంరాజు. వారి ప్రేయసిలుగా విజయనిర్మల. రేఖ (నూతన నటి) యితర పాత్రలలో-పద్మశ్రీ నాగయ్య, సమ్మడి రమణారెడ్డి. ధూళిపాళ, సి. నాగభూషణం, రాజబాబు ప్రభృతులు పాల్గొన్నారు. సంభాషణలు శ్రీ ఆచార్య ఆత్రేయ లిఖించారు, శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ ఆత్రేయ. శ్రీ ఆరుద్ర కలాల్లోంచి ఉరికిన పసందైన పాటలకు సంగీత దర్శకుడు శ్రీ పి. ఆదినారాయణరావు కమ్మని సంగీతాన్ని అందించారు

ప్రకృతి సౌందర్యాన్ని వెదజల్లే పాపికొండల దృశ్యాలు ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ. 3 పాటలు ఈస్ట్‌మన్ కలర్‌లో కృష్ణ, విజయనిర్మల లిద్దరిపై పాపికొండల చెంత చిత్రీకరించటం జరిగింది. కథ, దర్శకత్వం : వి. వి. ప్రసాద్. దర్శక పర్యవేక్షణ : కె. ప్రత్యగాత్మ

విడుదల : లక్ష్మీ డిస్ట్రిబ్యూటర్స్.

"మాతృ దేవత"

సావిత్రి దర్శకత్వ ప్రతిభకు తార్కాణంగా నిలిచే ఈ చిత్రంలో చంద్రకళ, రామారావు, శోభన్‌బాబు, ప్రభాకరరెడ్డి. సాక్షి రంగారావు. కొత్త నటి సురేఖలతోపాటు దర్శకత్వ బాధ్యత నిర్వహిస్తున్న సావిత్రి ఒక ప్రధాన పాత్ర ధరిస్తున్నది.

స్క్రీన్‌ప్లే: ప్రత్యగాత్మ. సంగీతం మహదేవన్ నిర్వహించే ఈ చిత్రానికి నిర్మాతలు : ఎ. పూర్ణచంద్రరావు చంద్రశేఖర్‌లు.

విడుదల : పూర్ణా పిక్చర్స్.

మెరుపు వీరుడు

అజంతా మూవీస్ వారు నిర్మిస్తున్న తమ జానపద చిత్రానికి "మెరుపు వీరుడు" పేరు నామకరణ చేశారు.



"మెరుపువీరుడు"లో విజయలలిత

కాంతారావు ప్రప్రథమ ద్విపాత్రాభినయం, నూతన దర్శకుడు, బి. హరినారాయణ, చిత్రరంగంలో చాలాకాలంగా ఎడిటర్‌గా పనిచేసి, ఈ చిత్రం ద్వారా దర్శకుడుగా పరిచయం కాబోవటం, ఈ చిత్రంలోని ముఖ్యాంశములు.

ఇంతవరకూ 11 రీళ్ళవరకూ చిత్రీకరణ జరిగింది. లక్ష్మి, రాజశ్రీ, విజయలలిత, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రాజనాల, ఓ. ఎస్. ఆర్. మొదలైనవారు నటిస్తున్నారు. నవం

బిరు మానంలో. ఆంధ్రా: పూర్ణా పిక్చర్సు, సీడెడ్: విజయలక్ష్మి పిక్చర్సు మైసూర్: చిత్రశ్రీ. నార్త్ ఇండియా: మహాలక్ష్మి పిక్చర్సు ద్వారా విడుదల చేస్తాయి.

"కథానాయిక మొల్ల"

రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ వారు నిర్మించే విప్లవాత్మకమైన "కథానాయిక మొల్ల" చిత్రానికై - అయిదు భాషల్లో ఓ పాటను రికార్డు వేయడము జరిగింది. సంగీత దర్శకుడు శ్రీ కోదండపాణి సమకూర్చిన సంగీత తరంగాల్లో - గాయని ఎల్. ఆర్. ఈశ్వరి గానం మురగలై ఊయలలూగింది. ప్రజావీనులకు యీ పాట ఓ సరికొత్తవిందు. ఈ పాటను సకల భాషా ప్రవీణురాలుగా శ్రీకృష్ణదేవరాయలు సభకు పోటీకై విచ్చేసే నర్తకి జ్యోతిలక్ష్మిపై చిత్రీకరింపబడింది.

నానే చెలువే కన్నడితి
నాట్య గీత. సంగాతి
చిన్నదనాడు-గంధద బీడు-

ఎల్లిద భువియలి యిదకీడు
కావేరి కు రి-సుడి కస్తూరి
నాట్యశాయ్యూరియ కొండాడు ॥

నావ్ గావ్ కాయ్ మణతా
...వో మీ మహారాష్ట్రచీ....
...ంగర్ గడ్ కడ్ మణతో
...తశౌర్య-హి-దేశాచి ..
వన్ శ్రమణ్య సహికైది కుణాచ్
ంత అసూ నహి ఏక్ కషాచి
వనథ్ స్వచ్ఛందైవ ఆనందీ
రహ్యాచి .. ఓ ॥

మీళ్ తాయిజ్ఞ తలై మగళే-యింద
ంణి ఎల్లాం పాట్రుం కప్పై మగళే
నాన్...

...ముదమళ్లై పొళియుం యన్ కురళే
...నయమే కాట్టుం యన్ విరళే
...ణ్డోడు పాడ పాడ
...యి మణక్కుం నెంధమిళే .. ॥
నాన్....

పొగరు గల పిల్లా
యిది తెలుసుకాతి పిల్లా
లొంగేమాటకల్ల - నీకు లొంగేమాట
కల్ల ...
నన్ను వోడించేవాడు మొనగాడు
కనరాడు యిక లేదు
రాణి రుద్రమ్మ శౌర్యము
...లో పొంగేను తెలుసుకో
... పలనాటి మాంచాల పౌరుషముంది
...డసరి తనమూ-సొగసరి తనమూ
...ం గలసీ నాలోన కనిపించేను ... ॥
...ఖీహూఁ తెరె సాథీహూఁ
...రి బాహోఁమేఁ రహీహూఁ....
"సుభానల్లా"....
...తాజా షరాబ్ హై పీలే
హుస్న-మహొబ్బ గులాబ్ హై లేలే....



"మెరుపువీరుడు"లో
రాజశ్రీ

సాకీ:- ఆజ్ దున్యాకోహమ్ భూలేంగే-
అరె హాఁ!
ఆజ్ జన్నత్ కొహమ్ పోలేంగే-
చల్కే హ్యాలా చల్కే....
చరణం :- మేరి జుల్ఫోంకె సాయెమే ఆవో
సజనా
మేరె సీనేమేఁ రహో జానేమన్
దేఖ్ మోసంహైఁ కిత్నా సుహానా
ఇష్క్ మేఁ మస్త్ హై ఆజ్ సారా
జమానా
హాయ్....హాయె....హాయ్....హాయ్॥
శ్రీ విజయ నరసింహ కన్నడం



"మళ్ళీపెళ్ళి" చిత్రంలో కృష్ణ, విజయనిర్మల

లోనూ, శ్రీ శ్రీనివాస్ మహారాష్ట్రి లోనూ, శ్రీ సేలం అటల్ ప్రకాశం తమిళంలోనూ, శ్రీ దాశరధి తెలుగు, హిందీ భాషలలోనూ ఈ పాటను లిఖించారు.

"పెత్తందార్లు"

సి. యస్. రావ్ దర్శకత్వంలో మంజాలా సినీ సిండికేట్‌వారు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామారావు, సావిత్రి, విజయనిర్మల, సంధ్యారాణి, హేమలత, సత్యనారాయణ, నాగయ్య, ముక్కామల, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ మొదలగువారు నటిస్తున్నారు.

పెత్తందార్ల [అభినవ] పాదికలు అడుగడుగునా అడ్డుతగులుతూ 'ధానాంకుడు' 'ముందడు'వేసే ఈ చిత్ర నిర్మాత యు. విశ్వేశ్వరరావు.

రాజేంద్ర ఆర్ట్ పిక్చర్స్

'జలన చిత్రాచార్య' ఏలావార దర్శకత్వంలో పైనూరన సంవిర్మించే జానపద చిత్రంలో ఎన్.టి. రామారావు, బి సరోజాదేవి, దేవిక సత్యనారాయణ మొదలగువారు నటిస్తున్నారు. నిర్మాత: నందమూరి సాంబశివరావు.

JYOTI-1969-NOVEMBER. Regd No- H. 368